భర్తృహరి నీతి శతకము
రూ॥40/-
పేజీలు:48

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM

## గిల్ సెంచరీ



ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాపై భారత్ విజయం

స్పోర్ట్స్‌లో

సంపుటి 27, సంచిక: 243 | శుక్రవారం | 21-02-2025 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 12+8 | కరీంనగర్ : 12+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

### కమ్యూనిస్టులపై వ్యాఖ్యలను

## కెసిఆర్ వెనక్కి తీసుకోవాలి



ఎప్పుడు నెగ్గాలో, ఎప్పుడు తగ్గాలో వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐకి తెలుసు : కూనంనేని

ప్రజాపక్షం/హైదరాబాద్

కమ్యూనిస్టులు కాంగ్రెస్‌కు తొత్తులుగా మారారనే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వ్యాఖ్యలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పత్రికల్లో వచ్చిన వార్తలు నిజమైతే కెసిఆర్ వాటిని వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు త్యాగధనులని, కమ్యూనిస్టులు లేకుంటే పేద వాడి గురించి పోరాడే వారు లేరని, కమ్యూనిస్టులు, మావోయిస్టుల విధానాలే తమ విధానాలని అనేక సార్లు కెసిఆర్ కమ్యూనిస్టులు సహకరించిన కాలంలో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ అధికార ఆరాటం కోసం కమ్యూ నిస్టులను ఎందుకు అడ్డం పెట్టుకున్నారని ప్రశ్నించారు. ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకుని నాయకులు,

తరువాయి 2లో

# కృష్ణా జలాలపై జగడం

గత బిఆర్ఎస్ పాలన వల్లే కృష్ణానదీ జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. నీటిపారుదల రంగాన్ని భ్రష్టుపట్టించి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అయితే కృష్ణా జలాల్లో ఎపికి తాత్కాలిక వాటా 512 టిఎంసిలు ఉండగా, ఇప్పటివరకు 657 టిఎంసిలను తరలించినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం నోరు విప్పదా అని మాజీమంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీమంత్రి హరీశ్‌రావు మధ్య మాటల యుద్ధం



### బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే

## ఎపి నీటిదోపిడీ

- నాటి ఎపి సిఎం జగన్‌తో కెసిఆర్ అలయ్ బలయ్
- టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు చేయకుండా ఉల్లంఘనలు
- రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించి ఉంటే నీటి దోపిడీ జరిగి ఉండేది కాదు
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

గత బిఆర్ఎస్ పాలన వల్లనే కృష్ణా నది జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు చేయాలని చట్టంలో ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పాలకులకు నీటి దోపిడీలో సహకరించేందుకే గత బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఎపి ప్రభుత్వంతో బిఆర్ఎస్ అలయ్ బలాయ్ చేసుకున్నదని, అప్పుడే ఎపి ఉల్లంఘనలపై

తరువాయి 2లో



### ఎపి 650 టిఎంసిలు తరలించినా

## ప్రభుత్వం నోరు విప్పదా?

- గడచిన 25 రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ 60 టిఎంసిల నీటిని తరలించింది
- ఎపి జలదోపిడీని తక్షణమే అడ్డుకోవాలి
- మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

కృష్ణా జలాల్లో ఎపికి తాత్కాలిక వాటా 512 టిఎంసిలు ఉండగా, ఇప్పటి వరకు 657 టిఎంసిలను తరలించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నోరు విప్పదా? అని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రశ్నించారు. గడిచిన 25 రోజుల్లోనే ఎపి 60 టిఎంసిల నీటిని తరలించారని ఆరోపించారు. ఎపి జలదోపిడీని తక్షణమే అడ్డుకోవాలని, కెఆర్ఎంబి కార్యాలయం, కేంద్ర జలశక్తి కార్యాలయం ముందు ధర్నా చేద్దామని హరీశ్ రావు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. జలదోపిడీపైన అఖిల పక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లాలని

తరువాయి 2లో



03

## మిర్చిని నాఫెడ్.. మార్క్‌ఫెడ్ కొనాలి

- కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలి : పశ్య పద్మ



03

## పదేళ్లలో బిఆర్ఎస్‌వి హత్యారాజకీయాలు

- రాజలింగమూర్తి దారుణ హత్యే నిదర్శనం
- మంత్రి కోమటిరెడ్డి ఆరోపణ



05

## ద్వేషంతో ప్రగతి సాధించలేరు

- కేంద్రంపై రాహుల్‌గాంధీ విమర్శ



## రాకేష్‌కు తక్షణసాయం

- ఉచిత చికిత్సతో పాటు ఛార్జింగ్ వాహనం సమకూర్చాలి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

కండరాల వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోలేకపోతున్న హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు రాకేష్‌కు అవసరమైన వైద్య సహాయాన్ని తక్షణం అందించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉచితంగా వైద్యం అందించడంతో పాటు రాకేష్ కోసం ఛార్జింగ్ వాహనాన్ని కూడా సమకూర్చాలని అధికార

తరువాయి 2లో



### రాష్ట్రాలలో విద్యా వ్యవస్థను

## రిమోట్‌తో నడపలేరు

- విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం గుత్తాధిపత్యం సరికాదు
- విసిల నియామకంలో రాష్ట్రాల పాత్రను తొలగించడం ఆందోళనకరం
- కేరళ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత విద్య సమ్మేళనంలో డిప్యూటీ సిఎం భట్టి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రాలలోని విద్యా వ్యవస్థను ఢిల్లీ నుంచి కేంద్ర ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలని, సహకారం అంటే బలవంతం కాదని, సంప్రదింపులు అని అర్థమని, కేంద్రం నిజంగా సహకార

తరువాయి 2లో

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

కాళేశ్వరం ఎత్తిపోతల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయవిచారణ చేస్తున్న జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ గడువును మరోమారు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఇప్పటి వరకు పొడిగించిన గడువు ఫిబ్రవరి నెలాఖరు వరకు ఉండగా, ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ గురువారం నీటిపారుదల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ ఈనెల 23న హైదరాబాద్ రానున్నారు.



### ఇంద్రజిత్ గుప్తా

## ఉత్తమ పార్లమెంటేరియన్

- మఖ్దూంభవన్‌లో ఘనంగా 24వ వర్ధంతి
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

ప్రజాపక్షం / హైదరాబాద్

కమ్యూనిస్టు పార్టీ ఘనతను, పోరాట చరిత్రను పార్లమెంట్ వేదికగా, బయట వివిధ రంగాలలో గొప్పగా చాటిచెప్పిన నిబద్ధత, అంకితభావం కలిగిన గొప్ప కమ్యూనిస్టు ఇంద్రజిత్ గుప్తా అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొనియాడారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మాజీ హోంశాఖ మంత్రి ఇంద్రజిత్ గుప్తా 24వ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కూనంనేని సాంబశివరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంద్రజిత్ గుప్తా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, వివిధ రంగాలలో సేవలందించారని, కేంద్ర హోంశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తుచేశారు. ఉన్నతమైన విద్యావంతుల కుటుంబంలో పుట్టి పెరిగిన ఇంద్రజిత్ గుప్తా కమ్యూనిస్టు పార్టీలో ఉండలేరని, ఆయనకు

తరువాయి 12లో

### ఢిల్లీ ముఖ్యమంత్రిగా

## రేఖాగుప్తా ప్రమాణం

- మరో ఆరుగురు మంత్రులతో ప్రమాణం చేయించిన ఎల్‌జి సక్సేనా
- రామ్‌లీలా మైదానంలో అట్టహాసంగా కార్యక్రమం

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం స్వీకారం చేశారు. ఆమెతో పాటు మరో ఆరుగురు మంత్రులు కూడా ప్రమాణం చేశారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. 26 ఏళ్ల తరువాత ఢిల్లీలో బిజెపి అధికారాన్ని చేజిక్కించుకోవడంతో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, బిజెపి అగ్రనేతలు, ఎన్‌డిఎ ముఖ్యమంత్రులు హాజరయ్యారు. రేఖా గుప్తా ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రి. బిజెపి నేత సుష్మస్వరాజ్, కాంగ్రెస్ నేత శీలా దీక్షిత్, ఆప్‌కు ఆతిశీ ఇప్పటి వరకు మహిళా ముఖ్యమంత్రులుగా పనిచేశారు. కాగా, ప్రమాణ స్వీకారం అనంతరం మధ్యాహ్నం ఢిల్లీ సచివాలయంలో రేఖా గుప్తా పదవీ బాధ్యతలు చేపట్టారు. అయితే తన కేబినెట్‌లోకి అందరినీ పురుష మంత్రులనే తీసుకున్నారు. ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన

తరువాయి 12లో



ఫొటో ఎస్‌ఎన్ సిన్హా న్యూఢిల్లీ

## జెలెన్‌స్కీ డిక్టేటర్

- ధ్వజమెత్తిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- జెలెన్‌స్కీకి 4శాతం ఉక్రేన్ ప్రజలే మద్దతు
- ఆయన కారణంగానే లక్షలాదిమంది మరణం



**ఫ్లోరిడా/మాస్కో :** ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ఒక డిక్టేటర్ (నియంత)గా డోనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. జెలెన్‌స్కీ కూడా తిరిగి విమర్శలు సంధించారు. దీంతో వీరి మధ్య విభేదాలు మరింత పెరిగాయి. తన సొంత 'ట్రూత్ సోషల్ మీడియా' వేదికలో పోస్టింగ్ పెట్టిన కొద్దిగంటలకే మరోసారి అవే విమర్శలను ట్రంప్ సంధించారు. అనవసరంగా యుద్ధాన్ని జెలెన్‌స్కీ తీసుకువచ్చారనీ, లక్షలాదిమంది మరణాలకు కారణమయ్యారని విమర్శించారు. అదే సమయంలో తమదేశం రష్యాతో విజయవంతంగా శాంతి సంప్రదింపులను ముందుకు తెచ్చిందన్నారు. ఎన్నికలు లేకుండా ఉక్రేన్‌ను పాలిస్తున్నారని పుతిన్ తరచూ చేసే విమర్శలనే ట్రంప్ కూడా ప్రచారంలోకి తెచ్చారు. ఉక్రేన్‌లో జెలెన్‌స్కీకి నాలుగుశాతం ప్రజల మద్దతు మాత్రమే ఉందని ట్రంప్ విమర్శించారు. జెలెన్‌స్కీ అధ్యక్షపదవీకాలం 2024 మే నెలతో ముగిసింది. 2022లో రష్యా దాడులు ప్రారంభం కావడంతో ఉక్రేన్‌లో ఆయన మార్షల్ లా విధించారు. అమెరికాలో సౌదీఅరేబియా పెట్టుబడులకు సంబంధించి ఫ్లోరిడాలో సమావేశం సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, జోబైడెన్ చేతిలో ఫిడేల్‌లా పాత వాదనలనే వినిపించడం జెలెన్‌స్కీలో ఉన్న ఒకేఒక్క మంచి విషయమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. యూరప్ నాయకులు ఉక్రేన్‌కు అండగా నిలబడటంతో ట్రంప్–జెలెన్‌స్కీ మధ్య కొత్తగా ప్రత్యక్ష మాటలయుద్ధానికి తెరలేచింది. 'మాగా' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) నినాదంతో ట్రంప్ దూకుడు ప్రదర్శించడంతో ఈ వ్యవహారం

తరువాయి 2లో

## తీర్పు రాకముందే సిఇసిని ఎలా నియమిస్తారు?

- రాజ్యాంగ విరుద్ధంగా మోదీ పాలన
- కమ్యూనిస్టులపై కెసిఆర్ మాటలు సూర్యునిపై ఉమ్మేసినట్లే
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టులో కేసు ఉండగానే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్‌లను ఎలా నియమిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన

తరువాయి 2లో

## లోక్‌పాల్ ఉత్తర్వుపై సుప్రీంకోర్టు స్టే

- హైకోర్టు సిట్టింగ్ జడ్జికి వ్యతిరేకంగా ఫిర్యాదుల స్వీకరణ ఆందోళనకరం
- న్యాయవ్యవస్థ స్వతంత్రతకు భంగం కలిగిస్తుందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ :** హైకోర్టు సిట్టింగ్ జడ్జికి వ్యతిరేకంగా ఫిర్యాదులను స్వీకరించి లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఇది 'చాలా చాలా ఆందోళన కలిగించేది' అని, అంతేకాకుండా 'న్యాయవ్యవస్థ స్వతంత్రతకు కూడా భంగం కలిగించేది' అని వ్యాఖ్యానించింది. జస్టిస్ బిఆర్.గవాయ్‌తో కూడిన ప్రత్యేక ధర్మాసనం హైకోర్ట్ సిట్టింగ్ జడ్జికి వ్యతిరేకంగా ఫిర్యాదులు దాఖలు చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేసి కేంద్రం నుంచి స్పందనలను కోరింది. కేంద్రం తరపున హాజరైన

తరువాయి 12లో

## తల్లి,ఇద్దరు బిడ్డలుసహా నాలుగు మృతదేహాలు
# స్వాధీనం చేసిన హమాస్





**ఖాన్‌యూనుస్ :** గాజా యుద్ధ విరమణ ఒప్పందంలో భాగంగా గురువారంనాడు హమాస్ నాలుగు మృతదేహాలను రెడ్‌క్రాస్‌కు స్వాధీనం చేసింది. రెడ్‌క్రాస్ నుండి ఇజ్రాయెల్ సైన్యం ఈ మృతదేహాలను తీసుకుంది. బైబాస్ కుటుంబానికి చెందిన తల్లి, తొమ్మిది నెలలపాప, నాలుగు సంవత్సరాల వయసుగల పాపలతోపాటు ఒక శాంతి సైనికుడి మృతదేహాన్ని కూడా వేలాదిమంది జనసమూహం, గట్టి భద్రతా ఏర్పాట్లమధ్య హమాస్ స్వాధీనం చేసింది. ఈ మృతదేహాలు చూసి యావత్ ఇజ్రాయెల్ గుండె పగిలి ఏడ్చిందని ఆ దేశాధ్యక్షుడు ఐజాక్ హెర్జాగ్ అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి షిరి, అమె బిడ్డలలో ఒకరు తొమ్మిదినెలల పొత్తిళ్ళలో బిడ్డ కాఫిర్, మరొకరు నాలుగు సంత్సరాలు వయసుగల ఏరియల్. నాలుగోవ్యక్తి వయోవృద్ధుడైన శాంతిదళ కార్యకర్త ఓడెడ్ లిఫ్షిజ్ (84). ఒకే కుటుంబంలో నలగురినీ హమాస్ ఉగ్రవాదులు బందీలుగా తీసుకువెళ్ళారు. బైబాస్ కుటుంబంలోని తండ్రి యార్డెన్‌ను ఈనెలారంభంలోనే హమాస్ విడుదల చేసింది. ఏడాదిక్రితం ఖాన్‌యూనుస్‌లో ఇజ్రాయెల్ చేసిన గగనతల దాడుల్లో మరణించిన మృతదేహాలను భద్రపరచి ఇప్పుడు స్వాధీనం చేశామని హమాస్ చెబుతున్నది. ఐతే ఇందుకు సంబంధించిన ఎలాంటి సాక్ష్యాలను హమాస్ చూపించలేదు. ఈ వాదనను ఇజ్రాయెల్ ధృవీకరించలేదు. హమాస్ సంస్థ ఈ విధంగా మృతదేహాలను స్వాధీనం చేయడం ఇదే మొదటిసారి. 2023 అక్టోబరు 7వ తేదీన ఒక మ్యూజిక్ ఫెస్టివల్‌పై పాలస్తినా సాయుధ ముఠా 'హమాస్' సామూహికంగా దాడి చేసి 1,200 మందిని కాల్చి చంపింది. వివిధ దేశాలకు చెందిన ఇజ్రాయెలీ పౌరులను 250 మందిని బందీలుగా తీసుకుపోయింది. వీరిలో 109 మంది బయటపడగా కొందరు మరణించారు. ఆ తర్వాత జనవరి 19న అమలులోకి వచ్చిన కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా ఇప్పటివరకూ 19 మంది హమాస్ బందీలను విడతలవారీగా విడుదల చేసింది. దీనికి అదనంగా ఇప్పుడు మొదటిసారి నాలుగు మృతదేహాలను ఇజ్రాయెల్‌కు స్వాధీనం చేసింది. ఈ మృతదేహాలను స్వాధీనం చేయడానికి ముందురోజు బుధవారంనాడు రెడ్‌క్రాస్ ఒక ప్రకటన చేస్తూ ఈ కార్యక్రమం సాఫీగా సాగిపోవాలని, దీనికి ఎటువైపుండిగానీ ఆటంకాలు రాకుండా సంయమనం పాటించాలని కోరింది. తొలుత ఆరుగురు సజీవ బందీలతోపాటు నిర్జీవులైన నలుగరు బందీలను ఈనెల 22న స్వాధీనం చేస్తారని వార్తలు వెలువడ్డాయి. ఐతే మరో ఆరుగురు బందీలను నిర్ణీత ప్రకారం హమాస్ శనివారంనాడు విడుదల చేస్తుంది. ఒప్పందంలో భాగంగా 1100మందికిపైగా పాలస్తినా ఖైదీలను ఇజ్రాయెల్ ఇప్పటివరకూ విడుదల చేసింది.




## వియత్నాం – చైనా మధ్య
# రైలు బంధం



**హనోయ్ :** చైనాకు రైల్వేలైను ద్వారా రవాణా అనుబంధం పెంచుకోవాలని వియత్నాం ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వియత్నాం జాతీయ అసెంబ్లీ 8.37 బిలియన్ డాలర్లు ఖర్చుతో రైల్వేలైను ఏర్పాటుకు ఆమోదం తెలియజేసింది. ఈ నిర్మాణ కార్యక్రమం 2026లో ప్రారంభమై 2030లో పూర్తి అవుతుంది. ఉత్తర వియత్నాం రేవు పట్టణం హై ఫోంగ్ నుండి దక్షిణ చైనా యునాన్ రాష్ట్రంలోని లావో కై వరకూ ఈ రైల్వే లైను నిర్మిస్తారు. రెండు దేశాల మధ్యా ప్రజా రవాణా, సరుకు రవాణా భారీస్థాయిలో కొనసాగించడానికి ఈ రైల్వే లైన్లు దోహదం చేస్తాయని జాతీయ అసెంబ్లీ ప్రకటించింది. మొత్తం 390.9 కి.మీ మేరకు ఈ రైల్వే లైను నిర్మాణం జరుగుతుంది.

## గత ఏడాది 31 మంది మహిళలు సహా
# 975 మందిని ఉరితీసిన ఇరాన్



**టెహ్రాన్ :** ఇరాన్ ప్రభుత్వం గత ఏడాదిలో 975 మందికి ఉరిశిక్షలు అమలు చేసింది. నార్వే ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఇరాన్ మానవహక్కుల సంఘం (ఐహెచ్‌ఆర్), 'ఫ్రెంచ్ గ్రూప్ టుగెదర్ ఎగినెస్ట్ ద డెత్ పెనాల్టీ' సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. 2008లో ఐహెచ్‌ఆర్ ఇరాన్‌లో అమలు చేస్తున్న మరణశిక్షలను రికార్డు చేయడం ప్రారంభించింది.అప్పటినుండీ లెక్కచూస్తే 2024లో చాలా ఎక్కువమందికి ఉరిశిక్షలను ఇరాన్ ప్రభుత్వం అమలు చేసింది. రాజకీయ అణచివేతకు ఉరిశిక్షను ఒక పనిముట్టుగా ఇరాన్ ప్రభుత్వం ఉపయోగించుకుంటున్నదని నివేదిక వెల్లడించింది. చాలా అమానవీయ పద్ధతులను ఇరాన్ అవలంబిస్తోందని పేర్కొంది. దారుణంగా 2024లో రాజకీయ ఖైదీలుగా ఉన్న నలుగురు మహిళలను ఉరితీసి అణచివేతలకు పాల్పడిందని పేర్కొంది. కుర్దిష్ మహిళాహక్కుల కార్యకర్త పెక్షాన్ అజిజి, కార్మికుల తరపున పోరాడుతున్న మహిళా కార్యకర్త షరీఫే మహ్మదీ, వరిషేశ్ మొ రాదీ, నజీమ్ ఘోలమీ సిమియారీలను నిర్దాక్షిణ్యంగా ఉరితీశారని పేర్కొంది. గడచిన మూడు నెలల్లో సగటున ఐదుగురిని ఉరితీశారనీ, రాజకీయాధికారాన్ని నిలబెట్టుకోవడానికే ఉరిశిక్షల అమలు పెరిగిందనీ నివేదిక పేర్కొంది. 2023లో 834 మందిని ఉరితీయగా, 2024లో ఈ సంఖ్య 17 శాతం పెరిగింది. గత ఏడాది ఉరితీసిన 975 మందిలో నలుగురిని బహిరంగంగా ఉరితీయగా, మొత్తంగా 31 మంది మహిళలను గత ఏడాది ఉరితీశారని నివేదిక పేర్కొంది.

## డిసెంబరులో బంగ్లా ఎన్నికలు
## జనవరిలో కొత్త ప్రభుత్వం



**ఢాకా :** బంగ్లాదేశ్ పార్లమెంటుకు బహుశా డిసెంబరులో ఎన్నికలు జరుగుతాయనీ, 2026 జనవరిలో కొత్త ప్రభుత్వం కొలువు దీరుతుందని తాత్కాలిక ప్రభుత్వంలో కీలకస్థాయిలో ఉన్న ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు.నౌక, కార్మిక, ఉద్యోగ మంత్రిత్వశాఖలకు ప్రధాన సలహాదారుగా ఉన్న రిటైర్డ్ బ్రిగేడియర్ ఎం.షెకావత్ హుస్సేన్ గురువారం నాడు ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక అధిపతి యూనుస్ ప్రధాన సలహాదారు కూడా ఇప్పటికే ఈ విషయాన్ని స్పష్టం చేశారు. యూనుస్ ప్రభుత్వం ఇప్పటికే ఆరునెలల పరిపాలన పూర్తిచేసిందనీ, దేశంలో సంస్కరణలు తీసుకువచ్చే విషయంపై రాజకీయపార్టీలమధ్య ఏకాభిప్రాయ సాధనకు కృషి చేస్తోందని ఆయన చెప్పారు. సంస్కరణల ప్రతిపాదనలపై త్వరలో చర్చలు మొదలవుతాయన్నారు.దేశ పార్లమెంటు ఎన్నికల ప్రక్రియలో ఏడులక్షలమంది భాగస్వామ్యమై కృషి చేయాలనీ, శిక్షణ ఇచ్చి వీరందరినీ సన్నద్ధం చేయాల్సి ఉందని చెప్పారు. 2014 నుండి వరుసగా జరిగిన మూడు ఎన్నికలు అక్రమంగా జరిగాయని, అలాంటి పరిస్థితి లేకుండా న్యాయబద్ధంగా ప్రజల భాగస్వామ్యంతో ఈసారి ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ప్రజల్లో ఇంకా ప్రభుత్వంపట్ల విశ్వాస పునరుద్ధరణ జరగలేదన్నారు.

## నేడు సిఎం
## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ''ఇందిరమ్మ ఇండ్ల''నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం నారాయణపేట జిల్లాలోని, నారాయణపేట మండలం,అప్పకపల్లెలో శంకుస్థాపన చేయనున్నారు. మొదటి విడతలో మంజూరు చేసిన 72,045 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఇల్లు లేని కుటుంబాలందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం ఇది వరకే పలు మార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఇందిరమ్మ ఇంటి'కి రు.5 లక్షల పూర్తి సబ్సిడితో ఆర్థిక సహాయం చేయనున్నారు. ఇందులో ముందు బేస్‌మెంట్ నిర్మించిన తర్వాత రూ. ఒక లక్ష ,లబ్దిదారుని ఖాతాకు నేరుగా విడుదల చేస్తారు.

## ఎలా నియమిస్తారు? (మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికల ముఖ్య కమిషనర్‌ను నియమించడం ప్రధానికి తగదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఎన్నికల నిర్వహణలో ఏ ఒక్క పార్టీకో కొమ్ముకాయకుండా సమర్ధవంతంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాల్సిన జాతీయ ఎన్నికల కమిషనర్ నియామకంలో బిజెపి ఏకపక్షంగా వ్యవహరించిందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి సుప్రీం కోర్టు చెప్పిన ప్రకారం దీనిపై చర్చించి నిర్ణయించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ప్రధాన న్యాయమూర్తినే సెలక్షన్ కమిటీ నుంచి తీసివేసిన మోదీ ప్రభుత్వం నియామకానికి సంబంధించిన నియమ నిబంధనలను తుంగలో తొక్కుతోందన్నారు. కమిషనర్ ఏర్పాటులో ప్రధాని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, ప్రధాన న్యాయమూర్తి ఉండే కమిటీలో చర్చించకుండా ఏకపక్షంగా ఎన్నికల కమిషనర్ ఏర్పాటు చేసి జ్ఞానేశ్వర్‌ను నియమించడం బిజెపికి తగదని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కోర్టులో కేసు విచారణ జరుగుతూ జడ్జిమెంట్ రాకుండానే కమిషనర్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం కాదని అన్నారు. మోడీ 11 ఏళ్ల పరిపాలన ప్రజాస్వామ్య విలువలను మంట కలుపుతూ నియంతృత్వ వ్యవస్థకు కుట్రలు పన్నుతున్నాడన్నారు. దేశంలో అనేకమంది ఎమ్మెల్యేలు, ఎంపిలు, ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు నేరారోపణలు ఎదుర్కొంటున్నారని, వారిపై విచారణ జరుగుతోందని, ఏళ్ల తరబడి విచారణ జరగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సుప్రీం కోర్టు చెప్పిందని పేర్కొన్నారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న వారే మంత్రులుగా ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనను స్వాగతిస్తున్నామని, ఇదే తరహాలో దేశవ్యాప్తంగా కులగణన జరగాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ పార్టీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీలు మారిన వారిపై స్పీకర్ చర్యలు తీసుకోవాలన్నారు. కమ్యూనిస్టులపై కెసిఆర్ మాట్లాడడం అంటే సూర్యునిపై ఉమ్మినట్లేనని, అది తిరిగి వారి మీదకే వస్తుందన్న విషయాన్ని గుర్తుపెట్టుకుని కెసిఆర్ వ్యవహరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన సిపిఐతో పాటు అనేక వామపక్షాలతో కెసిఆర్ కలిసి పనిచేసిన విషయం మరిచిపోయారా? అని ప్రశ్నించారు. మేడిగడ్డపై జ్యూడిషియల్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో రాజలింగు హత్యపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని, ఆ హత్య వెనుక ఎంత పెద్దవారు ఉన్నా విడిచి పెట్టవద్దని కోరారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత శాసనసభ, ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సిపిఐ ఎన్నికల అవగాహన చేసుకుని నేటికీ కొనసాగిస్తున్న క్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి గెలుపు కోసం సిపిఐ నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, తదితరులున్నారు.

## ప్రభుత్వం నోరు విప్పదా?
(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ రైతుల పంటలు కాపాడాలంటే తక్షణమే కేంద్రప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని, సాగర్ కుడి కాల్వకు నీటి,ముచ్చుమర్రి నుంచి తోడుతున్న నీళ్లను ఆపాలని, పోతిరెడ్డి పాడు ద్వారా తరలిస్తున్న నీటిని కూడా ఆపాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం కెఆర్‌ఎంబి పరిధిలోని ఉమ్మడి ప్రాజెక్టులకు సంబంధించి నీటి వినియోగానికి త్రిమెన్ కమిటీ సమావేశం నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుత ఏడాదిలో ఇంత వరకు సమావేశాన్ని నిర్వహించలేదని మండిపడ్డారు. ఇంతకు బోర్డు కేంద్రం నియంత్రణలో ఉన్నదా?, లేదా ఎపి నియంత్రణలో ఉన్నదా? అనే అనుమానం వస్తున్నదన్నారు. కేంద్రం రెండు రాష్ట్రాలనూ ఎందుకు సమానంగా చూడటం లేదని ఆయన నిలదీశారు. త్రిమెన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం బోర్డుపైన ఎందుకు ఒత్తిడి చేయడం లేదని, ఎపి ప్రభుత్వం నీటిని తరలించుకు పోతుంటే శిలా విగ్రహాల్లాగా ఉంటారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ప్రశ్నించారు. నీటి విషయంలో కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ఏం చేస్తున్నారని, వారికి బాధ్యత లేదా?అని మండిపడ్డారు. ఈ ఏడాదికి కృష్ణాలో 1010 టిఎంసిల నీళ్లు వచ్చాయని, తాత్కాలిక ఒప్పంద ప్రకారం ఎపి 666 టిఎంసిల నీరు రావాలని, కానీ ఇప్పటికే 657 టిఎంసిలు వినియోగించుకున్నదని,దీంతో ఎపికి మిగిలిన నీటి వాటా హక్కు కేవలం 9 టిఎంసిలేనని వివరించారు. ఒప్పందంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి 343 టిఎంసిల నీళ్లు తెలంగాణకు రావాలని, కానీ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర వాడుకున్నదని, 220 టిఎంసిలేనని, మరో 123 టిఎంసిలు రావాల్సి ఉన్నదని తెలిపారు. సాగర్ ఎడమ కాల్వ కింద నల్లగొండలో లక్షా 45 వేల ఎకరాలు, సూర్యపేటలో 2లక్షల 35వేల ఎకరాలు, ఖమ్మంలో 2లక్షల పైగా ఎకరాలు, మొత్తంగా 6 లక్షల 38వేల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారని, వీటికి దాదాపు 30, 35 టిఎంసిల నీళ్లు కావాలని అన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ, సూర్యపేట, హైదరాబాద్ తాగు నీటి కోసం నాగార్జున సాగర్‌పై ఆధారపడాల్సి ఉన్నదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరవాలని హరీశ్‌రావు సూచించారు.

## తీరప్రాంత గస్తీ దళానికి అత్యాధునిక రేడియోలు
### బెల్‌తో రూ.1220 కోట్ల ప్రభుత్వ కాంట్రాక్టు

**న్యూఢిల్లీ :** తీరప్రాంత గస్తీ దళానికి అత్యున్నతస్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రేడియోలను సమకూర్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)తో రూ.1.220.90 కోట్లు విలువైన ఒక కాంట్రాక్టు కుదుర్చుకుంది. ఈ కాంట్రాక్టుపై ప్రభుత్వం గురువారంనాడు సంతకాలు చేసింది. దీనివల్ల గస్తీదళం మరింత శక్తిసామర్థ్యాలను సమకూర్చుకుని పటిష్టవంతంగా తయారవుతుంది. తీరప్రాంత గస్తీ నిర్వహణ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. అక్రమ చర్యలను సులభంగా అరికట్టేందుకు ఇవి వ్యూహాత్మకంగా దోహదం చేస్తాయి. ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద ఈ కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. ఈ కాంట్రాక్టు ప్రకారం తీరప్రాంత గస్తీ దళానికి 149 అత్యున్నతస్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రేడియోలను బెల్ కంపెనీ సమకూరుస్తుంది. ఈ రేడియోలతో దళానికి పూర్తి భద్రత, విధినిర్వహణలో విశ్వసనీయత చేకూరుతుంది. తద్వారా గస్తీదళం విశ్వసనీయమైన సమాచారాన్ని సమకూర్చుకోగలుగుతుంది. ఎవరితోనైనా తగిన సమాచారాన్ని షేర్ చేసుకుని వారికి అందజేయగలుగుతుంది, తీసుకోగలుగుతుంది. హైస్పీడ్ డేటా ద్వారా పరిస్థితులను వారు ఎప్పటికప్పుడు తెలుసుకోగలుగుతారు. రక్షణమంత్రిత్వశాఖ ఈ విషయం వెల్లడించింది. నావికాదళంతో కలిసి సముద్రతలంపై వివిధ రకాల కృత్యాలు, దేశ ప్రయోజనాలు నిర్వర్తించడానికి,అంతర్గతంగా ఉమ్మడి బాధ్యతలు నిర్వహించేటప్పుడు సమన్వయంతో వ్యవహరించడానికి ఈ ఆధునిక రేడియోల ద్వారా సులభంగా పనులు చక్కబెట్టగలుగుతారని కూడా రక్షణమంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ కాంట్రాక్టు కింద తీరప్రాంత గస్తీ దళానికి ఇండియన్–ఐడిడిఎంలు సమకూరుతాయి. దేశీయ సాంకేతికతతో డిజైన్‌చేసి రూపొందించిన కేటగిరీలో చేసిన ఉత్పత్తిని ఐడిడిఎం అంటారు.

**ఎస్–జెసిబిలతో కాంట్రాక్టులు**

అదేవిధంగా రక్షణమంత్రిత్వశాఖ వేరుగా మరో ప్రకటన చేస్తూ, రక్షణశాఖ కార్యదర్శి ఆర్.కె.సింగ్ సమక్షంలో 'ఎస్' లిమిటెడ్, జెసిబి లిమిటెడ్‌లతో కూడా కాంట్రాక్టులపై సంతకాలు చేసినట్లు పేర్కొంది. రక్షణరంగంలో విస్తారంగా ఉండే పరికరాలను,సాధనాలను తరలించడంలో, సైనిక లక్ష్యాలను సులభంగా పూర్తిచేయడంలో అత్యంత శక్తిసామర్థ్యాలతో వేటినైనా తరలించగల ఆర్‌టిఎఫ్‌ఎల్‌టి ట్రక్కులను సమకూర్చుకోవడానికి ఈ కాంట్రాక్టులపై సంతకాలు చేశారు. మొత్తం రూ.697.35 కోట్లతో భారత పదాతిదళం, నౌకాదళం, వాయుసేనలకు ఉపయోగపడేవిధంగా 1,868 ట్రక్కులను తయారుచేసి త్రివిధ దళాలకు సమకూరుస్తారు. రక్షణరంగానికి భారీస్థాయిలో ఉన్న నిల్వ కేంద్రాల నుండి త్రివిధ దళాలు మితిమీరిన భౌతిక శ్రమతో తరలింపు కార్యకలాపాలు నిర్వహించి సమయం వృథాచేయకుండా ఈ బలమైన ఆర్‌టిఎఫ్‌ఎల్‌టిట్రక్కులద్వారా అత్యధికబరువుగల వాహనాలను, సామాగ్రిని, పరికరాలను తరలించేందుకు వీలు కలుగుతుంది.

## తక్షణసాయం (మొదటి పేజీ తరువాయి)

యంత్రాంగానికి ముఖ్యమంత్రి సూచించారు. కండరాల వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోలేకపోతున్న రాకేష్ గురించి తెలుసుకుని సిఎం రేవంత్‌రెడ్డి చలించిపోయారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాకేష్ కుటుంబ సభ్యులతో సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి సిఎం తరపున హామీ ఇచ్చారు. రంగయ్యపల్లి గ్రామానికి చెందిన గూళ్ల రాకేష్ చాలా కాలం నుండి మస్క్యులర్ డిస్ట్రోఫీ అనే కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల వ్యాధి తీవ్రత పెరగడంతో నడవలేని పరిస్థితికి వచ్చాడు. అయితే రాకేష్‌కు ఆరోగ్యం మెరుగు పడాలంటే ఖరీదైన ఇంజక్షన్లను క్రమం తప్పకుండా ఇవ్వాలని వైద్యులు సూచించారు. పేదరికంలో ఉన్న రాకేష్ కుటుంబం ఖరీదైన వైద్యం చేయించలేకపోతుందని, పత్రికలో వచ్చిన కథనంపై సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఈ నేపథ్యంలో స్వ గ్రామం నుంచి ములకనూరు వెళ్లి రావడానికి చార్జింగ్ వెహికల్‌ను కూడా ప్రభుత్వం అందించనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది. తమ బిడ్డను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాకేష్ తల్లిదండ్రులుధన్యవాదాలు తెలియజేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

## డిక్టేటర్ (మొదటి పేజీ తరువాయి)

రోజురోజుకూ ముదురుతున్నది. ఇప్పటివరకూ జెలెన్‌స్కీ, ట్రంప్ మధ్య ప్రత్యక్ష విమర్శలు లేవు. జెలెన్‌స్కీని ''డిక్టేటర్''గా పేర్కొనడాన్ని యూరప్‌దేశాలు తప్పుపట్టాయి. రియాద్‌లో అమెరికా–రష్యామధ్య చర్చల్లో జెలెన్‌స్కీ ప్రమేయం లేకపోవడంతో ఈ వివాదం మొదలైంది. యూరప్ దేశాలు కూడా ట్రంప్‌పై ఆగ్రహంతో ఉన్నాయి. ప్రపంచ పరిస్థితులు మారుతున్నాయని యూరప్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. జెలెన్‌స్కీపై ట్రంప్ విమర్శలను జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షుల్జ్ తప్పుపట్టారు. జెలెన్‌స్కీ ప్రజాస్వామ్య వారసత్వాన్ని ట్రంప్ తిరస్కరించడం చాలా ప్రమాదకరమన్నారు. బ్రిటన్ ప్రధానమంత్రి స్టార్‌మర్ కూడా ట్రంప్‌ను తప్పుపట్టారు. జెలెన్‌స్కీకి ఫోన్‌చేసి ఆయనకు మద్దతు తెలియజేశారు.జెలెన్‌స్కీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకుడని అన్నారు. యుద్ధ సమయంలో ఎన్నికలను జెలెన్‌స్కీ రద్దుచేశారనీ, రెండో ప్రపంచయుద్ధంలో బ్రిటన్ కూడా అలాగే చేసిందనీ అన్నారు. స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టెర్‌సన్, జర్మనీ విదేశాంగమంత్రి అన్నాలెనా బాయర్‌బొక్ కూడా ట్రంప్ విమర్శలు అపహాస్యంగా ఉన్నాయన్నారు. కాగా ట్రంప్–జెలెన్‌స్కీ వివాదం నేపథ్యంలో వారి మధ్యవర్తుల మధ్య సమావేశం జరుగుతుందని భావిస్తున్నారు. మరోవైపు బ్రిటన్ ప్రధానమంత్రి స్టార్‌మర్ వచ్చేవారంలో అమెరికాలో పర్యటించి, ఉక్రేన్‌యుద్ధ నివారణలో యూరప్ పాత్ర గురించి చర్చిస్తారని కూడా తాజా వార్తలు వెల్లడించాయి.

**పుతిన్‌ను ఏకాంతవాసం నుండి బయటకు తెచ్చేందుకే...**

''ఎవరైనా నన్ను అధ్యక్ష పదవిలోంచి ఈ క్షణంలో తొలగించి మరొకరిని నియమించాలనుకుంటే అది ఇప్పటికిప్పుడు జరిగే పనికాదు, మరో విషయం ఏమిటంటే ఇప్పుడు తనకు నాలుగుశాతం ప్రజల మద్దతు మాత్రమే ఉందని మాట్లాడుతున్నారు, ఈ అంకెలన్నీ రష్యానుండే వస్తున్నాయి, వీటి గురించి రష్యా–అమెరికా చర్చిస్తున్నాయి, దీర్ఘకాలంగా మాకు మద్దతు ఇస్తున్న అమెరికా ఇప్పుడు రష్యాతో చేతులు కలిపింది, అనేక సంవత్సరాలుగా పుతిన్ ఏకాంతవాసంలో బతుకుతున్నారు, పుతిన్‌ను ఆ ఒంటరితనం నుండి బయటకు తీసుకురావడానికి ట్రంప్ సహాయం చేయాలనుకున్నారు, కానీ అమెరికాకు మేం ఎంతో గౌరవం ఇస్తాం, కానీ అమెరికా అధ్యక్షుడు అపోహలలో మునిగి తేలుతున్నారు, ఆయన అధ్యక్షభవన యంత్రాంగం వాస్తవాలను తెలుసుకోవాలి, తెలుసుకుంటుందని అనుకుంటున్నాను, ట్రంప్–పుతిన్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. వారిద్దరూ ఎంతో సంతోషంగా ఉన్నారు, ఎందుకంటే నిజమైన వాధితులు వారే. ఇప్పుడు ఇదే సరికొత్త విషయం'' అని జెలెన్‌స్కీ అన్నారు.

**ఉక్రేన్‌లో డిసెంబరు నాటికి కాల్పుల విరమణ!**

ఉక్రేన్‌లో డిసెంబరునాటికి కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వస్తుందని భావిస్తున్నట్లు ఉక్రేన్ మిలిటరీ ఇంటిలిజన్స్ హెచ్‌యుఆర్ ప్రధానాధిపతి కైరైలో బుడనోవ్ అన్నారు. ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, త్వరలోనే కాల్పుల విరమణకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభం అవుతుందని తాను అంచనావేస్తున్నానన్నారు. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి ఎక్కువభాగం ఈ ఏడాదిలోనే పూర్తి అవుతుందన్నారు. ఉక్రేన్‌లో యుద్ధానంతరం శాంతి దళాలను మోహరించే విషయంలో ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. ప్రపంచంలో చాలా మేరకు ఎక్కడా ఇలా శాంతిదళాలు పనిచేయలేదన్నారు. కాగా, అమెరికాతో మరో విడత పూర్తిస్థాయిలో చర్చలు జరుపుతామని రష్యా ప్రధాన కార్యాలయం అధికార ప్రతినిధి ద్మీత్రీ పెస్కోవ్ చెప్పారు. రియాద్‌లో చర్చల అనంతరం యూరప్–అమెరికా మధ్య చిచ్చు రేగిన నేపథ్యంలో ఆయన తాజా ప్రకటన చేశారు. అదేవిధంగా కాల్పుల విరమణ అనంతరం ఉక్రేన్‌లో శాంతి దళాలను మోహరించడానికి తాము ఎట్టిపరిస్థితుల్లోనూ సమ్మతించబోమని ఆయన స్పష్టం చేశారు.

## ఎపి నీటిదోపిడీ
(మొదటి పేజీ తరువాయి)

స్పందించి ఉంటే ప్రస్తుతం ఆ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కేవలం జేబులు నింపుకునేందుకే ప్రాజెక్టల నిర్మాణాలు చేపట్టి దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. కృష్ణా నది జలాల వివాదంపై హైదరాబాద్‌లోని జలసౌధ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. సకాలంలో ఎస్ఎల్‌బిసి, పాలమూరురంగారెడ్డి,నెట్టెంపాడు వంటి కృష్ణా బేసిన్‌లో ప్రాజెక్టలను నిర్మించి ఉంటే, ఎపి ప్రస్తుతం కృష్ణా జలాలను దోచుకపోయే పరిస్థితి ఉండేదా అని ఉత్తమ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో నీటిపారుదల రంగాన్ని భ్రష్టు పట్టించి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. లక్షకోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టను నిర్మించి, కొత్తగా ఎకరాకు కూడా నీరు అందించలేక పోయారని ఆయన విమర్శించారు. ఈ నెల 18,19 తేదీలలో రాజస్థాన్‌లో జరిగిన జాతీయ నీటిపారుదల మంత్రుల సదస్సులో ఎపి నీటి తరలింపు అం శాన్ని కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ తో పాటు ఆ శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లామని, వారు సానుకూలంగా స్పందించారని ఉత్తమ్ వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 'కాళేశ్వరం హృదయం'గా పేర్కొన్న మెడిగడ్డ బ్యారేజ్ స్వంత పాలనలో కూలిపోయిందని, అటువంటి వైఫల్యాన్ని ఒప్పుకోకుండా, కెసిఆర్, హరీష్ రావు,ఇతర బిఆర్ఎస్ నాయకులు ఒకే ఒక స్తంభం కూలిపోయిందని చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్‌పైన్న రూ. 27,000 కోట్లు,సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పైన రూ 9,000 కోట్లు ఖర్చు చేసినప్పటికీ, ఒక్క ఎకరం భూమికి కూడా నీరు అందలేదన్నారు.

**కెసిఆర్, జగన్ మధ్య రహస్య ఒప్పందం**

అప్పటి తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్,జగన్ మధ్య రహస్య ఒప్పందం కుదిరిన కొన్ని రోజుల తర్వాతే ఆర్ఎల్ఐఎస్ ప్రాజెక్టకు ఆమోదం లభించిందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణకు సహజంగా ప్రవహించే 7 టిఎంపి కృష్ణా నీటిని కోల్పోయిందని, కానీ ఎపి శ్రీశైలం నుంచి రోజుకు 8 టిఎంసి నీటిని తీసుకునేందుకు అనుమతి లభించిందని అన్నారు. ఆపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయడం ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్ టెండర్లను ఆహ్వానించేందుకు అనుమతించిందని ఉత్తమ్ ఆరోపించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం గోదావరి నది జలాల 67 టిఎంసి కేటాయింపును వేగవంతం చేశామని, సమ్మక్క సారక్క ప్రాజెక్ట్ కోసం 44 టిఎంసి కేటాయింపునకు చర్చలు జరుగుతున్నాయని వివరించారు. సమ్మక్క సారక్క ప్రాజెక్ట్ విషయంలో చత్తీస్‌గడ్‌తో ఎన్ఓసి తీసుకునేందుకు ఆ ప్రభుత్వ కార్యదర్శితో సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఎపి బహిరంగ ఉల్లంఘనలపై అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం తక్షణమే సుప్రీంకోర్టును లేదా కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్IIను ఎందుకు ఆశ్రయించలేదని ఆయన నిలదీశారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన కెసిఆర్, హరీష్ రావులను ఉరి తీసిన తప్పు లేదన్నారు.

## వెనక్కి తీసుకోవాలి
(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు తమ పార్టీలో ఉన్నారని, బిఆర్ఎస్ మాదిరిగా స్వార్థంతో తమ పార్టీలో లేరని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తామని, ఎప్పుడు నెగ్గాలో ఎప్పుడు తగ్గాలో తమకు తెలుసునని అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కమ్యూనిస్టులు పోరాటం చేయడం లేదని, బిఆర్ఎస్ పార్టీ వారే పోరాటం చేస్తున్నట్లు కెసిఆర్ వ్యాఖ్యలు చేయడం తప్పుడు సంకేతాలకు దారితీస్తున్నాయని, కమ్యూనిస్టులపై కెసిఆర్ నిజంగా అలాంటి వ్యాఖ్యలు చేస్తే వారికే నష్టమని సాంబశివరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రిగా, తెలంగాణ సాధించిన వ్యక్తిగా కెసిఆర్‌ను గౌరవిస్తామని, ఆ గౌరవాన్ని ఆయన కాపాడుకోవాలని సాంబశివరావు సూచించారు. ముఖ్యమంత్రి పదవి లేకుండా కెసిఆర్ ఉండలేరా అని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడుగా కెసిఆర్ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, ఎక్కడో వుండి మాట్లాడకుండా ప్రతిపక్ష నాయకుడుగా అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని అన్నారు. ఎవరికి మద్దతు ఇవ్వాలో, ఎవరికి వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడాలో వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐకి తెలుసునని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తగిన నిర్ణయాలు తీసుకుంటామని సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఎవరిపైనైనా పోరాటం చేస్తామని, బిఆర్ఎస్ అధికారంలో వున్నప్పుడు కూడా పోరాటం చేశామని ఆయన గుర్తు చేశారు. రాజకీయంగా పొత్తులు బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్‌టిసికి చేసిన అన్యాయం వల్ల హుజూరాబాబాద్‌లో జరిగిన ఉప ఎన్నికలో మద్దతు ఇవ్వలేదని, మునుగోడు ఉప ఎన్నికలో ఎవరికి చేయనంత మోసం కెసిఆర్ కమ్యూనిస్టులకు చేశారన్నారు. కమ్యూనిస్టుల ఎజెండా తీసుకుంటామని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతామని, కార్మికులకు అనుకూలమైన చట్టాలు చేస్తామని ప్రకటించిన కెసిఆర్ తీరని అన్యాయం చేశారని తెలిపారు. సింగరేణి, ఆర్‌టిసి, జెన్కో తెలంగాణ ప్రధాన పరిశ్రమలకు బిఆర్ఎస్ అన్యాయం చేసిందన్నారు. నేడు ఆర్‌టిసిలో సమ్మె నోటీస్ ఇచ్చింది కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘమని, జెన్కోలో పోరాటాలు కమ్యూనిస్టులు, ఎఐటియుసి చేస్తున్నాయని, ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కోసం సమ్మె నోటీసు ఇచ్చింది కూడా తమ ఎఐటియుసి అని సాంబశివరావు వివరించారు. అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఎఎన్ఎంల గురించి సిపిఐ, ఎఐటియుసి పోరాడుతున్నాయన్నారు. బిఆర్ఎస్ చేసే పోరాటం రాజకీయ పోరాటమని, తిరిగి చాలా తొందరగా అధికారంలోకి రావాలని పోరాటం చేస్తున్నారన్నారు.

**కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు కెసిఆ–ర్‌కు లేదు:**
**సిపిఐ(ఎం)**

కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఖండించారు. కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు కెసిఆర్‌కు లేదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపికి కెసిఆర్ భయపడుతున్నారా? లేక మోదీకి భయపడుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. గత ఎన్నికల్లో బిజెపికి లాభం చేకూర్చేలా కెసిఆర్ వ్యవహరించలేదా? అని ఆయన నిలదీశారు. బిజెపి పట్ల బిఆర్ఎస్ వైఖరేమిటో స్పష్టంగా ప్రకటించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

## రిమోట్‌తో నడపలేరు (మొదటి పేజీ తరువాయి)

సమాఖ్య వాదాన్ని విశ్వసిస్తే చర్చించాలని సూచించారు. విద్య పట్ల కేంద్ర ప్రభుత్వ గుత్తాధిపత్యం సరికాదని, ఇది ఉమ్మడి జాబితాలోని అంశమని వివరించారు. రాష్ట్రాలు భవనాలు ప్రారంభించే రిబ్బన్ కటింగ్ అధికారానికి మాత్రమే పరిమితమవుతాయన్నారు. కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో కేరళ ప్రభుత్వం గురువారం ఏర్పాటు చేసిన జాతీయ ఉన్నత విద్య సమ్మేళనంలో డిప్యూటీ సిఎం హాజరయ్యారు. ఈ సమ్మేళనంలో యుజిసి ముసాయిదా నిబంధనల ప్రభావం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి, తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో చేపట్టిన కార్యక్రమాలను డిప్యూటీ సిఎం వివరించి, ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో కేరళ సిఎం పినరయివిజయన్, కేరళ ఉన్నత విద్య శాఖ మంత్రి ఆర్. బిందు, కర్నాటక మంత్రి ఎం.సి. సుధాకర్ అవారే, తమిళనాడు నుంచి తిరు గోవి చేజియాన్, పంజాబ్ నుండి సర్దార్ హరోజ్ సింగ్ తోపాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు. అంతకుముందు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు నిధులు సమకూర్చడంతో పాటు వైస్ ఛాన్స్‌లర్ల నియామకాల నుంచి అడ్మిషన్ల లాంటి కీలకమైన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లో రాష్ట్రాల పాత్రను కేంద్రం తొలగిస్తోందని విమర్శించారు. స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం కూడా అందించలేదన్నారు.రాష్ట్రాలు ఐక్యంగా గళం విప్పితే ఆ ప్రతిధ్వనులు ఎంత దూరమైనా చేరుతాయని చరిత్ర మనకు చెబుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ సిఎం వివరించారు. అభివృద్ధికి విద్య మూలస్తంభంగా భావించి తెలంగాణ రాష్ట్రంలో విశాఖకు అత్యధిక ప్రాథమిక ఇచ్చినట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వ నిరంతర విద్యా ప్రగతితో రాష్ట్రంలో విద్యార్థుల నమోదు నిష్పత్తి 40 శాతానికి పెరిగిందని, జాతీయ సగటు చూస్తే 28.4 శాతంగా ఉందన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిపై అత్యున్నత న్యాయస్థానం రాజస్థాన్ వర్సెస్ భారతీయ యూనియన్ కేసులో 'భారతదేశంలో ఒక సమాఖ్య రాజ్యాంగ ఉందని' చెప్పిన అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో భట్టి విక్రమార్క వివరించారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో 'సమాఖ్య వ్యవస్థ భారత రాజ్యాంగంలోని ప్రామాణిక లక్షణం' అని పేర్కొన్న సందర్భాన్ని కూడా ఆయన ఉదహరించారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం, సెర్చ్ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగించడం, వైస్ చాన్సలర్ల అర్హత ప్రమాణాలను మార్చడం ఆందోళనకరమని అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడం మూలంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బూకింగ్స్ నివేదిక ప్రకారం భారతదేశంలోని ప్రతి ఉన్నత విద్యాసంస్థలు సగటున 690 మంది విద్యార్థులే ఉంటారని, చైనాలో ఇది 16,000 గా ఉందని వివరించారు. మూడు వేల మంది విద్యార్థుల నమోదు కనిష్ట ప్రామాణికంగా పెడితే అనేక ఉన్నత విద్యాసంస్థలు మంచి ర్యాంకింగ్, ఫండింగ్ పొందే అవకాశాలు కోల్పోతాయని చెప్పారు. ఈ విధానం పెద్ద కార్పొరేట్, ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తుందని, కానీ సంక్షేమ లక్ష్యంతో పని చేసే విద్య సంస్థలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు కలిసి నిజమైన సమాఖ్య ఆత్మకు రూపం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక లక్షణాన్ని దెబ్బ తీయకూడదన్నారు. సరైన మార్గాన్ని ఎంచుకునే అవకాశం రాష్ట్రాలకు ఉన్నదని, సరైన నిర్ణయం తీసుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

# మితవాద శక్తుల దాడిని తిప్పికొట్టండి

**సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి.నరసింహ**



**ప్రజాపక్షం / హైదరాబాద్:** మతతత్వం, నిరంకుశవాద శక్తులు ప్రాతినిధ్యం వహిస్తున్న మితవాద శక్తుల దాడిని తిప్పికొట్టాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి.నరసింహ పిలుపు నిచ్చారు. జాతీయ జెండాను, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నమ్మని మతతత్వ శక్తులు తెలంగాణ రాష్ట్రంలో కూడా మతం పేరుతో ప్రజలను విడదీసి అక్రమంగా అధికారంలోకి రావడానికి కుట్రలు పన్నుతున్నారని, ఈ శక్తులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అన్ని ప్రజాస్వామ్య శక్తులతో కలసి సిపిఐ శ్రేణులు క్షేత్ర స్థాయి నుండి పోరాటాలను నిర్మించాలని కోరారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇటి నరసింహ మాట్లాడుతూ ప్రజాస్వామ్య, లౌకికవాద, రాజ్యాంగ రక్షణకు నయా ఉదారవాద విధానాలు, మతతత్వం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేక పోరాడటానికి ప్రజలను సమీకరించాలన్నారు. మతతత్వానికి, కుల వివక్షకు, అణచివేతలకు వ్యతిరేకంగా, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని, పార్టీ వైపు యువతను ఆకర్షించడం, పార్టీ సభ్యత్వంలో యువత కూర్పును మెరుగుపరచడానికి కృషి చేయాలన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడానికి సామాజిక, సాంస్కృతిక కార్యకలాపాలను రూపొందించాలని ఇటి.నరసింహ కోరారు. సమావేశంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, రాష్ట్ర సమితి సభ్యులు చందు నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చిని నాఫెడ్.. మార్క్‌ఫెడ్ కొనాలి

**● కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలి : పశ్య పద్మ ● సూర్యాపేట జిల్లాలో మిర్చి కల్లాలను సందర్శించిన రైతు సంఘం నేతలు**



**హైదరాబాద్ :** మిర్చి పంటను రాష్ట్రంలో మార్క్‌ఫెడ్ ద్వారా నాఫెడ్‌ను కొనుగోలు చేయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షురాలు పశ్య పద్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని కోరారు. మిర్చి ధర పడిపోవడంతో ఆందోళన చెందుతున్న మిర్చి రైతులను పరామర్శించి, క్షేత్ర స్థాయి పరిస్థితులను తెలుసుకునేందుకు సూర్యాపేట జిల్లా మేళ్ల చెరువు, మల్లారెడ్డిగూడెం గ్రామాలలోని మిర్చి కల్లాలను గురువారం నాడు రైతు సంఘ నాయకులతో కలిసి పశ్య పద్మ సందర్శించారు. ఎకరాకు లక్షన్నర రూపాయల పెట్టుబడి పెట్టి మిర్చి పంటను పండిస్తున్న రైతులు మార్కెట్‌లో క్వింటాకు రూ.9 వేలు –రూ.10 వేలు మాత్రం లభిస్తుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటా పంటను రూ. 25 వేలుతో కొనుగోలు చేస్తేనే రైతుకు లాభం ఉంటుందని తెలిపారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనల ప్రకారం మిర్చి క్వింటాకు రూ.35 వేలు అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మిర్చి బోర్డు ఏర్పాటు ఏర్పాటు చేసి డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనల మేరకు మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేయాలని కోరారు. 2024వ సంవత్సరంలో 28.732 మెట్రిక్ టన్నుల మిర్చిని అరబ్ దేశాలకు యూరోప్ కు మన దేశం ఎగుమతి చేసిందని, క్వింటాకు రూ.24 వేలకు ఎగుమతి చేయడంతో సంవత్సరంలో మిర్చి ఎగుమతి చేసి రూ. 6 వేల కోట్లు సంపాదించుకోగలిగారని గుర్తు చేశారు. మార్కెట్ జోక్యం పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి రాబట్టుకోవడానికి, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని పశ్య పద్మ డిమాండ్ చేశారు. కాగా, రైతు సంఘం ప్రతినిధి బృందంతో మేళ్లచెరువులో లావూరి శ్రీను మాట్లాడుతూ తాను 5 ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి వేసానని, కౌలు రేటు ఎకరానికి రూ. 27,000 ముందే చెల్లించానని, మిర్చి ధర దారుణంగా పడిపోవటం వల్ల ఏం చేయాలో తెలియడం లేదని వాపోయారు. దాదాపు 5 ఎకరాలకు రెండు రూపాయల వడ్డీకి రూ.10 లక్షల రూపాయలు అప్పు తెచ్చి ఖర్చు చేశామన్నారు. మల్లారెడ్డిగూడెంలో ఎర్రకుంట తండా రైతులు గుగులోతు హుస్సేన్( కౌలు రైతు)కొర్ర కాంతమ్మ, వాక లోత్ వెంకన్న గొంగరెడ్డి లక్ష్మారెడ్డి(రెండు ఎకరాలు కౌలు రెండు ఎకరాలు సొంతం) వారి మిర్చి కల్లాల దగ్గర కలిసి రైతు సంఘం నేతలు వివరాలు తెలుసుకున్నారు. పశ్య పద్మతో పాటు కల్లాలను సందర్శించిన వారిలో రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంబాల శ్రీనివాస్, దొడ్డ వెంకటయ్య, కౌలు రైతుల జిల్లా అధ్యక్షుడు అన్నెం పాపిరెడ్డి, హుజూర్‌నగర్ మండల కార్యదర్శి మామిడి నరసయ్య, నాయకుడు మామిడి వెంకటేశ్వర్లు మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు పుస్తెల సృజన, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోటమ్మ, సీనియర్ రైతు సంఘం నాయకుడు పుస్తెల నారాయణరెడ్డి, మేళ్లచెరువు రైతు నాయకుడు సారెడ్డి పాపిరెడ్డి,చింద్రియాల రవి రామారావు మల్లారెడ్డి గూడెం మాజీ సర్పంచ్ అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికే

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి**



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి పట్టభద్రులకు పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తలు, గ్రాడ్యుయేట్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి మద్దతు తెలిపిందని గ్రాడ్యుయేట్లు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యతో రాష్ట్ర పేరెంట్స్‌ను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ఆల్‌ఫోర్స్ విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోని ముఖ్యమైన వైద్య విద్యలో, ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణిలో నిలబెట్టడానికి తన వంతు కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తు తన భవిష్యత్తుగ భావించి శ్రమించిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి హక్కులు సాధిస్తారని ఆయన వివరించారు. కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ఉన్న విద్యార్థులంతా నరేందర్ ట్యూషన్ చెప్తేనే తాము విద్యలో రాణిస్తామనే భావనతో వందలాదిగా ట్యూషన్‌లో చేరిన విద్యార్థుల భవిష్యత్తు కోసం తను పిహెచ్‌డి లాంటి ఉన్నత విద్యను త్యాగం చేసి తన విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దిన త్యాగశీలి నరేందర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించి ప్రజా పాలనను మరింత ముందుకు తీసుకు పోవాలని ఆయన పట్టభద్రులను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యద ర్శి తాండ్ర సదానందం, నాయకులు గౌతమ్ గోవర్ధన్, కే.కనకరాజు, ఆరెల్లి పోషం, సంకె అశోక్, మానాల శ్రీనివాస్, పడాల కనకరాజు, మణికంఠరెడ్డి, తాళ్లపల్లి మల్లయ్య, కడారి సునీల్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు కృషి : చాడ**

తెలంగాణ రాష్ట్రంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండలంలో మండల కార్యదర్శి కోడం స్వామి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి సర్కార్ మతోన్మాద ఫాసిజాన్ని వ్యాపింప చేస్తూ, దేశంలో ఒక అశాంతి వాతావరణాన్ని నెలకొల్పుతోందని, సామాన్యుని గురించి, బడుగు బలహీన వర్గాల గురించి మోదీ సర్కార్ అవలంబిస్తున్న విధానాన్ని తప్పుపట్టారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానంద మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పరి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, కడారి సునీల్, సిపిఐ కరీంనగర్ జిల్లా నాయకులు సురేందర్ రెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతిపై చర్చకు రావాలి

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్**



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** మార్పు పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో ఎలాంటి మార్పు రాలేదని కేంద్ర గనులశాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి శివారులో ఉన్న హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల దోపిడీ చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దోపిడీ చూస్తున్నాం అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ స్థానం కాంగ్రెస్ పార్టీకి వచ్చిందన్నారు. కనీసం పార్టీకి కానీ పదవికి రాజీనామా చేయకుండా ఎంపి పోటీ చేస్తే దౌర్భాగ్యం పరిస్థితి తెలంగాణలో ఏర్పడిందన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు మూడు డీఏలను పెండింగ్‌లో పెట్టిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్ పెట్టిందని చెప్పారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మీటింగ్‌లో పాల్గొన్న రాహుల్ గాంధీ నిరుద్యోగులకు నెలకు రూ.4000 నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదన్నారు. 14 నెలలుగా విద్యార్థులకు నిరుద్యోగులకు రావాల్సిన రూ.56 వేలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందన్నారు. ఈ విషయంపై హైదరాబాద్ అశోక్ నగర్‌లో లైబ్రరీ వద్దకు కాంగ్రెస్ నాయకులు చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

**భూపాలపల్లి రాజలింగం హత్యపై దర్యాప్తు**

రాజకీయలకు అతీతంగా రాజలింగం హ్యతను పోలీసులు దర్యాప్తు చేయాలని తెలిపారు. రాజలింగం హత్య పైన సమగ్రమైన విచారణ చేయాలని బిజెపి నుంచి డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఏ రకమైన హత్యలు జరిగిన పోలీసులు కఠిన వ్యవరించాలని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు వుట్కూరు అశోక్, రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, పడమటి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, ఆలేరు ఇంచార్జ్ పడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్లలో బిఆర్‌ఎస్‌వి హత్యా రాజకీయాలు

**అందులో భాగమే రాజలింగ మూర్తి దారుణ హత్య**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపణ**



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** గత పదేళ్లలో హత్యా రాజకీయాలను బిఆర్‌ఎస్ పెంచి పోషించిందని, అందులో భాగంగానే బిఆర్‌ఎస్ దోపిడీని ప్రశ్నించిన సామాజిక కార్యకర్త రాజలింగ మూర్తిని హత్య చేయించారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. రాజలింగమూర్తి హత్యలో మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, బిఆర్‌ఎస్ నాయకులు గండ్ర వెంకటరమణ రెడ్డి పాత్ర ఉందని మంత్రి వెంకట్‌రెడ్డి చెప్పారు. రాజలింగమూర్తి హత్యను తీవ్రంగా పరిగణించాలని, సిబిసిఐడితో విచారణ జరిపించి దోషులను 24 గంటల్లోనే అరెస్ట్ చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి దోషులకు వెంటనే శిక్ష వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని మంత్రి తెలిపారు. రాజలింగమూర్తి హత్యను సిఎం రేవంత్‌రెడ్డి కూడా తీవ్రంగా పరిగణిస్తారని, తెలంగాణ రాష్ట్రంలో హత్యా రాజకీయాలకు తావు లేదన్నారు. గాంధీభవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రాజలింగ మూర్తి హత్యను తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సిఎం చంద్రశేఖర్‌రావుతో పాటు ఐదుగురిపై సామాజిక కార్యకర్త రాజలింగం కోర్టులో కేసు వేశాడని, అతనిని బిఆర్‌ఎస్ నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి హత్య చేయించారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలలో కెసిఆర్‌కు దోషిగా శిక్ష పడుతుందని కెసిఆర్, కెటిఆర్‌లు హత్య చేయించారని రాజలింగమూర్తి కూతురు, భార్య చెబుతున్నారని మంత్రి అన్నారు. అడ్వకేట్ వామనరావు దంపతులను హత్యకు ఎవరు కారణమో అందరికీ తెలుసునని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. వరంగల్‌లో ఎంపిడిఓను బిఆర్‌ఎస్ వారు హత్య చేశారని అప్పటి పోలీసు కమిషనర్ రంగనాథ్ చెప్పారన్నారు. కొడంగల్‌లో సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌పై కూడా సురేష్ అనే రౌడీ షీటర్ దాడి చేశారని, లగచర్లలో కూడా కలెక్టర్‌ను చంపాలని చూశారని, తెలంగాణలో అభివృద్ధి జరగవద్దనేదే బిఆర్‌ఎస్ లక్ష్యమని ఆయన విమర్శించారు. అవినీతిపై పోరాడే వారికి రక్షణ కల్పిస్తామని, మాజీ మంత్రి హరీష్‌రావు అవినీతిపై పోరాడుతున్న చక్రధర్‌కు కూడా రక్షణ కల్పిస్తామన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కెసిఆర్ అంటున్నారని, హత్యా రాజకీయాలు చేయడమేనా కెసిఆర్ గ్రాఫ్ అని మంత్రి ప్రశ్నించారు. కెసిఆర్‌కు కిరాయి హత్యలు చేయించడమే తప్ప కెసిఆర్‌తో ఏమి కాదన్నారు.

# భూవివాదం వల్లే రాజలింగ మూర్తి హత్య

**భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**

**నలుగురిపై కేసు నమోదు..**



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిన్న జరిగిన మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగ మూర్తి హత్య కేసు సంచలనంగా మారింది. నాగవల్లి రాజలింగమూర్తి భార్య నాగవల్లి సరళ ఇచ్చిన ఫిర్యా దు మేరకు హత్య వెనకాల భూతగాధ కారణమని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు వెల్లడయింది. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న భూ వివాదంలో రేణిగుంట్ల కొమురయ్య, రేణిగుంట్ల సంజీవుల కుటుంబంతో గొడవ జరిగిందని, ఆ భూమి విషయంపై మా భర్త కోర్టుకు వెళ్లాడని తీర్పు మాకే అనుకూలంగా వస్తుందని కారణముతో ఈనెల 19న సాయంత్రం 7:30 గంటలకు దాడి చేసి హత్య చేశారని, హత్యకు కారణమైన నలుగురు వ్యక్తులు భూపాలపల్లికి చెందిన రేణిగుంట్ల సంజీవ్, మల్హర్ రావు మండలం తొండ్ల గ్రామానికి చెందిన పింగిలి హేమంత్, భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన మోరే కుమార్, భూపాలపల్లికి కొత్తూరు కుమార్ అనే నలుగురు వ్యక్తులు బండ్ల మీద వచ్చి భూపాలపల్లి టిబిజి కెఎస్ కార్యాలయం రెడ్డి కాలనీ వెళ్లే దారిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నా భర్త రాజలింగ మూర్తి తలపై రాడ్‌తో కొట్టడంతో కింద పడిపోవడం జరిగింది. దాంతో కత్తులతో కడుపు లో విచక్షణ రహితంగా పొడిచి చంపారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు సరళ పేర్కొన్నారు. నా భర్తను చంపడానికి ప్రోత్సహించిన వారిపై రాజకీయ కోణం ఉందా అని అనుమానం వ్యక్తం చేసింది. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని ఫిర్యాదులో ఆమె పేర్కొంది.

**అన్ని కోణాల్లో విచారణ చేపతున్నాం : డిఎస్‌పి**

నాగవల్లి రాజలింగమూర్తి భార్య నాగవల్లి సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు చేపడతామని భూపాలపల్లి డిఎస్‌పి సంపత్ రావు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం హత్యకు గురైన సామాజిక కార్యకర్త మాజీ కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసుపై సమగ్ర విచారణ జరిపి ఎంతటి వారినైనా శిక్షిస్తామని, త్వరలోనే నిందితులను శిక్ష పడే విధంగా చేస్తామని డిఎస్‌పి అన్నారు. హత్యకు కారణం భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూతగాధలే కారణమని దానికి ప్రత్యక్షంగా పరోక్షం గా సహకరించిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామని త్వరలోనే హంతకులను పట్టుకుంటామని తెలిపారు.



**నాగవల్లి రాజలింగమూర్తి అంత్యక్రియలు పూర్తి**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన నాగవల్లి రాజలింగ మూర్తి అంత్యక్రియలు గురువారం తన స్వగ్రామమై న జంగేడులో నిర్వహించారు. 19న జిల్లా కేంద్రంలో ఏడున్న ర గంటలకు జరిగిన రాజలింగమూర్తి హత్య అనంతరం పార్థివ దేహాన్ని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పోలీసుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పజెప్పారు. ఆసుపత్రి నుండి నేరుగా జంగేడు గ్రామంకు చేరుకొని అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఈ హత్య వెనక భూ తగాదాలతో పాటు వారిని ప్రేరేపించిన రాజకీయ కారణం ఉందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డిపై అట్లాగే తన అనుచరులపై నాగవెల్లి రాజలింగమూర్తి భార్య సరళ ఆరోపించారు. కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య భార్య కూతురుతో పాటు గ్రామస్తులు అందరూ కన్నీటి పర్యంతమై అంత్యక్రియలు నిర్వహించారు.

# రెండవ ఎఎన్‌ఎంల సమస్యల పరిష్కారానికి కమిషనర్ హామీ

**తాత్కాలికంగా సమ్మె విరమణ**

**ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రకటన**




**ప్రజాపక్షం / హైదరాబాద్:** రెండవ ఎఎన్‌ఎంల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ హామీ ఇచ్చారు. కమిషనర్ హామీతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెండవ ఎఎన్‌ఎంల యూనియన్ (ఎఐటియుసి) ప్రకటించింది. రెండవ ఎఎన్‌ఎంల పరిష్కరించాలని నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ రాష్ట్ర రెండవ ఎఎన్‌ఎంల యూనియన్ నాయకత్వంతో గురువారం హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌ఆర్.వి.కర్ణన్ చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నాయకత్వానికి హామీ ఇచ్చినట్లు ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి ఎం.నరసింహ వెల్లడించారు. కోఠిలోని కమిషనర్ కార్యాలయంలో జరిగిన చర్చల అనంతరం రెండవ ఎఎన్‌ఎంలను ఉద్దేశించి ఎం.నరసింహ మాట్లాడుతూ పిహెచ్‌సిలలో ఒపి ఎఎన్‌ఎం, అర్బన్ పిహెచ్‌సిలలో రెగ్యులర్ ఎఎన్‌ఎంల పోస్టులను మంజూరు చేసే విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి సాధ్యాసాధ్యాలను వెల్లడిస్తామని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలియజేశారన్నారు. పరీక్ష రాయటానికి అర్హతలేని రెండవ ఎఎన్‌ఎంలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్, 100 శాతం గ్రాస్ శాలరీని అమలు చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని వెల్లడించినట్లు ఆయన తెలిపారు.పెండింగ్‌లో ఉన్న 7 నెలల పిఆర్‌సి బకాయిలను, సబ్ సెంటర్ అద్దె బకాయిలను మార్చి 31వ తేదీ లోపు చెల్లిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. సమస్యలను పరిష్కరించడానికి చివరి అవకాశంగా తాము సమ్మెను ఎంచుకున్నామే తప్ప సమ్మె చేయడం తమ ఉద్దేశం కాదని ఆయన స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం పని చెప్పకుండా ఎవరు విధులకు హాజరు కాకపోయినా వారి విధులను సెకండ్ ఎఎన్‌ఎంలకే అప్పగిస్తున్నారని, దాదాపు 38 రకాల రికార్డులను రాయడంతో పాటు ఆన్‌లైన్ కూడా చేయాల్సి రావడంతో పని ఒత్తిడి పెరిగిపోయి వారు అనారోగ్యానికి గురవుతున్నట్లు నరసింహ వివరించగా, సిబ్బంది పని ఒత్తిడి తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గత కొంతకాలంగా ఎఐటియుసి ఆధ్వర్యంలో పోస్టుల పెంపు, 100 శాతం గ్రాస్ శాలరీ, పరీక్షకు అర్హతలేని 10 లక్షల లైఫ్ టైమ్‌గా డ్యూటీ, పిఆర్‌టిసి బకాయిలను తక్షణమే విడుదల చేయాలని చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం స్పందించి అంగీకరించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెండవ ఎఎన్‌ఎంల సంఘం గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, అధ్యక్షులు జక్కుల పద్మ, ప్రధాన కార్యదర్శి బోయిని శ్యామల, ఉపాధ్యక్షులు తన్వీర్ సుల్తానా, రత్నకుమారి, జయమ్మ, గిరిజారెడ్డి, సహాయ కార్యదర్శులు గీతారాణి, పార్వతి, కోశాధికారి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి పట్టుబడ్డ వ్యవసాయ అధికారి

**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఎఒ సంతన్ కుమార్ ఎసిబికి పట్టుబడ్డారు. ఎసిబి డిఎస్‌పి వై.రమేష్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ గత వారం క్రితం ఒక రైతు ఎసిబికి ఫోన్ చేసి పత్తి కొనుగోలుకు టిఆర్ ఇవ్వడానికి వ్యవసాయ అధికారి 30 వేలు లంచం అడుగుతున్నారని ఫిర్యాదు చేసారన్నారు. ఆ మేరకు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. ఫిర్యాదు దారుడు ఎవరని మీడియా అడిగితే పేరు వెల్లడించలేనన్నారు. ఎఒని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. ఎవరైనా లంచాలు అడిగితే టోల్ ఫ్రీ 1064కు ఫోన్ చేయొచ్చాన్నారు. ఈ రైడింగ్‌లో డిఎస్‌పితో పాటు ఇన్స్‌పెక్టర్‌లు శేఖర్, సట్ల రాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.




**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ నం.17, కె.జెడ్, జిహెచ్ఎంసి, ఖైరతాబాద్, హైదరాబాద్.**

NIT No. 29/EE/CIRCLE No.17/KZ/GHMC/2024-25 ('ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు) తేదీ: 20.02.2025

**పని పేరు:** సివిల్ పనులు (04 నెం.లు), అంచనా విలువ: రూ.32.15 లక్షలు, ప్రారంభ తేదీ / డౌన్‌లోడ్ ఆఖరి తేదీ & సమయం: క్ర.సం. 01 నుండి 04 పనుల కొరకు 21.02.2025న మ.12.00గం.ల నుండి 24.02.2025న మ.12.00గం.ల వరకు మాత్రమే. అధికారి పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, జిహెచ్ఎంసి. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in, ఇ-మెయిల్ చిరునామా: eec17.ghmc@gmail.com లో చూడవచ్చు. మొబైల్ నం. 7337557246.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, కె.జెడ్, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 10471-PP/CL/ADVT/1/2024-25, Date: 20-02-2025

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
**మూసాపేట్ సర్కిల్ - 23, జిహెచ్ఎంసి.**

NIT No. 30/GHMC/MPT/EE/2024-25 (ప్రకటన)

**పని పేరు:** పండుగ పని, **అంచనా విలువ:** రూ.1.15 లక్షలు. **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం:** 21.02.2025న ఉ.10.30గం.ల నుండి, 24.02.2025న ఉ.10.40గం.ల వరకు. **అధికారి పేరు & చిరునామా:** శ్రీ వి.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట సర్కిల్-23, సెల్ నం. 9849906745. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.eprocurement.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిహెచ్ఎంసి, మూసాపేట్ డివిజన్-23.

DIPR R.O. No. : 10475-PP/CL/ADVT/1/2024-25, Date: 20-02-2025

**SHRIRAM Finance — వాహనముల బహిరంగ వేలం ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS25 4883 | SRINIVAS GOLLENA | MAHINDRA YUVO 575DI | 2016 |
| 2 | TS03UB 5127 | ALLAM SURESH | SWARAJ 843 XM | 2016 |
| 3 | TS03ED 3417 | DEVENDER RAO PADIDELA | SWIFT VDI DIESEL 5 SEATER | 2014 |

**AUCTION DATE : 22-02-2025**

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును

**SHRIRAM FINANCE LIMITED**
H.No :4-316,4-317,4-318, Ground Floor, Opp : Fire Station, Parkal, Warangal District Cell : 9704123166, 9989766426

ప్రజాపక్షం
శుక్రవారం, ఫిబ్రవరి 21

# 'మహాయుతి'లో లుకలుకలు

రెండవసారి అధికారంలోకి వచ్చిన రెండు నెలలల్లోనే మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వంలో ప్రచ్ఛన్నపోరు మహారంజుగా సాగుతోంది. పైకి తామంతా ఐక్యంగా ఉన్నామని చెప్పుకుంటూనే ఆధిపత్య పోరులో బిజెపి, షిండే శివసేనలు పోటీ పడుతున్నాయి. కూటమి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్(బిజెపి), మాజీముఖ్యమంత్రి, తాజా ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేల మధ్య లుకలుకలు ఎంత దాచాలనుకుంటున్నప్పటికీ బైటపడుతూనే ఉన్నాయి. గత ఏడాది నవంబర్ 23న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటికీ, నాటి సిట్టింగ్ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే మొరాయించడంతో ముఖ్యమంత్రి ఎంపికపై ప్రతిష్టంభన నెలకొంది. దాదాపు పన్నెండు రోజుల తరువాత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల ఓదార్పు మాటలతో తన పీఠాన్ని ఫడ్నవీస్‌కు ఇచ్చేందుకు షిండే దిగి రావాల్సి వచ్చింది. అయినప్పటికీ గతంలో తన కింద ఉప ముఖ్యమంత్రిగా పని చేసిన ఫడ్నవీస్, ఇప్పుడు ఆయన కింద ఉప ముఖ్యమంత్రిగా పని చేస్తున్న షిండేల మధ్య ఎత్తులు జిత్తులు కొనసాగుతూనే ఉన్నాయి.

ముఖ్యమంత్రిపై కన్నేసి నాడు మాతృ పార్టీ శివసేనను చీల్చి బైటికి వచ్చిన షిండే, తనకు మద్దతుగా నిలిచిన 44 మంది ఎంఎల్‌ఏలు, 11 మంది లోక్‌సభ సభ్యులతో పాటు ముఖ్య నాయకులకు 2022లో వై– కేటగిరి భద్రతను కల్పించారు. ఫడ్నవీస్ ప్రభుత్వం తాజాగా ఆ ఎంఎల్ఏలందరికీ వై–కేటగిరి భద్రతను ఉపసంహరించుకోవడం లేదా కుదించడం చేసింది. వారితో పాటు ఆ పార్టీకి చెందిన 20 మంది నాయకులకు భద్రతను తొలగించారు. షిండే తన వైపు నుంచి ప్రతిగా పావులు కదుపుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి పోటీగా ఉపముఖ్యమంత్రి వైద్య సహాయ సెల్‌ను సచివాలయంలో ఏర్పాటు చేసుకున్నారు. గతంలో షిండే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన వద్ద ఉంచుకున్న రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఆర్‌టిసి అద్దె బస్సులు తీసుకోవాలని సెప్టెంబర్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అయిన తొలి మాసంలోనే దానిని తిరగదోడి నిలిపివేశారు. అగ్నికి మరింత ఆజ్యం పోస్తూ మహారాష్ట్ర ఆర్‌టిసికి చైర్మన్‌గా రవాణా శాఖ కార్యదర్శిని నియమించారు. మహారాష్ట్రలో దశాబ్దకాలంగా ఆర్‌టిసి చైర్మన్‌గా రవాణా శాఖ మంత్రి లేదా ప్రజాప్రతినిధి (ఎంఎల్‌ఏ) ఉంటూ వస్తున్నారు. ప్రస్తుతం మంత్రివర్గంలో షిండే పార్టీకి చెందిన ప్రతాప్ సారానాయక్ రవాణా శాఖ మంత్రి. ఇదొక రకంగా పుండుమీద కారం చల్లడమే. ఇదిలా సాగుతుండగానే క్యాబినెట్ సమావేశాల ఎజెండాను అనధికారికంగా మీడియాకు లీక్ చేయడంపై ముఖ్యమంత్రి ఫడ్నవీస్ తన క్యాబినెట్ సహచరులపై ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇకపై ఎవరైనా లీక్ చేస్తే తగిన చర్య తీసుకుంటాననే హెచ్చరిక జారీ చేశారు. ఇది ప్రధానంగా కూటమిలో భాగస్వామి పక్షమైన షిండే వర్గ ఎంఎల్‌ఏలపై ఎక్కుపెట్టిందేనని మహారాష్ట్ర రాజకీయ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి. అంతకుముందు ఇండియా కూటమి ఏర్పాటుకు దారిదీపంలా కనపడిన శివసేన నేత ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే మహా వికాస్ అఘాడి ప్రభుత్వాన్ని కుప్పకూల్చేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి షిండే తిరుగుబాటు అస్త్రాన్ని ప్రయోగించింది. స్వంత పార్టీని చీల్చినందుకు బహుమతిగా షిండేకు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టి, ఆ తరువాత ఎన్‌సిపి పనిబట్టింది. గతేడాది చివరలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ 145కు 13 సీట్ల దూరంలో ఉన్న బిజెపికి మహాయుతి మరో భాగస్వామి అజిత్‌పవార్ ఎన్‌సిపి బేషరతు మద్దతు ప్రకటించింది. ఇక షిండేతో అవసరం తీరడంతో ఆయనను నెమ్మదిగా పక్కనబెట్టే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లున్నది బిజెపి. ఒక రకంగా ఇది షిండేను కూటమి నుంచి పొమ్మనలేక పొగబెట్టడమే. దశాబ్దాల తరబడి కష్టకాలంలో సైతం నమ్మకమైన మిత్రపక్షంగా ఉన్న శివసేననే నిట్టనిలువున చీల్చిన బిజెపికి తనతో పని తీరిపోయా క బోడమల్లన్నే అవుతాననేతత్వం షిండేకు బోధపడింది. అందుకే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ మరింత విస్తరించాలంటూ సొంతంగానే పోటీ చేస్తాననే సంకేతాలు వదులుతున్నారు. ఢిల్లీలో బిజెపి ముఖ్యమంత్రి రేఖాగుప్త ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన షిండేను ప్రధాని మోదీ దగ్గరకు తీసుకుని నవ్వుతూ మాట్లాడటం కనిపించింది. బిహార్ శాసనసభ ఎన్నికలయ్యేంత వరకు షిండే ను బిజెపి ఏమనకపోవచ్చు. అప్పటివరకు ఫడ్నవీస్ బుగ్గ గిల్లుతునే ఉంటాడు, బిజెపి అధిష్టానం ఆయనకు జోలపాడుతూనే ఉంటుంది!

> దశాబ్దాల తరబడి కష్టకాలంలో సైతం నమ్మకమైన మిత్రపక్షంగా ఉన్న శివసేననే నిట్టనిలువున చీల్చిన బిజెపికి తనతో పని తీరిపోయాక బోడమల్లన్నే అవుతాననే తత్వం షిండేకు బోధపడింది.

# 'కూటమి' అల్పపీడనం.. కెసిఆర్ 'ముందస్తు' అలర్ట్!



ఎస్‌కె. జకీర్
సీనియర్ జర్నలిస్ట్

''మరో రూపంలో తెలంగాణలో అడుగు పెట్టడానికి చంద్రబాబు కుట్ర చేస్తున్నాడు. తెలంగాణ మళ్ళీ వలసవాద కుట్రలకు బాలి కావద్దు. గతం గాయాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాం. తిరిగి వలసవాదుల బారినపడితే తెలంగాణ కోలుకోకుండా ఆగమవుతుంది'' అని కెసిఆర్ తాజాగా చేసిన వ్యాఖ్యలు 2028 అసెంబ్లీ ఎన్నికల 'ముఖచిత్రాన్ని' సూచనప్రాయంగా ప్రతిబింబిస్తోంది. చంద్రబాబు తెలుగుదేశం పార్టీ రూపంలో కాకుండా 'ఎన్డీఏ కూటమి' రూపంలో రావచ్చునని కెసిఆర్ అంచనా వేస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొద్దిరోజుల కిందట విజయవాడ పర్యటనకు వచ్చిన సందర్భంలో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంతనాలు జరిపారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి కూటమి అధికారంలోకి రావడానికి సన్నాహాలు ప్రారంభించవలసిందిగా షా సూచించారు. తెలంగాణలో అధికార పగ్గాలు చేబట్టడానికి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి వ్యూహరచన సమాచారం కెసిఆర్‌కు అంది ఉండవచ్చు. ఆయనకు ఆంధ్రప్రదేశ్‌లోనూ, టిడిపి నాయకులలోనూ 'నెట్ వర్క్' ఉంది. కెసిఆర్ పూర్వాశ్రమం తెలుగుదేశం పార్టీయే అనే సంగతి తెలిసిందే. 'రేవంత్ రెడ్డిని తాను లెక్క చేయదలచుకోలేదని, చంద్రబాబు కూటమితోనే తాను పోరాడబోతున్నట్టు' కెసిఆర్ చెప్పకనే చెబుతున్నట్లున్నది. 'కుక్కను చంపడానికి ముందు దాన్ని పిచ్చికుక్కగా ముద్ర వేయాలి' అనే సామెత ప్రకారం చంద్రబాబు అండ్ కో తెలంగాణలో అడుగిడితే ఈ రాష్ట్రం 'వలసవాదుల' చేతుల్లోకి వెళ్లి సర్వనాశనమవుతుందని కెసిఆర్ ఒక థియరీని తయారు చేస్తున్నారు.

అందరూ ఊహించినట్టుగానే 'తెలంగాణ సెంటిమెంటు' అస్త్రాన్ని బూజు దులిపి మళ్ళీ బయటకు తీశారు. అది కాలంచెల్లిన ఔషధమని పలువురి భావన. స్వరాష్ట్రమే సాకారమయ్యాక ఇన్ని సంవత్సరాల తర్వాత అలనాటి 'ప్రత్యేక భావోద్వేగాలు' రగిలించినా పెద్దగా ఫలితం ఉండకపోవచ్చునన్నది కొంతమంది వాదన. 'పార్టీ అంటే మేమే, మేమే పార్టీ' అనే వైఖరితో కెసిఆర్, కెటిఆర్ ప్రవర్తించిన కారణంగా పార్టీ కింది స్థాయి శ్రేణులన్నీ భగభగ మండిపోయాయి. 'కుటుంబ పాలన' కు వ్యతిరేకంగానే 2023 డిసెంబర్‌లో ప్రజలు తీర్పు ఇచ్చారు. అయినా బిఆర్ఎస్ నాయకత్వంలో 'అహంకార' ప్రదర్శన తగ్గుముఖం పట్టడం లేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల వేళ చంద్రబాబును 'బూచి'గా చూపి కాంగ్రెస్ కూటమిని చావుదెబ్బ కొట్టిన అనుభవం కెసిఆర్‌కు ఉన్నది. మరలా అదే 'పాచిక'ను ప్రయోగించడానికి కెసిఆర్ కసరత్తు ప్రారంభించారు.

కాగా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ ప్రసంగం చప్పగా సాగింది. దాదాపు పది నెలల తర్వాత ప్రత్యక్షమైన కెసిఆర్ నోటి నుంచి తూటాలు వెలువడతాయని, ఆయన మాటలతో 'కిక్కు' వస్తుందనుకున్న పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుందని కూడా అనుకున్నారు. అందుకు భిన్నంగా రాకడ, పోకడ జరిగిపోయాయి.

''తెలంగాణ సమాజం సామాజిక చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బిఆర్ఎస్. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ ఇది. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలి. అటు పార్టీ విజయాన్ని ఇటు తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం పార్టీ కార్యకర్తలు సమాంతరంగా పని చేయాలి''. అని కెసిఆర్ తమ పార్టీ కార్యవర్గ సమావేశంలో చెప్పారు. అంటే బిఆర్ఎస్ 'శాశ్వతంగా' అధికారంలో ఉండాలన్న అభిలాష ఆయన మనసులో ఉంది.

ఇందులో 1.తెలంగాణ రాజకీయ అస్తిత్వం. 2.తెలంగాణ వలసవాదుల బారిన పడకూడదు. 3.తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం కావాలి. ఈ మూడు అంశాలనూ మాట్లాడడానికి కెసిఆర్‌కు అర్హత లేదు. తెలంగాణ రాజకీయ అస్థిత్వంతో కెసిఆర్ చెలగాటమాడారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత తలసాని శ్రీనివాసయాదవ్, సబిత వంటి వారిని చేర్చుకొని మంత్రి పదవులు ఇవ్వడం ఏ 'అస్తిత్వం' ప్రమాణాల కిందకు వస్తుంది. వలసవాదులు ఎవరు? రేవంత్ రెడ్డి వలసవాది కాదు. భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి, జూపల్లి వంటి వారెవరూ వలసవాదులు కాదు. బిఆర్ఎస్ పార్టీకి చెందని వారంతా 'వలసవాదులు', 'తెలంగాణ ద్రోహులు' అని నిర్వచించాలనుకుంటే అది వేరే చర్చ. ఇక తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అంటే? బిఆర్ఎస్ విజయమేనా? ప్రజలు బిఆర్ఎస్‌ను శాశ్వతంగా గెలిపించుకుంటూపోతే'ప్రజలు శాశ్వత విజయం' పొందినట్లేనా? ప్రజలంటే బిఆర్ఎస్, బిఆర్ఎస్ అంటే ప్రజలు. కెసిఆర్ అంటే తెలంగాణ' అనే భావనే ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.



టిఆర్ఎస్ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న వేళ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలంపాటు నిర్వహించాలని అంటున్నారు. బాగానే ఉంది. కానీ బిఆర్ఎస్ సంగతేమిటి? తాను నేల విడిచి సాము చేయడంలో భాగంగా 'జాతీయ రాజకీయాలలోకి వెళ్ళే ఉద్దేశంతో చారిత్రిక తప్పిదం చేసినట్టు కెసిఆర్ నిజాయితీగా ఎందుకు ఒప్పుకోవడం లేదు? ఇందుకు సహజంగానే 'ఇగో' అడ్డు తగులుతోంది కావచ్చు. ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకునే మానసిక స్థితిలో కెసిఆర్ లేరని అర్థమవుతోంది.

అయితే 'దిశా నిర్దేశం'పై కాంక్రీట్ నిర్ణయాలేవీ బయటకు రాలేదు. సమావేశం వీడియోలు చూసిన వారికి ఒక విషయం అర్థమైంది. పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతున్నారు. మిగతా అందరూ బుద్ధిగా నోట్స్ రాసుకుంటూ కనిపించారు. అలా రాసుకోకపోయినా కెసిఆర్ నుంచి ఎలాంటి చీవాట్లు ఉంటాయోనన్న భయంతో, గతంలో ఉన్న అనుభవాలతో వాళ్ళు అయన 'ఆదేశాల పాలన' చేశారు. పార్టీని సంస్థాగతంగా నిర్మించుకొని బలోపేతం చేయాలన్న అంశం ఒక్కటే ఈ సమావేశంలో కొత్త నిర్ణయం. పార్టీ కమిటీల ఎంపిక బాధ్యతను హరీశ్ రావుకు అప్పగించారు.'

'ప్రసంగ కళ'లో ఆరితేరిన వ్యక్తి కెసిఆర్. తన 'కంఠం'తోనే ఆయన పదమూడేండ్ల పాటు ఉద్యమాన్ని, పదేండ్లపాటు ప్రభుత్వాన్ని నడిపారు. అధికారం కోల్పోయిన తర్వాత పార్లమెంటు ఎన్నికలలో, ఆ తర్వాత మరికొన్ని సందర్భాలలో సభల్లో మాట్లాడారు. అనంతరం ఆయన తన ఫార్మ్ హౌజ్‌కు పరిమితమయ్యారు. ఫిబ్రవరి 19న పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. దారిలో సికింద్రాబాద్ పాస్ పోర్టు ఆఫీసుకు వెళ్లి పాస్‌పోర్టు రెన్యూవల్ చేసుకున్నారు. తన మనవడు హిమాన్షు కోసం కెసిఆర్ త్వరలో అమెరికాకు పయనం కానున్నట్టు ఒక ప్రచారం ఊపందుకున్నది.

''మళ్ళీ అధికారం మాదే'' అనే నినాదం ఆకర్షణ కోల్పోయినా దాన్నే పట్టుకొని కెసిఆర్ వేళ్ళాడుతున్నారు. రేవంత్ ప్రభుత్వం పూర్తి కాలం కొనసాగదన్నది కెసిఆర్ ఊహ. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో 'ఉపఎన్నికలు' రానున్నట్టు కెసిఆర్ బలంగా నమ్ముతున్నారు. ఆ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ 'స్వీప్' చేస్తే రేవంత్ ప్రభుత్వంలో 'సంక్షోభం' సృష్టించవచ్చునన్నది ఆయన ప్రణాళిక. కెసిఆర్ ఫార్మ్ హౌజ్ నుంచి 'జన జీవన స్రవంతి' లోకి రావడం పార్టీ శ్రేణులకు మంచి 'కిక్కు' నిచ్చే అంశం. కెసిఆర్ చాలా రోజుల తర్వాత వెలుపలికి వస్తున్నప్పుడు ఆయన ఎటువంటి సందేశం ఇవ్వనున్నారంటూ ఆసక్తి కొనసాగింది. అదే సమయంలో, ఆయన తమ హయాంలో జరిగిన తప్పిదాలు,లోటు పాట్లు, ప్రజల నుంచి తాము ఎందుకు దూరమయ్యామో,ప్రజలు తమకు ఎందుకు దూరమయ్యారో కెసిఆర్ వివరణ ఇస్తారని కొందరు ఊహించినా అది జరగలేదు. ''మమ్మల్ని అధికారానికి దూరం చేసి ఏమి కోల్పోయారో ప్రజలకు ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. ప్రజల్ని మోసంచేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది'' అంటూ ఫార్మ్ హౌజ్‌లో తనను కలిసిన జిల్లాల పార్టీ నాయకులు, క్యాడర్ ఎదుట చేసిన చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ అధినేత ఉపసంహరించుకున్నట్టు కనిపించలేదు. అధికారం కోల్పోయిన నాటి నుంచి బిఆర్ఎస్ పార్టీలో నిస్తేజం అలుముకున్న మాట నిజం. పైగా పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. వాళ్ళతో మరి కొందరు ఎమ్మెల్యేలు కూడా 'ఫిరాయించే' సంకేతాలు అందగానే హుటాహుటిన బిఆర్ఎస్‌లోనే కొనసాగే విధంగా ఫార్మ్ హౌజ్‌లో ఒక 'కథ' నడిచినట్టు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన 10 మందిని మరలా తమవైపునకు ఆకర్షించేందుకు మాజీ మంత్రి హరీశ్ రావుకు కెసిఆర్ 'టాస్క్' ఇచ్చినట్టు తాజాగా మరో ప్రచారం నడుస్తోంది.

బిఆర్ఎస్‌లోకి మళ్ళీ వెళ్లినా వచ్చే ఎన్నికల్లో టికెట్టు ఇవ్వరని బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజకీయంగా దెబ్బతీయడానికిగాను ప్రస్తుతానికి తమ ఎపిసోడ్‌ను వాడుకొని తర్వాత 'కరివేపాకు' వలె తీసి పారవేయడంలో కెసిఆర్ దిట్ట అని వారు భావిస్తున్నట్టు తెలియవచ్చింది. పార్టీ ఫిరాయింపుల చట్టం కింద అనర్హత వేటు వేయాలంటూ బిఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడవలసి ఉన్నది. ఈ నేపథ్యంలో తాము రెంటికి చెడ్డ రేవడిలా మారకుండా ఉండడానికి గాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగడమే బెటర్ అని పార్టీ మారిన శాసనసభ్యుల అంతరంగమని తెలియవచ్చింది.

# భారతీయ వైజ్ఞానిక పరిశోధనాశాలల పితామహుడు శాంతి స్వరూప్ భట్నాగర్

కొందరు తమను తాము గుర్తించుకుంటారు. తాము నివసిస్తున్న సమాజ అవసరాల్ని గుర్తిస్తారు. తమ కర్తవ్యాన్ని తమకు తామే నిర్దేశించుకుంటారు. తాము నడుస్తూ సమాజాన్ని ముందుకు నడిపిస్తారు. బాధ్యతగల శాస్త్రవేత్తలు చేసిందీ, చేస్తున్నది ఇదే! ఈ కోవకు చెందిన భారతీయ శాస్త్రవేత్తల్లో శాంతి స్వరూప్ భట్నాగర్ (21 ఫిబ్రవరి 1894–1జనవరి1955)ముఖ్యులు.

ఈ రోజు మన దేశంలో ఉన్న ప్రధాన పరిశోధనా సంస్థలన్నింటికీ ఒకనాడు రూపకల్పన చేసింది ఆయనే. (FATHER OF RESEARCH LABORATO RIES). ఆయన గౌరవార్థం కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR) వారు ప్రతి ఏటా ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలకు 'శాంతి స్వరూప్ భట్నాగర్ ప్రైజ్' పేరిట అవార్డులిస్తున్నారు. ఈ అవార్డు శాస్త్ర వైజ్ఞానిక రంగాలలో ఎంతో గౌరవప్రదమైంది.

శాంతి స్వరూప్ భట్నాగర్ పాకిస్థాన్‌లోని షాపూర్‌లో పుట్టాడు. తల్లిగారి తండ్రి అంటే తాతగారైన ప్యారేలాల్ పోషణలో బులంద్ షహర్ : సికింద్రాబాద్ – ఉత్తరప్రదేశ్‌లో పెరిగాడు. ఆ తాతగారు ఆ రోజుల్లో రైల్వే ఇంజనీర్‌గా పనిచేసేవారు. శాంతి స్వరూప్ తల్లి పార్వతి; తండ్రి పరమేశ్వర్ సహాయ్. వంశపారంపర్యంగా వస్తున్న ఇంటిపేరు సహాయ్‌ని వదిలేసి – హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవ మతాలకు దూరంగా వెళ్ళి కాయస్తులలో చేరి, శాంతి స్వరూప్ భట్నాగర్‌గా మారాడు. చిన్నతనంలో శాంతి స్వరూప్‌లో వైజ్ఞానిక జిజ్ఞాసను పెంచింది ఆ తాతగారే. ఆయన శిక్షణలో శాంతికి సాహిత్య నాటక, సాంస్కృతిక, సామాజిక, వైజ్ఞానిక రంగాలలో మంచి అభిరుచి కలిగింది. శాంతి స్వరూప్ తన తండ్రి సహాధ్యాయి అయిన లాలా రఘునాథ్ సహాయ్ దృష్టిలో పడ్డాడు. ఆయన దయాల్ సింగ్ హైస్కూలుకు హెడ్మాస్టర్‌గా ఉండేవాడు. స్వయంగా వెళ్ళి, శాంతి స్వరూప్ తల్లితోనూ, తాతతోనూ మాట్లాడి శాంతి చదువుకు సంబంధించిన బరువు బాధ్యతల్ని తనకు అప్పగించవల్సిందిగా కోరాడు. తన మిత్రుడు పరమేశ్వర్ సహాయ్ ఆత్మశాంతి కోసమైనా తనకు ఆ బాధ్యత అప్పగించాలని ప్రాధేయపడ్డాడు. వారికి అంగీకరించక తప్పలేదు. ఆ విధంగా హెడ్మాస్టర్ లాలా రఘునాథ్, శాంతి స్వరూప్‌ను స్వంత బిడ్డలా చూసుకుని పెంచి పెద్ద చేశాడు. అయితే శాంతి, రఘునాథ్‌పై భారం వేయలేదు, ప్రభుత్వ విద్యార్థి వేతనం సంపాదించుకున్నాడు. అక్కడి సైన్స్ ఉపాధ్యాయుడు మౌల్వీ తాలిబ్ అలీ ఎబంద్ ప్రోత్సాహంతో అద్భుతాలు చేసి చూపాడు. ఫ్లాస్కులు, టెలిఫోన్‌లు, కాలింగ్ బెల్‌లు, స్టీమ్ ఇంజన్ల వంటి పరికరాలు తయారుచేస్తూ, ప్రదర్శిస్తూ ఉండేవాడు. ఆ విధంగా విద్యార్థులందరికీ ఆదర్శ ప్రాయుడయ్యాడు.



డాక్టర్ దేవరాజు మహారాజు

శాంతి స్వరూప్ భట్నాగర్ డిగ్రీ చదివాడు. కానీ, పరీక్ష తప్పాడు, మరోవైపు అప్పటికే పెద్దవాళ్ళు పెండ్లి చేశారు. డిగ్రీ పూర్తి కాలేదు. ఉద్యోగం లేదు. ఆ స్థితిలో ఆదుకునే వాళ్ళు లేరు. భారతదేశంలోని సగటు యువకులు చాలామంది అలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నవే. అలాంటి స్థితిలో ధైర్యంగా నిలబడి, ఒక గొప్ప శాస్త్రవేత్తగా ఎదగడమంటే – అతనిలోని పట్టుదల, కృషి, నిజాయితీ, నిబద్ధత ఏ పాటిదో అర్థం చేసుకోవాలి. వాటినుండే నేటి యువత స్ఫూర్తి పొందాలి. ఆ దశలో ప్రయివేట్‌గా ట్యూషన్లు చెప్పుకుంటూ శాంతి స్వరూప్ బిఎస్‌సి పాసయ్యాడు. ఆ తర్వాత ఫోర్‌మెన్ కాలేజీలో డిమాన్‌స్ట్రేటర్‌గా ఉద్యోగం సంపాదించాడు. అక్కడే మాస్టర్స్ డిగ్రీ ప్రయివేట్ అభ్యర్థిగా ప్రొఫెసర్ జి.యం.బినాడే దగ్గర ఎన్‌రోల్ అయ్యాడు. ''ద ఎఫెక్ట్ ఆఫ్ అబ్సార్బ్డ్ గ్లాస్ ఆన్ ద సర్ఫేస్ టెన్షన్ ఆఫ్ వాటర్' అనే అంశంపై డిజర్టేషన్ పూర్తిచేసి పోస్ట్ గాడ్యుయేట్ పట్టా సాధించాడు. శాంతి స్వరూప్, తన విద్యార్థులందరిలోకి తలమానికమైన వాడని ప్రొఫెసర్ బినాడే ఎంతో గొప్పగా చెప్పుకునేవాడు.

ఆ వెనువెంటనే దయాల్ సింగ్ స్కాలర్‌షిప్‌తోనూ, తన భార్య లాజవంతి నగలు అమ్మిన డబ్బుతోనూ 1919 లో భట్నాగర్ లండన్ బయలుదేరి వెళ్ళాడు. యూనివర్సిటీ కాలేజిలోని రామ్సే లాబొరేటరీలో డైరెక్టర్ డొన్నాన్ ఆధ్వర్యంలో సర్ఫేస్ టెన్షన్‌పై పరిశోధనలు సాగించాడు. 'ఇన్వెర్షన్స్ ఆఫ్ ఎమల్షన్స్' అనే విషయంపై 1921లో డి.ఎస్సి పట్టాపొందాడు. అదే సమయంలో సి.వి.రామన్, జె.సి.బోస్, పి.సి.రే మొదలైనవాళ్ళంతా అక్కడే లండన్‌లో ఉన్నారు. బనారస్ హిందూ యూనివర్సిటీ(BHL) వాళ్ళు వీళ్ళందరినీ సంప్రదించి, చివరకు శాంతి స్వరూప్ భట్నాగర్‌కు ఫిజికల్ కెమిస్ట్రీ అధ్యాపకునిగా స్వదేశం తిరిగి రమ్మని ఆహ్వానించారు. ఆ ఆహ్వానాన్ని స్వీకరించి భట్నాగర్ తిరిగి రావడమే కాదు, BHUలోని ప్రయోగశాలల్ని మరింతగా అభివృద్ధి చేశాడు. 1923లో బెనారస్ హిందూ యూనివర్సిటీ ప్రతినిధిగా లివర్‌పూల్‌లో జరిగిన బ్రిటీష్ అసోసియేషన్ సమావేశాలకు హాజరైన శాంతి స్వరూప్, అక్కడ 'నేచర్' పత్రికలో అచ్చయిన ప్రకటన చూశాడు. లాహోర్‌లోని కెమికల్ లాబొరెటరీస్‌కు డైరెక్టర్ పదవికోసం ఆ ప్రకటన ఇవ్వబడింది. దానికి ప్రొ.విల్స్‌డెన్‌తో పాటు భట్నాగర్ కూడా అప్లయ్ చేశాడు. ప్రొ.విల్స్ డెన్ కు ఆ పదవి దక్కాలని, భట్నాగర్ విరమణకు పెద్ద ఎత్తున ఒత్తిళ్ళు వచ్చాయి. భట్నాగర్ పోటీనుంచి తప్పుకోలేదు. చివరకు ప్రొ.విల్స్‌డెన్ ప్రయత్నాలు మానుకుని వెళ్ళిపోయాడు. దేశం బ్రిటీష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు బ్రిటీష్ ప్రొఫెసర్‌ను పంపించి, ఒక భారతీయ శాస్త్రవేత్త ఆత్మ స్థైర్యంతో నిలబడి డైరెక్టర్ పదవి సాధించడమన్నది మామూలు విషయం కాదు– భట్నాగర్ మామూలువాడు కాదన్నది రుజువైంది!

1942 సెప్టెంబర్‌లో భట్నాగర్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (CSIR) కు రూపకల్పన చేశాడు. త్వరితగతిన దేశం పారిశ్రామికంగా ఎంతో పురోగతి సాధించింది. ఒకవైపు టాటా స్టీల్ వారు సర్జికల్ స్టీల్ తయారు చేయసాగారు. మరోవైపు టెక్స్‌టైల్ మిషనరీ ఇండస్ట్రీ, ఇంకోవైపు షుగర్ ఇండస్ట్రీ శాఖలు శాఖలుగా పెరిగిపోయాయి. నేషనల్ ఫిజికల్, కెమికల్, మెటలర్జికల్, గ్లాస్, ఫ్యూయెల్, బిల్డింగ్ రోడ్, లెదర్, ఎలక్ట్రో కెమికల్, డ్రగ్ అండ్ ఫుడ్ టెక్నాలజీ మొదలైన వివిధ రంగాలకు చెందిన జాతీయ పరిశోధనా శాలలకు భట్నాగర్ రూపకల్పన చేసి, ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారతదేశానికి ఒక విశిష్టస్థానాన్ని కల్పించాడు. స్వాతంత్య్రం లభించకముందే దేశ అవసరాల్ని గుర్తించి, దేశం బ్రిటీష్ వారి పాలనలో ఉండగా ఇన్ని పరిశోధనాశాలలకు అనుమతి సంపాదించడమంటే, ఎంత క్లిష్టమైన పనో చెప్పడం కష్టం.

CSIRను నెలకొల్పడంలో భట్నాగర్‌కు జె.సి.ఘోష్, జి.యం. ముఖర్జీ, మేఘనాథ్ సాహా, యస్.కె.మిత్ర, నాజిర్ అహ్మద్ మొదలైన భారతీయ శాస్త్రవేత్తలంతా సహకరించారు. 1947లో దేశానికి స్వాతంత్య్రం వచ్చేవరకు సి.యస్.ఐ.ఆర్‌కు శాంతి స్వరూప్ భట్నాగర్ అధ్యక్షుడిగా ఉన్నాడు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దానికి అధ్యక్షుడయ్యాడు. భట్నాగర్ సెక్రటరీగా పనిచేశాడు. ఆ తరువాత సి.యస్.ఐ.ఆర్ నలభై శాఖలుగా విస్తరిల్లింది. ఆరువేల మంది శాస్త్రవేత్తలతో 13 వేల మంది సాంకేతిక నిపుణులతో, మరో ఆరువేల ఇతర ఉద్యోగులతో స్థిరపడి ఆ సంఖ్య పెరుగుతూ పోయింది. వందల కోట్ల నిధులతో అది ఒక పెద్ద సంస్థగా రూపుదిద్దుకుంది. ఆస్ట్రోఫిజిక్స్ నుండి ఆంటీబయాటిక్స్ దాకా – కంప్యూటర్స్ నుండి కెటలిస్ట్‌ల దాకా వివిధ రంగాలలో జరిగే పరిశోధనలకు CSIR ఆర్థిక సహాయం అందిస్తూ ఉంది.

భట్నాగర్ సమయ స్ఫూర్తి గురించి ఎంతోమంది ఎన్నో విషయాలు చెపుతుంటారు. ఒకసారి లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ బిల్డింగ్స్ తయారయ్యాయి. హడావుడిగా ప్రారంభోత్సవం ఏర్పాటు చేశారు. బిల్డింగ్‌లో ఎక్కడా ఏమీ లేవు. వెంటనే ఆయన మ్యూజియం వాళ్ళని అడిగి జంతువుల మోడల్స్ (STUFFED ANIMAL MODELS) తెప్పించి, వాటిని అందంగా భవనమంతా అమర్చమన్నాడు. అంతే. ఆ అమరిక కొత్త భవనానికి వింత శోభనిచ్చాయి. అది జంతు చర్మాలపై పరిశోధనలు చేసే సంస్థ గనక, ఆ అమరిక అందరికీ నచ్చింది. మరోసారి కర్రికుడి ఇనిస్టిట్యూట్ విషయంలో అలాగే జరిగింది. ఆ సంస్థ చుట్టు పక్కల ఏ పట్టణమూ లేదు. కనీసావసరాలూ లేవు. అంతటి మారుమూల పల్లెలో జాతీయ సంస్థ నెలకొల్పడమేమిటని కొందరు రాజకీయం చేద్దామనుకున్నారు. ప్రారంభోత్సవానికి ప్రధాని నెహ్రూ కూడా రాబోతున్న సందర్భం. భట్నాగర్ తెలివిగా పరిస్థితుల్ని తనకు అనువుగా మార్చుకున్నాడు. అధైర్య పడలేదు. ప్రధాని నెహ్రూ మదరాసులో విమానం దిగి కర్రికుడి వచ్చే దారిలో వంద టాక్సీలు ఏర్పాటు చేశాడు. వారు చేయాల్సింది ఏమీ లేదు. దినమంతా ఆ దారిలో అటు నుండి ఇటు, ఇటు నుండి అటు తిరుగుతూ ఉండాలి. అంతే! ఆ ఉపాయం బాగా పనిచేసింది. దారి పొడవునా కార్ల రాకపోకలు చూసిన నెహ్రూజీకి అదొక మారుమూల ప్రదేశమున్న ఆలోచనే రాలేదు. వంద టాక్సీ కార్లతో ఆ ప్రాంతమంతా పట్టణ ప్రాంతమన్న భ్రాంతిని కలిగించాడు – భట్నాగర్! క్రమక్రమంగా ఆ ప్రాంతం దానంతట అదే అభివృద్ధి అయ్యింది.

జటిలమైన సమస్యలకు సులువైన మార్గాలు అన్వేషించడంలో శాంతి స్వరూప్ భట్నాగర్‌ది అందెవేసిన చేయి. అవి రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులు. యుద్ధానికి కావల్సిన పరికరాల్ని 'గ్రూప్ సప్లయ్ కౌన్సిల్' అందిస్తూ ఉండేది. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాలు హెలికాప్టర్ నుంచి యుద్ధం జరిగే ప్రదేశాలలో జార విడిచేందుకు తగిన డబ్బాలు అవసరమయ్యాయి. రేకు డబ్బాలకు ప్రత్యామ్నాయంగా మరేవైనా ఉంటే బావుండునని తర్జన భర్జన పడుతున్న సమయంలో, ఆ సమస్యను శాంతి స్వరూప్ ముందుంచారు. పాలిమర్ కెమిస్ట్రీ మీద మంచి పట్టు ఉన్నవాడు కాబట్టి, తన ప్రయోగశాలలో ప్లాస్టిక్ డబ్బా (కంటెయినర్) తయారు చేశాడు. ఆ రోజుల్లో సి.యస్.ఐ.ఆర్ ప్రయోగశాల ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉండేది. భట్నాగర్ అక్కడి నార్త్ బ్లాక్ బిల్డింగ్ పైకివెళ్ళి, కొన్ని వందల మంది సమక్షంలో తన చేతితో – ఆ ప్లాస్టిక్ డబ్బాను బలంగా కిందికి విసిరేశాడు. డబ్బాగానీ, అందులోని నీరుగానీ చెక్కు చెదరలేదు. ప్లాస్టిక్ డబ్బాల వాడకం ఈనాడు మనకు వింత కాదు – కానీ, ఆనాడు ఆయన అలా యుద్ధంకోసం ప్లాస్టిక్‌ను వాడుకలోకి తేకపోతే – పౌర సమాజమంతా ఈరోజు ప్లాస్టిక్ మీద ఆధారపడి బతికేవారు కాదు. అటు యుద్ధభూమి నుండి ఇటు సామాన్య జన జీవితం వరకు పరిశోధనలు ఉపయోగకరంగా ఉండాలన్నది భట్నాగర్ అభిమతం!

ఒకవైపు అనారోగ్యం, మరోవైపు పని ఒత్తిడి. భట్నాగర్‌కు విశ్రాంతి దొరికేది కాదు. విధినిర్వహణలోనే ఆనందం పొందేవాడు. చివరకు ఒకసారి డార్జిలింగ్‌లోని హిమాలయన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మౌంటనీరింగ్ సంస్థను సందర్శించడానికి వెళ్ళి, అక్కడే గుండెపోటుతో మరణించాడు. ఆ రోజు 1 జనవరి 1955.



త్రిపురనేని రామస్వామి జాతీయ పురస్కార తొలి గ్రహీత

# తల్లిపాలలాంటి స్వచ్ఛమైనది మాతృభాష

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బహుభాషాతనాన్ని, భాష సాంస్కృతిక భిన్నత్వాన్ని గుర్తించేందుకు, అవగాహన పొందేందుకు ఈ రోజును జరుపుకుంటారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది.

**మాతృభాష మృతభాష కావద్దు :** మాతృభాషలో చదువు చెప్పడం సహజమైనది. ప్రాథమిక విద్య వరకు అయినా.. మాతృభాషలో పాఠాలు చెప్పాలి. యాస, భాషను కాపాడుకునేందుకు అందరూ కృషి చేయాలి. ప్రభుత్వ పరిపాలన కూడా మాతృభాషలోనే జరిగితే ప్రజాస్వామ్యానికి బలం చేకూరుతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం వాళ్ల భాషలోనే చదువు చెప్తారు. మన దగ్గర సర్కారీ ఆఫీసుల్లో మాతృభాషలోనే కార్యకలాపాలు జరగాల్సిన అవసరముంది. మాతృ భాషను మృతభాషగా కాకుండా అమృత భాషగా చూడాలి.

**అంతరించి పోతున్న మాతృభాష :** ఒక తరంలో నూటికి 33మంది మాతృభాషను నేర్చుకోనట్లయితే ఆ భాష తర్వాతి తరాల్లో చచ్చిపోతుంది.

ప్రపంచవ్యాప్తంగా దాదాపు 6000 భాషలు ఉంటే రానున్న కొద్ది సంవత్సరాలలో అందులో సగం అనగా 3000లకు పైగా అంతరించ బోతున్నాయి అని ఐక్యరాజ్య సమితి విస్తృత అధ్యయనం చేసి తేల్చింది. యూనిసెఫ్, యునెస్కో, ఇతర ప్రపంచ స్థాయి సంస్థలు మాతృభాషపై తమ పరిశోధనా ఫలితాలను తెలియజేసి, మాతృభాష పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలను గూర్చి అన్ని దేశాలను కోరినప్పటికీ పరభాషా మోజులో పడి మాతృభాషను చిన్న చూపు చూడడంతో అవి అంతరించే దుస్థితి దాపురించింది. మాతృ భాష అనేది ఆది మానవుల జన్యువుల్లోనే రూపుదిద్దుకుంటుంది. మనము తెలియని విషయాలన్నిటినీ కూడా మాతృభాషలోనే నేర్చుకుంటామని భాషా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రష్యా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ లాంటి దేశాలలో మాతృభాషలోనే ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విద్యాభ్యాసం ఉన్నందువలన అక్కడ శాస్త్ర సాంకేతిక పరిశోధనలు అభివృద్ధి చెందాయి. ధనిక దేశాలు మాతృభాష ప్రాధాన్యతను గుర్తించి వారి విద్యా విధానాలు మార్చుకుంటున్నాయి. విలువైన విజ్ఞానము మాతృభాష ద్వారానే అందుతుంది.

**వ్యక్తికి గుర్తింపు వచ్చేది మాతృభాష వలననే :** ఒక వ్యక్తికి, సమాజానికి గుర్తింపు వచ్చేది మాతృభాష మరియు సంస్కృతి వలననే. ఇవి రెండు లేనప్పుడు మనుషులు విలువలు కోల్పోతారు. వ్యక్తిత్వాన్ని కోల్పోతారు ప్రాచీన విజ్ఞానాన్ని శాశ్వతంగా దూరం చేసుకుంటారు. ప్రతి సంవత్సరము మాతృ భాషను వదిలి పరభాష చదువుతున్న విద్యార్థుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తద్వారా కొద్ది సంవత్సరాల్లోనే మాతృభాషలు అంతరించిపోయే ప్రమాదం పొంచిఉంది. ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అధికశాతం ఆంగ్ల మాధ్యమంలోనే బోధించబడుతోంది.

**నూతన విద్యా విధానంలో..** ప్రాథమిక విద్యా స్థాయిలోనే మాతృభాష అస్తిత్వానికి భంగం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారతీయ భాషలకు, మాతృభాషకు



తాజా విద్యావిధానం ప్రాధాన్యం కల్పించింది. ప్రాథమిక విద్య వరకు మాతృభాషలోనే బోధించాలని నిబంధన విధించింది. కుదిరితే 8వ తరగతి వరకు, ఆపై తరగతులలో కూడా 'అమ్మభాష'లోనే చదువు నేర్పాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. బోధనలో ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ ఏ ఇతర భాషను బలవంతంగా అమలు చేయడం కాని, ఇతర భాషలను వ్యతిరేకించడం కాని ఉండదని ఈ విద్యావిధానం స్పష్టం చేస్తోంది. 'మాతృభాషలో విద్యాబోధన కారణంగానే జపాన్, దక్షిణ కొరియా లాంటి దేశాలు శాస్త్రరంగంలో దూసుకుపోతున్నాయి. మనదేశంలో మాతృభాషలో విద్యాభ్యాసం చేయకపోవడం వల్లనే సైన్స్ పరిశోధనలలో వెనుకబడి ఉన్నాం. వివిధ దేశాల విద్యా విధానాల సమగ్ర అధ్యయనం తరువాతే ఇక్కడ కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే విద్యాబోధన ఉండాలని సూచించాం. పదవ తరగతి వరకు 'అమ్మభాష'లో చదివితే ఇంకా మంచిది. ఈ తరువాత ఆంగ్లం తదితర భాషలను సులువుగా నేర్చుకోగలుగుతారు' అని డాక్టర్ కస్తూరి రంగన్ అభిప్రాయపడ్డారు. ఉన్నత విద్యవరకు సంస్కృతాన్ని ఐచ్ఛిక అంశంగా బోధిస్తారు. అన్ని రాష్ట్రాలు మాతృ భాషకు ప్రాధాన్యత ఇచ్చి మాతృ భాషాభివృద్ధి, పునర్వైభవానికి దోహదం చేస్తాయని ఆశిద్దాం.

(ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా)



పిన్నింటి బాలాజీరావు,
9866776286

# ద్వేషంతో ప్రగతి సాధించలేరు



## కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ :** ప్రభుత్వం ప్రధాన సమస్యలను వదిలేసి పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తోందని లోక్‌సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ద్వేషంలో కూరుకుపోయిన దేశం అభివృద్ధిని సాధించలేదని, ప్రజలు ద్వేషాన్ని అంగీకరించవద్దని, భారత దేశం ఎల్లపుడూ శాంతిని కోరుకునే దేశమని అన్నారు. రాహుల్ తన పార్లమెంట్ నియోజకవర్గమైన రాయ్‌బరేలిలో రెండు రోజుల పర్యటన ప్రారంభిస్తూ బచ్రావన్, జగత్‌పూర్‌లోని కార్యకర్తలు, యువతతో సంభాషించారు. ఈ సందర్భంగా 1857 సిపాయి తిరుగుబాటు హీరో అయిన రాణా బెని మాధవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఒక సామాజిక కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ మీడియాపై విమర్శనాస్త్రాలు సంధించారు. 'వారు మన మిత్రులు. కానీ వాస్తవంలో వారు మోదీ, అంబానీ, అదానీలకు మిత్రులు. వారు సామాన్య ప్రజల గురించి మాట్లాడరు. రైతులు, శ్రామికులు, ద్రవ్యోల్బణంకు సంబంధించిన వార్తలను మీరు టీవీలలో చూశారా? వారు అంబానీల, అదానీల వివాహోత్సవాలను, నృత్య కార్యక్రమాలు, కోట్ల రూపాయల విలువైన వాచీలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రసారం చేస్తారు. ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడం వారి బాధ్యత. ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే దానికి బాధ్యులను చేయాలి. కానీ మీడియా వారి పని వారు సక్రమంగా చేయడం లేదు' అని రాహుల్ విమర్శలు గుప్పించారు. సిపాయిల తిరుగుబాటులో రాణా బెని మాధవ్ సింగ్, బీరా పాసి వంటి యోధుల త్యాగాలను రాహుల్ గాంధీ కొనియాడారు. గొప్ప వ్యక్తులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, రాజ్యాంగంకోసం పోరాడారని, రాజ్యాంగం లేకపోతే నేడు పేదలు, శ్రామికులు, రైతులకు తమ హక్కుల గురించి మాట్లాడే అవకాశం ఉండేది కాదన్నారు. 'రాజ్యంగం భారత ప్రజల వాక్కు. గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి గొప్ప వ్యక్తులు రాజ్యాంగాన్ని మనకు అందించారు. వారు స్వాతంత్ర్యంకోసం బ్రిటిష్ వారితో పోరాడి జైళ్లకు వెళ్లారు. అంతకుముందు రాణా బెని మాధవ్ సింగ్, బీరా పాసివంటి వ్యక్తులు పోరాటాలు చేశారు. వారంతా స్వాతంత్ర్యం, రాజ్యాంగం కోసం పోరాడారు. రాజ్యాంగాన్ని రక్షించడం రాజకీయ పార్టీల విధి. అలాగే మీడియా కూడా. కానీ నేడు మీడియా రాజ్యాంగాన్ని రక్షించాల్సిన విధిని సరిగా నిర్వర్తించడంలేదు. అందుకే వారిని ప్రస్తావించాను' అని రాహుల్ తెలిపారు. దేశం అమ్ముడుపోతోందని రాహుల్ తీవ్రంగా ధ్వజమెత్తారు. 'దేశంలోని విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, మౌలిక సదుపాయాలు, బొగ్గు, రైల్వేలు, అన్నీ అమ్ముడు పోతున్నాయి. దీనిపై కాంగ్రెస్ యుద్ధం చేస్తోంది. నేను వీధుల్లో పోరాటం చేస్తున్నాను. కానీ మీడియా మాకు సహకరించడం లేదు. అయినా మేము పోరాటం చేస్తాం, గెలిచి చూపిస్తాం' అని రాహుల్ విశ్వాసం వ్యక్తంచేశారు. ఒకవైపు ద్రవ్యోల్బణం పెరిగిపోతున్నా బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులను ఉద్ధరించడానికే ప్రయత్నిస్తున్నదన్నారు. తన 'భారత్ జోడో' యాత్రపై స్పందిస్తూ ద్వేషంలో మునిగిపోయిన దేశం ఎన్నటికీ అభివృద్ధిని సాధించలేదన్నారు. అందుకే తాను కన్యాకుమారినుంచి కశ్మీర్ వరకు, సముద్రంనుంచి పర్వతాలవరకు భారత్ జోడో యాత్ర చేపట్టానన్నారు. 4వేల కిలోమీటర్ల తన భారత్ జోడో యాత్రలో భారత దేశం సామరస్యం, ప్రేమతో కూడుకున్నదని, ద్వేషంతో కాదని చెప్పాలని ప్రయత్నిస్తున్నానన్నారు. దేశాన్ని విభజించాలనుకునే శక్తుల ప్రయత్నాలను అడ్డుకోవాలని, మతం, భాష, వర్గ భేదాలను విడనాడాలని, భారత్ ప్రేమమయ దేశమని, దానిని అలానే కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

అంతకుముందు రాహుల్ గాంధీ చురువ సరిహద్దువద్దనున్న హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం బచ్రావన్ గ్రామానికి చేరుకుని అక్కడి కార్యకర్తలతో సమావేశమై బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడంలో కృషి చేయాలన్నారు. కాగా రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా తమను గృహ నిర్బంధంలో ఉంచారని కొందరు బిజెపి కార్యకర్తలు ఆరోపించారు. బిజెపి మండలాధ్యక్షుడు ప్రవేశ్ వర్మ మాట్లాడుతూ తనతోపాటు 25మంది కార్యకర్తలను గృహ నిర్బంధంలో ఉంచారని, ఇదేనా నియోజకవర్గ ఎంపి బాధ్యత అని విమర్శించారు. కాగా గృహ నిర్బంధాన్ని పోలీసులు నిర్ధారించలేదు.

**'రాజ్యాంగ నిర్మాణంలో దళితుల కృషి ఎనలేనిది'**

రాజ్యాంగ నిర్మాణంలో దళితుల కృషి ఎనలేనిదని, వారి భావాలకు ప్రతీకే రాజ్యాంగమని రాహుల్ గాంధీ ప్రశంసించారు. అయితే ప్రస్తుతం దళితులు ఎక్కడికి వెళ్లినా వ్యవస్థ వారిని అణగదొక్కుతోంది అని రాహుల్ గాంధీ అన్నారు. కార్పొరేట్ రంగంలో దళితుల ప్రాతినిధ్యం కూడా తక్కువగా ఉందన్నారు. బిజెపితో ఎన్నికల యుద్ధంలో మాయావతి సారధ్యంలోని బహుజన సమాజ్‌వాది పార్టీ కాంగ్రెస్‌తో చేతులు కలపకపోవడం విచారకరమన్నారు. అంబానీ, అదానీలు ఉద్యోగావకాశాలు కల్పించడం లేదని, చిన్న చిన్న వ్యాపార సంస్థలే ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. బర్గద్ చౌరాహ సమీపంలోని 'మూల్ భారతి' హాస్టల్‌లోని ఎస్‌సి విద్యార్థులతో రాహుల్ గాంధీ ముచ్చటించారు. అమేథి కాంగ్రెస్ ఎంపి కిషోరి లాల్ శర్మ, ఇతర పార్టీ నాయకులను కలుసుకున్నారు. దేశ జనాభాలో దళితులు 15 శాతం ఉన్నారని, దేశంలోని 'బిగ్ 500' పారిశ్రామిక వేత్తలలో ఎంతమంది దళిత పారిశ్రామిక వేత్తలు ఉన్నారని ఈ సందర్భంగా రాహుల్ ప్రశ్నించారు. దీనికి సమాధానంతో ఒక యువకుడు ఎవరూ లేరని సమాధానమివ్వగా, ఎందుకని రాహుల్ తిరిగి ప్రశ్నించారు. తమకు తగినన్ని సౌకర్యాలు లేని కారణంగానే అని యువత సమాధానమిచ్చారు. దీనికి రాహుల్ గాంధీ అంగీకరించక అంబేద్కర్ ఎలాంటి సౌకర్యాలు లేకుండానే దేశ రాజకీయాలలో సంచలనం సృష్టించారన్నారు. 'సమాజం మొత్తం మీకు వ్యతిరేకంగా ఉంది. మీరు ఎదగకుండా అడ్డుపడుతున్నది. వ్యవస్థ ప్రతరోజు మీపై దాడులు చేస్తూనే ఉంది. అయితే అది ఎలా దాడి చేస్తున్నదన్న విషయం మీరు గ్రహించలేకపోతున్నారు' అని రాహుల్ అన్నారు. 'రాజ్యాంగంలోని భావజాలం మీది. ఒకప్పుడు దళితులు అనే వారు లేరని స్పష్టంగా చెప్పగలను. మీరు రాజ్యాంగంలోని హక్కులను పొందలేకపోతున్నారు. ఇది మీ రాజ్యాంగం. అయినా మీరు వ్యవస్థ చేతిలో నలిగిపోయారు' అని రాహుల్ అన్నారు. రాహుల్ రాజ్యాంగం ప్రతిని చూపుతూ ఇది మూడువేల యేళ్ల నాటిదని, బుద్ధుడు, తదితర గొప్ప వ్యక్తులను ఇందులో మిళితం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించేటపుడు దళిత సమాజంనుంచే రాజ్యాంగ ఆలోచనలు పుట్టుకొచ్చాయన్నారు. తమకు ఉపాధి అవకాశాలు కొరవడ్డాయన్న ఒక యువకుడి మాటకు సమాధానమిస్తూ ప్రభుత్వం గిరిజన, వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలను మూసివేసిందన్నారు. ప్రైవేటైజేషన్‌వైపు ప్రభుత్వం మొగ్గు చూపుతోందన్నారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువత కాంగ్రెస్‌నుంచి ఏమి ఆశించవచ్చన్న ప్రశ్నకు జవాబిస్తూ ప్రభుత్వ రంగంలో కనీస ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆర్థిక అసమానతలపై స్పందిస్తూ అదానీ కోటి రూపాయల రుణాన్ని తేలికగా పొందగలరని, చెల్లించలేకపోతే దానిని రద్దు చేస్తారన్నారు. అదే ఒక సామాన్యుడు రుణాన్ని చెల్లించకపోతే అతనిని వెంటబడి తరుముతారన్నారు. బ్యాంకులు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాన్నారు. జిఎస్‌టిని సంస్కరించాలన్నారు. భారత రాజకీయాలలో కాన్షీరామ్ పాత్రపై మాట్లాడుతూ కాన్షీరామ్ పునాది వేస్తే, మాయావతి దానిని ఆసరా చేసుకుని ఎదిగారన్నారు. ప్రస్తుత పరిణామాలలో సమాజ్‌వాది పార్టీ కాంగ్రెస్‌తో చేతులు కలిపితే బిజెపి అధికారంలోకి వచ్చి ఉండేది కాదన్నారు. రాహుల్ గాంధీ రెండు రోజులపాటు తన నియోజకవర్గంలో పర్యటించనున్నారు.

# పనామాలోని భారత వలసప్రజలు సురక్షితం



**పనామా:** అమెరికాలో ఎలాంటి అధికారిక పత్రాలూ లేకుండా నివసిస్తున్న వలస ప్రజలను ఏరివేస్తున్న ట్రంప్ ప్రభుత్వం వారిని పొరుగుదేశాలకు పంపిస్తున్నది. ఇందులో భాగంగా పనామాదేశానికి చేరుకున్న వివిధ దేశాలకు చెందిన 299 మందిలో భారతీయులు కూడా ఉన్నారు. పనామాలోని ఒక హోటల్‌లో భారతీయులందరూ సురక్షితంగా ఉన్నారనీ, వారికి అన్ని సదుపాయాలు సమకూర్చామనీ పనామా ప్రభుత్వం భారత దౌత్యకార్యాలయానికి గురువారంనాడు తెలియజేసింది. పనామా, కోస్టారికా, నికరాగువా దేశాలకు సంబంధించిన భారత దౌత్యకార్యాలయం ఎక్స్ వేదికగా గురువారంనాడు ఈ సమాచారాన్ని షేర్ చేసింది. ఐతే ఎంతమంది భారతీయులు పనామా హోటల్‌లో బసచేసి ఉన్నారన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ విధంగా అమెరికా నుండి పొరుగుదేశాలకు తరలించిన అక్రమ వలస ప్రజలను తాత్కాలికంగా పోషించే భారాన్ని కూడా అమెరికాయే తీసుకుంది. వారి ఖర్చులన్నీ అమెరికా ప్రభుత్వమే భరిస్తోంది. మొత్తం మూడు విమానాలలో అమెరికా నుండి 299 మంది అక్రమ వలస ప్రజలు గతవారంలో పనామాకు చేరుకున్నారు. అమెరికా ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని పనామా అధ్యక్షుడు జోస్ రాల్ ములినో అంగీకరించిన తర్వాత వీరంతా పనామా చేరుకున్నారు. ఐతే కేవలం తాత్కాలిక ప్రాతిపదికపై మాత్రమే వీరంతా పనామాలో ఉంటారు. తర్వాత వీరిని పనామా నుండి వారి వారి దేశాలకు తరలిస్తారు. కానీ ఈ విధంగా పనామాకు వచ్చిన 299 మంది వలస ప్రజల్లో కేవలం 171 మంది మాత్రమే తిరిగి తమ తమ దేశాలకు వెళ్ళేందుకు అంగీకరించారనీ, మిగిలినవారు స్వదేశాలకు వెళ్లేందుకు ఇష్టపడటంలేదనీ పనామా ప్రభుత్వం ప్రకటించింది. కాగా పనామా నుండి స్వదేశాలకు వెళ్ళడానికి ఇష్టపడనివారిని పనామాలోని డారియన్ రాష్ట్రంలో ఉన్న శిబిరానికి తరలిస్తారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన లక్షలాదిమంది వలస ప్రజలను బయటకు పంపించేందుకు ట్రంప్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే 332 మంది భారతీయులను కూడా ఈ పథకంలో భాగంగా అమృత్‌సర్‌కు ప్రత్యేక విమానంలో పంపేసింది.

**మరొకర్ని గెలిపించే యత్నం..**
**భారత్‌కు ఫండ్‌పై ట్రంప్ విమర్శ**

భారత్‌లో ఓటింగ్ పెంచడంకోసం యుఎస్‌ఎయిడ్ కింద 21 మిలియన్ డాలర్లు జో బైడెన్ ప్రభుత్వం సమకూర్చడంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి విమర్శలు చేశారు. అంత అవసరం ఏముందని ప్రశ్నించారు. మియామిలో గురువారంనాడు జరిగిన ఎఫ్ఐఐ ప్రయారిటీ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ, భారత్ భారీ మొత్తంలో టారిఫ్‌లు వసూలు చేస్తోందనీ వారికి నిధులు ఇవ్వాల్సిన అవసరం లేదని పునరుద్ఘాటించారు. ''మనం వారికి ఇవ్వాల్సిన అవసరం ఏమిటి? ఓ...! బహుశా మరొకర్ని ఎవరినైనా గెలిపించేందుకు బైడెన్ యంత్రాంగం ఈ నిధులు కేటాయించి ఉండొచ్చు, మనం ఈ విషయం భారత ప్రభుత్వానికి చెప్పాలి, ఎందుకంటే మనం చేసే రష్యా కూడా చేస్తుం ది, ఇదొక పెద్ద ఒప్పందం, బంగ్లాదేశ్‌కు కూడా మనం 29 మిలియన్ డాలర్లు ఇస్తూ వచ్చాం, వారికి ఇక ఇవ్వాల్సిన అవసరం లేదు'' అన్నారు. ఈనెల 16వ తేదీన ఎలాన్‌మస్క్ నాయకత్వంలో ఉన్న ట్రం ప్ ప్రభుత్వంలోని ప్రత్యేక మంత్రిత్వశాఖ ''డాడ్జ్'' పొదుపు చర్యల్లో భాగంగా యుఎస్‌ఎయిడ్‌ను నిలిపివేసింది. ఈ ఉత్తర్వులపై ట్రంప్ ఈనెల 18న సంతకాలు చేశారు.

**భారత్‌లో టెస్లా కర్మాగారం పెడితే..**
**అది అమెరికాకు అన్యాయమే**

ఒకవేళ ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ గనుక భారత్ విధించే సుంకాలను తప్పించుకోవడానికి ఆ దేశంలోనే ఒక కర్మాగారాన్ని తెరిస్తే అది అమెరికాకు అన్యాయం చేసినట్టే అవుతుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. ఒక ఉదాహరణగా చెప్పాలంటే భారతదేశంలో ఎలాన్‌మస్క్ ఒక్క కారును కూడా విక్రయించడం అసాధ్యమని ఆయన తేల్చిచెప్పారు. పలు దేశాలతో వాణిజ్యం చేస్తున్న అమెరికా తన సుంకాలను వాటిని అనుగుణంగానే సమానంగా పెంచాలన్న కొత్త విధానం అమలు చేస్తున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈనెల 13న మోదీ అమెరికా పర్యటన సందర్భంగా వైట్‌హౌస్‌లో సమావేశానికి కొద్ది సమయం ముందుగానే ట్రంప్ కొత్త సుంకాల అమలు విధానం గురించి ఒక ప్రకటన చేశారు. భారత్ ఎంత టారిఫ్‌లు విధిస్తేతాము కూడా అంతేస్థాయిలో టారిఫ్‌లు వసూలు చేస్తామని ప్రకటించి భారత్‌కు ఎలాంటి మినహాయింపు లేదని స్పష్టం చేశారు. ఫాక్స్‌న్యూస్ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, మోదీతో టారిఫ్‌ల గురించి తాను చర్చించానన్నారు. ''నేను మోదీకి చెప్పాను, మీరు ఏం చేస్తే మేం అదే చేస్తాం, ఇదే సమన్యాయం'' అని చెప్పానన్నారు. ఒకవేళ భారత్ 36 శాతం టారిఫ్‌లు విధిస్తే...అని ఇంటర్వ్యూలో ప్రశ్నించగా, అది చాలా చాలా ఎక్కువ అన్నారు. ఆటో దిగుమతులపై నూటికి నూరుశాతం సుంకాలు విధిస్తామని మస్క్ కూడా ఆ ఇంటర్వ్యూలో చెప్పారు. ''మీరు ఏం చేస్తే మేం అదే చేస్తాం, మీరు ఎంత సుంకం వేస్తే మేం అంతే సుంకం వేస్తాం'' అని ట్రంప్ కూడా అన్నారు. వైట్‌హౌస్ చర్చల్లో మోదీ ఏదో చెప్పబోతుండగా, ట్రంప్ అడ్డంపడి, ''లేదు లేదు, ప్రతిదేశంతోనూ మేం ఒకేవిధా నం అనుసరిస్తున్నాం'' అని చెప్పానన్నారు. ఇంటర్వ్యూలో పక్కనే కూర్చున్న ఎలాన్ మస్క్ కూడా ''అదే న్యాయబద్ధంగా కనిపిస్తోంది'' అని సమర్థించారు.

# మైనారిటీలపై దాడులు జరుగలేదు

## బిజిబి చీఫ్ మొహమ్మద్ అష్రఫజ్జమాన్ సిద్ధిఖీ వెల్లడి



**న్యూఢిల్లీ :** షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తరువాత బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు జరిగాయన్న వార్తను బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్(బిజిబి) చీఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ అష్రఫజ్జమాన్ సిద్ధిఖి తెలిపారు. ఇందుకు సంబంధించిన వార్తలను అతిశయోక్తులుగా కొట్టివేశారు. బిఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌదరితో జరిగిన సమావేశంలో పలు ఇతర అంశాలను చర్చించామని సిద్ధికి వెల్లడించారు. ఇరు దేశాల సరిహద్దు దళాల ఉన్నతాధికారులు పలు సమస్యలపై సమావేశమైన విషయం తెలిసిందే. చర్చల అనంతరం సిద్ధికి భారత దళాల అధికారి చౌదరితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ తమ భద్రతా దళాలు మైనారిటీల రక్షణకోసం పలు చర్యలు తీసుకున్నారని, ముఖ్యంగా అంతర్జాతీయ సరిహద్దు వద్ద తమ సిబ్బంది మైనారిటీలు ఏర్పాటు చేసుకున్న దుర్గా పూజ మండపాల వద్ద రక్షణ ఏర్పాట్లు చేసిన విషయాన్ని తెలిపారు. గత యేడాది ఆగస్టులో బంగ్లాదేశ్‌లో అధికారం చేతులు మారిన తరువాత ఇరు దేశాల సరిహద్దు భద్రత అధికారుల మధ్య జరిగిన తొలి సమావేశమిది. అంతర్జాతీయ సరిహద్దు వద్ద భారత్ దళాలు కంచె ఏర్పాటుపై డైరెక్టర్ జనరల్ స్థాయి సమావేశాల్లో పలుమార్లు అభ్యంతరాన్ని తెలిపిన విషయాన్ని సిద్ధిఖి ప్రస్తావిస్తూ కంచె ఏర్పాటులు ఇరు దేశాల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని కోరినట్టు చెప్పారు. ఇటీవల మైనారిటీలపై దాడుల వార్తలను ఆయన ఖండిస్తూ అటువంటి దాడులేవీ జరుగలేదని, ఆ వార్తలన్నీ అతిగా ప్రచారం చేసినవేనన్నారు. 'ఇటీవల హిందువుల పండుగ అయిన దుర్గా పూజను ఎంతో ఘనంగా, శాంతియుతంగా నిర్వహించుకోవడమే ఇందుకు ఉదాహరణ. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం బంగ్లాదేశ్ భద్రతా సిబ్బంది తీసుకున్న చర్యలతో హిందువులు తమ పండుగను ప్రశాంతంగా జరుపుకున్నారు. పలుమార్లు అభ్యర్థనల మేరకు, కొన్నిసార్లు ఎటువంటి ప్రమాద హెచ్చరికలు లేకున్నా భద్రత కల్పించాము' అని సిద్ధికి తెలిపారు. మైనారిటీలపై దాడుల వార్తలు రాజకీయ నాయకులు వ్యాఖ్యలు చేసేందుకు ప్రేరేపిస్తున్నాయన్నారు. గత యేడాది ఆగస్టులో ఇటువంటి వాతారణమే ఏర్పడిందని, అయితే ప్రస్తుతం అంతా సాధారణ స్థితి నెలకొందన్నారు. సమావేశం అజెండాలో ఏమైనా మార్పులు ఉన్నా యా అన్న ప్రశ్నకు సిద్ధికి సమాధానమిస్తూ సూ లంగా ప్రధాన అంశాలలో ఎలాంటి మార్పులు లేవని, కొన్ని అంశాలలో చిన్నచిన్న మార్పులు మినహా అంజెండా ప్రకారం సమావేశం జరిగిందన్నారు. మూడు రోజులపాటు బిఎస్‌ఎఫ్ ప్రధాన కార్యాలయంలో సాగిన సమావేశాలు గురువారం ముగిశాయని, అంతర్జాతీయ సరిహద్దు వద్ద నిర్మాణాలు అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయన్నారు. ఇందుకు సంబంధించిన పలు అంశాలపై అవగాహనకు వచ్చామన్నారు. జీరో లైన్ సరిహద్దువద్ద 150 గజాల ప్రాంతాన్ని 'నో మ్యాన్ లాండ్'గా గుర్తించామని, ఈ ప్రాంతంలో ఇరు దేశాలు ఎటువంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదని, భద్రతకు సంబంధించి ఏదైనా నిర్మాణం చేపట్టదలిస్తే రెండో దేశం అనుమతితోనే సాగాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ 150 గజాల ప్రాంతంలో నిర్మాణాల విషయంలోనే సమాచార లోపం తలెత్తిందని, 150 గజాల ఆవల ఎంత పొడవైన, ఎత ఎత్తైన, ఎంత బలమైన నిర్మాణం చేపట్టినా అభ్యంతరం లేదన్నారు. కాగా ఇరు దేశాల మధ్య పూర్తి అవగాహన కలుగకపోవడం పట్ల బంగ్లాదేశ్ బృందం అసహనం వ్యక్తం చేస్తూ చర్చలు మరింత మెరుగ్గా జరగాల్సి ఉందన్న అభిప్రాయం వ్యక్తంచేసింది. సమీప భవిష్యత్తులో ఈ సమస్యను పరిష్కరించుకుంటామని ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌నుంచి భారత్‌లోకి చొరబాట్ల అంశంపై బిఎస్ఎఫ్ హెడ్ చౌదరి మాట్లాడుతూ ప్రస్తుతం చొరబాట్లు చాలావరకు తగ్గాయన్నారు. 'బిజిబి సహకారంతో సరిహద్దు చొరబాట్లు బాగా తగ్గాయి. బంగ్లాదేశ్‌లో సంక్షోభం సమయంలో బిఎస్‌ఎఫ్, బిజిబి పరస్పరం సహకరించుకుంటూ సరిహద్దు వద్ద శాంతి, ప్రశాంత వాతావరణ స్థాపనకు కృషి చేశాం' అన్నారు. 'సరిహద్దు వద్ద నిర్మాణాల విషయంలో కొన్నిసార్లు అభిప్రాయ భేదాలు ఏర్పడిన మాట వాస్తవమే. సమాచార లోపం వల్లనే ఇది జరిగింది. ఇరు పక్షాలు ఒకరికొకరు సమాచారం ఇవ్వకపోవడంతో భేదాలు పొడచూపాయి. ఈ సమస్యను పరస్పర సహకారంతో పరిష్కరించుకుంటాం' అని సిద్ధిఖి తెలిపారు. 1975లో చేసుకున్న ఇండియా–బంగ్లాదేశ్ సరిహద్దు ఒప్పందంపై ఎలాంటి చర్చ జరగలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇరు దేశాల సరిహద్దు దళాలు బిఎస్‌ఎఫ్, బిజిబి డైరెక్టర్ జనరల్స్ స్థా యిలో రెండేళ్లకోసారి జరిగే 55వ సమావేశమిది. బంగ్లాదేశ్‌తో ఉన్న 4,096 కిలోమీటర్ల సరిహద్దు ను బిఎస్‌ఎఫ్ కావలి కాస్తుంది. చివరిసారిగా ఇరు దేశాల మధ్య గత యేడాది మార్చిలో ఢాకాలో జరిగింది.

# కేంద్రం చేతిలోకి ఉన్నత విద్య

## యుజిసి ముసాయిదా నిబంధనలపై కేరళ సిఎం విజయన్ ధ్వజం



**తిరువనంతపురం :** యుజిసి ముసాయిదా 2025 నిబంధనలు ఉన్నత విద్యలో రాష్ట్రాల పాత్ర లేకుండా చేస్తున్నాయని, వాస్తవంగా వాటిని పక్కనబెట్టాయని కేరళ సిఎం పినరయి విజయన్ ధ్వజమెత్తారు. కొత్త ముసాయిదా నిబంధనల ప్రకారం రాష్ట్రాలు ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాల్లో వైస్ చాన్సలర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంలో రాష్ట్రాలకు ఎటువంటి పాత్ర లేకుండా పోయిందని, ఇది అప్రజాస్వామికం, ఇది రాష్ట్రాల హక్కులను మితిమీరడం అని విజయన్ అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మంత్రులు పాల్గొన్న జాతీయ స్థాయి సమావేశంలో విజయన్ యుజిసి ముసాయిదా నిబంధనలు–2025పై ప్రసంగిస్తూ వైస్‌చాన్సలర్లను నియమించే అధికారం కేంద్రం నియమిత గవర్నర్లకు అప్పగించడంవల్ల విసిల నియామకంలో రాజకీయ ఉద్దేశాలు ప్రభావం చేసే అవకాశం ఉందని, ఇది ఉన్నత విద్యకు ప్రమాదకరమని అన్నారు. గవర్నర్ మితిమీరిన ప్రవర్తన ప్రతిపక్ష పార్టీలు పాలించే పలు రాష్ట్రాలలో అనుభవపూర్వకమేనని, ముఖ్యంగా పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఈ స్థితిని ఎదుర్కొన్నాయన్నారు. చాన్సలర్‌గా వ్యవహరించే గవర్నర్లు యూనివర్సిటీ వ్యవహారాలలో జోక్యం చేసుకుని రాజకీయాలు చేయడం సర్వసాధారణమని, ఇక ముసాయిదా నిబంధనలు వారికి కొత్త బలాన్ని ఇచ్చినట్టేనని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల పాలనకు సంబంధించి చేసిన పలు బిల్లులను తిరస్కరించడం, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయాన్ని ప్రస్తావించారు. ముసాయిదా నిబంధనలు వర్సిటీ సిబ్బంది ప్రమోషన్లలోనూ కొత్త, ఏకపక్ష విధానాన్ని సూచిస్తున్నాయన్నారు.

యుజిసి ముసాయిదా నిబంధనలు మాత్రమేకాక పలు అంశాలలో కేంద్రం రాష్ట్రాల హక్కులను హరిస్తోందని విజయన్ అన్నారు. కేంద్రం రాష్ట్రాల ఆర్థిక వనరులను హరిస్తోందని, కేంద్రం కొత్త పథకాలకు నిధులకోసం తమ వాటాకింద ఏటా నిధులను కత్తిరిస్తోందని, దీనితో రాష్ట్రాలు నిధుల సేకరణకు కొత్త మార్గాలను అన్వేషించాల్సి వస్తోందన్నారు. రాష్ట్రాల హక్కులను హరించేందుకు కేంద్రం ఎంత దూరమైనా వెళుతుందన్నారు. విజయన్ అభిప్రాయాలతో కేరళ ఉన్నత విద్యా శాఖ మంత్రి ఆర్.బిందు, తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమర్థించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ యుజిసి ముసాయిదాతో యూనివర్సిటీల విషయంలో రాష్ట్రాలు ప్రేక్షకపాత్ర వహించాల్సి వస్తుందని, అది ఎలాంటిదంటే తినడానికి ఆర్డర్ చేయకుండా బిల్లు పే చేయడం వంటిదన్నారు. ఇకనైనా రాష్ట్రాలు తమ డిమాండ్లను నొక్కి చెప్పాలని, చర్చలతో ప్రయోజనం ఉండదన్నారు.

కేరళ ప్రభుత్వం మొదటినుంచి యుజిసి ముసాయిదాను వ్యతిరేకిస్తూ వస్తున్నది. ఈ ముసాయిదాను సంఘ్ పరివార్ తన ఆధిపత్యాన్ని మరింత పటిష్టం చేసుకునేదుకు, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని అణచివేసే ప్రయత్నంలో భాగమేనని విజయన్ గతంలోనే పేర్కొన్నారు. యూనివర్సిటీలలో అధ్యాపక సిబ్బంది నియామకాలు, పదోన్నతులు, ఉన్నత విద్యకుసంబంధించి విధివిధానాలను తెలిపే యుజిసి ముసాయిదా నిబంధనలను 2025 జనవరి మొదటి వారంలో విడుదల చేశారు. నూతన ముసాయిదా ఉన్నత విద్యలో అధ్యాపక సిబ్బంది నియామకాలలో మరింత సౌలభ్యం కోసమేనని కేంద్ర విద్యాశాఖ వివరించింది.

# ఢిల్లీ ప్రభుత్వంలో సిఎం సహా ఐదుగురిపై క్రిమినల్ కేసులు



**న్యూఢిల్లీ :** ఢిల్లీలో కొత్త ప్రభుత్వ కొలువుదీరిన విషయం తెలిసిందే. అయితే కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన ఏడుగురు మంత్రులలో ముఖ్యమంత్రితో పాటు ఐదుగిరిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇద్దరు మంత్రులు బిలియనీర్లు అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్) తెలిపింది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మంత్రులు సమర్పించిన స్వీయ ప్రమాణ స్వీకార అఫిడవిట్ల ఆధారంగా విషయాలు వెల్లడయ్యాయి. ఎడిఆర్ విశ్లేషణ ప్రకారం... ఏడుగురు మంత్రులలో ఐదుగురు (71 శాతం) తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించగా, ఇద్దరు మంత్రులు (29 శాతం) బిలియనీర్లు. మంత్రి ఆశిష్ సూద్ తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక పరంగా చూస్తే మంత్రివర్గంలో 29 శాతం మంత్రులు అంటే ఇద్దరు మం తులు బిలియనీర్లు. రూ. 248.85 కోట్లతో రా జౌరి గార్డెన్ నియోజకవర్గానికి చెందిన మం జీందర్ సింగ్ సిర్సా అత్యధికంగా ఆస్తులు కలిగి ఉన్నారు. అత్యల్పంగా కరావాల్ నగర్ నియోజకవర్గానికి చెందిన కపిల్ మిశ్రా రూ. 1.06 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఏడుగురు మంత్రుల సగటు ఆస్తులు రూ. 56.03 కోట్లు. ఏడుగురు మంత్రులందరూ అప్పులు ప్రకటించగా, న్యూఢిల్లీ నియోజకవర్గానికి చెందిన పర్వేష్ సాహిబ్ సింగ్ అత్యధిక అప్పులు రూ. 74.36 కోట్లు. ఆరుగురు మంత్రులు (86 శాతం) గ్రాడ్యుయేట్ స్థాయి లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హతలు కలిగి ఉండగా, ఒక మంత్రి 12వ తరగతి మాత్రమే పూర్తి చేశారు. వయస్సు పరంగా ఎడిఆర్ విశ్లేషణ చేయగా, ఐదుగురు మంత్రులు (71 శాతం) 41–50 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. మిగిలిన ఇద్దరు (29 శాతం) 51–60 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. మంత్రివర్గంలో ముఖ్యమంత్రి అయిన ఒక మహిళా మంత్రి మాత్రమే ఉన్నారు.

# నిషేధిత కంటెంట్‌ను ప్రసారం చేయొద్దు

## 'ఓటిటి ప్లాట్‌ఫారమ్‌లను' హెచ్చరించిన కేంద్రం




**న్యూఢిల్లీ :** 'సామాజిక మాధ్యమాలపై అసభ్యకర జోకులు వరుస వివాదాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కొరడా ఝులిపించింది. చట్టం ద్వారా నిషేధించబడిన కంటెంట్‌ను ప్రసారం చేయకూడదని గురువారం ఓవర్‌దిటాప్ (ఓటిటి) ప్లాట్‌ఫారమ్‌లను హెచ్చరించింది. కంటెంట్‌ను పబ్లిషింగ్ చేసే సమయంలో వయసు ఆధారిత వర్గీకరణ కంటెంట్ విషయంలో 2021ఐటి నిర్దేశించిన నీతినియమావళి, నిబంధనలకు కచ్చితంగా కట్టుబడి ఉండాలని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఓటిటి వేదికలకు సూచించింది. ఓటిటి ప్లాట్‌ఫారాలు నీతినియమాలను ఉల్లంఘించినట్లయితే వారికోసం నిర్దేశించిన నీతినియమావళి కోడ్‌ను అతిక్రమించినందుకు ఓటిటి ప్లాట్‌ఫారాలకు సంబంధించిన స్వీయ నియంత్రణ సంస్థలు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరింది. అశ్లీల, జుగుప్సాకరమైన, అసభ్యకరపదజాలంతోకూడిన కంటెంట్‌ను ఆన్‌లైన్ క్యూరేటెడ్ కంటెంట్ (ఓటిటి ప్లాట్‌ఫారాలు), సోషల్ మీడియా పబ్లిష్‌చేస్తున్నట్లు పార్లమెంట్ సభ్యుల నుంచి, చట్టబద్ధమైన సంస్థల నుండి, పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదులు అధిక సంఖ్యలో అందుతున్నాయని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలియజేసింది. చట్టం ద్వారా నిషేధించబడిన ఏదైనా కంటెంట్‌ను ప్రసారం చేయడం, నిబంధనలకు షెడ్యూల్‌లో అందించిన సాధారణ మార్గదర్శకాల వయసు ఆధారిత కంటెంట్ వర్గీకరణను ముఖ్యంగా 'ఏరేటెడ్' కంటెంట్ ప్రసారం పిల్లలపై ప్రభావం చూపకుండా నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంలో అత్యంత జాగరూకతతో కసరత్తు చేయాలని అడ్వైసరీ తెలియజేసింది. యూట్యూబ్‌లో అన్ని రకాల కంటెంట్ షేరింగ్ చేయబడుతూ ప్రసారం చేయబడుతున్న నేపథ్యంలో చట్టం ప్రేక్షకపాత్ర వహిస్తున్నదని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించిన తరుణంలో ఈ సోషల్ మీడియా వేదికలలో నియంత్రణ కంటెంట్ ను కేంద్రం తెరమీదకు తీసుకువచ్చింది.

# ఇన్ఫార్మర్ల నెపంతో ఇద్దరు వ్యక్తుల హత్య

**దంతేవాడ :** ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో పోలీసు ఇన్ఫార్మర్లుగా ఆరోపించి నక్సలైట్లు ఇద్దరు వ్యక్తులను హత్య చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. బామన్ కశ్యప్ (29), అనిస్ రామ్ పోయమ్ (38)లను బుధవారం సాయంత్రం బర్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోడ్మా గ్రామంలో గుర్తు తెలియని దుండగులు హత్య చేశారని ఇక్కడ ఒక పోలీసు అధికారి తెలిపారు. సమాచారం అందిన తర్వాత, దంతేవాడ–బీజాపూర్ జిల్లా సరిహద్దులోని అడవిలో ఉన్న గ్రామానికి భద్రతా సిబ్బంది బృందాన్ని తరలించినట్లు ఆయన తెలిపారు. హత్య గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని ఆయన తెలిపారు. బాధితులలో ఒకరైన కశ్యప్ ఆ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో 'శిక్షా దూత' (తాత్కాలిక విజిటింగ్ టీచర్)గా పనిచేస్తున్నారు.

SHRIRAM Finance వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీన పరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03EF 3699 | VADDICHARLA NAGARAJU | CITY EMT DIESEL 5 SEATER | 2015 |
| 2 | TS03EZ 4352 | NARESH DONTHULA | ETIOS GD DIESEL 5 SEATER | 2017 |
| 3 | TS24T 2862 | HARISH SILIVERU | APE PICK UP XTRA LD | 2018 |
| 4 | TG24T 0690 | KUDUDULA PAVAN SAI | TATA ZEST DIESEL - P | 2015 |
| 5 | TS04UC 6884 | BONTHA SRIKANTH | AL DOST FBT-T | 2018 |
| 6 | AP24TB 8591 | LAVANYA MUPPA | TATA LPT 3118 CUMMINS FBT | 2013 |

Auction Date : 22-02-2025
VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL
గమనిక : ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయేే వరకు వర్తించును
SHRIRAM FINANCE LIMITED,
H.No :15-1-237, Shop No. 1, 2 & 3, 2nd Floor Warangal City Center,
Opp : L B College, Mulugu Road, Cell : 9866244432 , 9700100937



## ఎల్ఐసిలో ఎఐఇఎకు గుర్తింపు ఇవ్వాలి : మోహన్‌సింగ్

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** భారతదేశ వ్యాప్తంగా నిరుద్యోగ సంస్థ విపరీతంగా పెరుగుతున్న సందర్భంగా ఎల్ఐసిలో 3, 4 తరగతి ఉద్యోగులు 1997లో 57,441 ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 42,632 పడిపోయిందని సూర్యాపేట ఐసిఈఎ అధ్యక్షులు ఎల్ మోహన్ సింగ్ అన్నారు. గురువారం భారతీయ జీవితబీమా సంస్థ ఎల్ఐసిలో అతిపెద్ద ఉద్యోగ సంస్థ అయిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుతో ఎల్ఐసి బ్రాంచీలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మధ్యాహ్నం ఒక గంట సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరంలో 15వేలకు పైగా ఉద్యోగులు తగ్గిపోయారన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ప్రగతికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని, అలాంటి ప్రభుత్వ రంగ సంస్థను నిర్వీర్యం చేసే చర్యలు ప్రభుత్వం మానుకోవాలన్నారు. వెంటనే 3,4వ తరగతి ఉద్యోగుల నియామకాలు చేపట్టాలన్నారు. 1996 నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన వారందరికి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలన్నారు. ఈ సమ్మెలో కార్యవర్గ సభ్యులు శంకర్, చాంద్ పాషా, దామెర్ల ఎల్లేష్ కుమార్, శివకుమార్, రవీందర్, నరేష్, సంజీవయ్య, సువర్ణ, అరుణ, ఏజెంట్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం అని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండల పరిధిలో ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిగా చౌల్లరామారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిమ్మనగోటి జోజిని నియమించారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో 100 శాతం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకూ నియోజకవర్గంలో 1300 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు. గత ప్రభుత్వం బిక్కీరుపై వదిలిపెట్టిన ఏడు చెక్ డాంలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి చేశామని తెలిపారు. 13 కోట్లతో అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేశామని, ఇప్పుడు ఈ ఏడాది అన్ని గ్రామాల్లో 14 కోట్లుతో మిగిలిన సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయాలలో అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్ వాహనాలను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా మేళ్ల చెరువు నుండి మట్టి తరలిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా అర్ధరాత్రి సమయంలో పోలీసులు గస్తీ కాస్తుండగా ఈ వాహనాలు పట్టుబడ్డాయి. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీసులు అర్ధరాత్రి సమయంలో సదరు వాహనాలను స్టేషన్‌కు తరలించారు. గత కొన్ని రోజులుగా అర్ధరాత్రి సమయాల్లో స్థానికంగా నిర్వహిస్తున్న ఇటుకబట్టిలకు అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై స్థానిక తహసిల్దార్‌కు రిపోర్టు పంపిస్తామని తహసిల్దార్ ఆదేశాల ప్రకారం వాహన యజమానులపై చర్యలు ఉంటాయని స్థానిక ఎస్సై జగన్ తెలిపారు. అనుమతులు లేకుండా అర్ధరాత్రి సమయాలలో మట్టిని తరలించే వాహనాలపై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## కాంపౌండర్లే ఎంబిబిఎస్ డాక్టర్లు

కోదాడలో ప్రైవేట్ దవాఖానాల నిర్వాకం

ఇంజక్షన్ రియాక్షన్‌తో వ్యక్తి మృతి?

**ప్రజాపక్షం/కోదాడ:** వైద్యుడు లేకుండా కాంపౌండర్లు వైద్యం చేయడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలోని శ్యామల నర్సింగ్ హోంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన గూడెపు నాగేశ్వర్ రావు (48) అనే వ్యక్తి అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం కోదాడలోని శ్యామల ఆసుపత్రికి తీసుకవచ్చారు. కాగా వైద్యుడు పరిశీలించి స్కానింగ్, రక్తపరీక్షలకు సిద్ధం చేశారు. ఈ క్రమంలో వైద్యుడు పని నిమిత్తం బయటికి వెళ్లాడు. రిపోర్టులను సదరు కాంపౌండర్లు చరవాణి ద్వారా వాట్సాప్ ద్వారా డాక్టర్‌కు పంపించారు. అది చూసిన డాక్టర్ ఇంజక్షన్ ఇవ్వాలని చెప్పడంతో కాంపౌండర్లు ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే నాగేశ్వర్ రావు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. కాగా సూది మందు వికటించి విరోచనాలతో మృతి చెందినట్లుగా బంధువులు ఆరోపిస్తున్నారు. వైద్యశాల సిబ్బంది సీరియస్‌గా ఉంది వేరే ఆసుపత్రికి తరలించామని బంధువులకు చెప్పడంతో పట్టణంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుని బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు ఏలాంటి అవాంచనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. ఇలాంటి ఆసుపత్రిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు కోరారు.



# ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా తనిఖీలు తీవ్రతరం : కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/ నల్లగొండ ప్రతినిధి :** ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా నిఘాను, తనిఖీలను తీవ్రతరం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయమై గురువారం ఆమె జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తో కలిసి తహసిల్దార్లు ,ఎంపిడిఒలు, మైనింగ్ ,ఇరిగేషన్ ,పోలీస్ అధికారులతో ఉదయాదిత్య భవన్‌లో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం ద్వారా ఆయా ఇసుక రీచ్ లలో అనుమతించిన వాహనాలు, అనుమతించిన వారికి మాత్రమే ఇసుకను తీసుకువెళ్లే అధికారం ఉందని, అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు ఇసుక రీచ్‌ల వద్ద నైట్ విజన్ కెమెరాలతో పాటు, హైరెజల్యూషన్ సిసి ఇసుక రీచుల వద్ద డ్రోన్ సర్వే సైతం చేయించడం జరుగుతుందన్నారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచ్ లను ఎంపిడివోలు, తహసిల్దారులు సంయుక్తంగా సందర్శించి వారంలోగా పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు.జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి కొన్ని ఇసుక రీచుల ద్వారా అనుమతితో, అలాగే అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. జిల్లాలో 24 రీచ్ లలో ఇసుకను తీసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిని బలోపేతం చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా 31 గ్రామాలలో ఇండ్లు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని ,అనుమతించిన ఇండ్లకు మాత్రమే ఇసుకను మంజూరు చేయాలన్నారు.జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు గాను గడచిన నాలుగు నెలల క్రితమే జాయింట్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీములన్ని మరోసారి గుర్తించిన ఇసుక రీచులన్నింటిని సందర్శించాలని అన్నారు. ఎక్కడ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా అయ్యే అవకాశాన్ని కల్పించవద్దని ఆయన కోరారు. తహసిల్దారులు ఎక్కడైనా ఇసుకకు అనుమతులు ఇస్తే ఒక కాపీని పోలీస్ డిపార్టమెంట్‌కు ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ దేవరకొండ ఏసిపి మౌనిక,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలి**

గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం జిల్లాలో తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపిడివోలు, తహసిల్దారులను ఆదేశించారు. గురువారం ఆమె ఉదయాదీత్య భవన్లో తహసిల్దారులు, ఎంపిడివోలతో వేసవి కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు.ఎక్కడైనా తాగునీటి పైపులు, నల్లాలు తదితర అత్యవసర మరమ్మతులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ నిధుల నుండి చేయించాలని ఆదేశించారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రైవేటు వ్యవసాయ బోర్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.పట్టణాలు, గ్రామాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రూపొందించే వేసవి కార్యాచరణ ప్రణాళికలో స్పష్టమైన రోడ్ మ్యాప్ తయారు చేయాలని, ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, రానున్న 150 రోజులకు ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తాగనీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈసమావేశంలో మిషన్ భగీరథ ఈ ఈ వంశీ కృష్ణ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొన్నారు.



## ప్రియురాలి మౌనపోరాటం

**ప్రజాపక్షం/తుంగతుర్తి(నాగారం):** ఓ యువతితో ప్రేమయానం సాగించి మరో యువతితో ఆ యువకుడు వివాహంకు సిద్ధం కావడంతో అతని ఇంటి ఎదుట ప్రియురాలు మౌనపోరాటానికి దిగిన సంఘటన గురువారం తుంగతుర్తి నియోజకవర్గంలోని నాగారం మండలం లక్ష్మాపురంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లేపాక నాగరాజు హైద్రాబాద్‌లోని అంబర్‌పేటలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండలంలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమల అనే యువతిని ప్రేమించానని వెంటపడి నువ్వు లేకుంటే బతకలేనని చెప్పి దగ్గరయ్యాడు. యువతికి తాను పెళ్లి చేసుకుంటానని నాగరాజు చెప్పాడు. పెళ్లి విషయమై ఆ యువతి నాగరాజును పలు మార్లు అడగగా పెళ్లికి తొందరేముందని నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా అప్పుడు ఆర్థికంగా స్థిరపడతాం అంటూ నమ్మబలుకుతూ పెళ్లి చేసుకోకుండా కాలం వెళ్లదిస్తూ వచ్చాడు. తీరా ఆ యువకుడు మరో యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి అతడి ఇంటికి తాళం వేసి ఉండడం చూసి ఆందోళనకు గురైంది. గ్రామస్తుల సహకారంతో యువకుని ఇంటి ఎదుట ఆమె తనకు న్యాయం చేయాలని మౌనపోరాటానికి దిగింది.

# సిఎంఆర్ చెల్లించని రైస్ మిల్లులపై చర్యలు

అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ హెచ్చరిక



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సిఎంఆర్ చెల్లించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం అయన తన ఛాంబర్ లో సీఎంఆర్ ,బ్యాంకు గ్యారంటీ తదితర విషయాలపై పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2023/24 రబికి సంబంధించి ఇంకా కొంతమంది రైస్ మిల్లర్లు 9000 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ను చెల్లించాల్సి ఉందని, మార్చి 10 లోగా ఎట్టి పరిస్థితులలో సీఎంఆర్ ను చెల్లించాలని ,లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పలుమార్లు సీఎంఆర్ విషయంలో హెచ్చరించినప్పటికి సీఎంఆర్ చెల్లించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు నిర్దేశించిన సమయంలో సీఎంఆర్ చెల్లించేలా పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దారులు సంబంధించిన రైస్ మిల్లులోనే ఉండి సిఎంఆర్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బ్యాంకు గ్యారంటీల పై సమీక్షిస్తూ రైస్ మిల్లుల సంఘం ఇదివరకే ఇచ్చిన హామీ మేరకు బ్యాంకు గ్యారంటీని వెంటనే సమర్పించాలని అన్నారు. రానున్న సీజన్ సిఎంఆర్ కు సంసిద్ధం కావాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,డిసిఓ పత్యా నాయక్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రంథాలయ భవనాన్ని పూర్తిచేసేందుకు ప్రతిపాదనలు**

అసంపూర్తిగా ఉన్న చందంపేట గ్రంథాలయ భవనాన్ని పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల మంజూరుకు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సంచాలకులకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.గురువారం అదనపు కలెక్టర్ జిల్లా గ్రంథాలయసంస్థ ప్రత్యేక అధికారి జె. శ్రీనివాస్ అధ్యక్షతన తన చాంబర్లో నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.2024 25 సంవత్సరంలో గ్రంథాలయ సంస్థ ద్వారా చేసిన ఖర్చు, వచ్చిన రాబడులు, లైబ్రరీ సెస్, తదితర అంశాలపై చర్చించారు. వార్తాపత్రికలకు సంబంధించి రిజిస్టర్, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ,అలాగే ఆడిటింగ్ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా లైబ్రరీలో వాచ్ మెన్ నియామకానికి సంచాలకుల అనుమతి కోసం సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమణి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, వయోజన విద్యాశాఖ పిఓ మమత తదితరులు పాల్గొన్నారు.



## వీధికుక్కల దాడిలో జింకకు గాయాలు

జింకను కాపాడి అటవీ శాఖ అధికారులకు అప్పగించిన రైతులు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** వీధి కుక్కల దాడిలో జింక గాయలపాలైన సంఘటన మర్రిగూడెం మండలం దామెర బీమానపల్లి గ్రామ శివారులో ఓ రైతు వ్యవసాయ భూమిలో చోటు చేసుకుంది ఈ సందర్భంగా గురువారం ఉదయం అక్కడ సంచరిస్తున్న వీధి కుక్కలు జింక ను వేటాడుతున్న సంఘటనను కొంత మంది వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉన్న రైతులు చూసి దామెర బీమానపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు కు సమాచారం ఇవ్వడం తో వెంటనే ఘటన స్థలానికి చేరుకొని అప్పటికే కుక్కల దాడిలో గాయలపాలైన జింకను పరిశీలించి వెటర్నరీ డాక్టర్ కు సమాచారం ఇచ్చి వైద్యం అందించారు.మండల అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అయొక్క జింకను అటవీ శాఖ అధికారులు సందీప్‌రు అప్పగించి మెరుగైన వైద్యం కోసం ఆటో సహాయం తో మండల వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. ఈసందర్బంగా మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు మాట్లాడుతూ ఈ రెండు మూడు సంవత్సరాల కాలం లోనే కుక్కల దాడిలో చాలా జింకలు మృతి చెందాయని కేవలం కుక్కల దాడిలోనే ఇన్ని జింకలు మృతి చెందితే మరి ఇతర జంతువుల వేట వలన ఇంకా చాల జింకలు మృతి చెందుతుండొచ్చు అని అన్నారు.జింకలు మరణించడమే కాకుండా వ్యవసాయ పంటలను నాశనము చేస్తున్నాయని ఈయొక్క జింకల బెడద నుండి రైతులు వేసిన పంటలను కాపాడి ఈయొక్క వన్య ప్రాణులను ఇక్కడ నుండి తరలించి రైతులకు న్యాయం చేయాలనీ జిల్లా అటవీ శాఖ అధికారులను కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ సంతోష్



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు.గురువారం గట్టు మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి,మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించి,విదాకచర్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందుతుందా, రుచి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వంట సామిగ్రి,స్టాక్‌ను పరిశీలించారు. బియ్యం,రాగి,పప్పులు,షుగర్,బెల్లం,తదితర వాటి కాలపరిమితిని పరిశీలించారు. పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి,నాసిరక వస్తువులను వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభారాణి,తహశీల్దార్ సలీముద్దీన్, స్పెషల్ ఆఫీసర్స్ గోవిందయ్య,షకీల బాను,సంగీత లక్ష్మీ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జాబ్‌కార్డు కుటుంబాలకు పని కల్పించాలి**

జాబ్‌కార్డు ఉన్న కుటుంబాలకు ఉపాధిహామీ పథకం కింద పని కల్పించాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు.గురువారం గట్టు మండలంలోని మహిళా సమ్యాఖ్య భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు.జాబ్ కార్డు సృష్టి,డేటా ఎంట్రీ వివరాలను,రిజిష్టర్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్బంగా అధికారులతో చర్చించి,ఉపాధి పనుల అమలుపై స్పష్టమైన సూచనలు అందించారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా జీవనోపాధి భద్రత,సామాజిక రక్షణ,సాధికారత కల్పన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దోహదపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కూలీలకు పని కల్పించి పనులు నాణ్యతగా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావ్,ఎంపిడిఓ చెన్నయ్య,ఏపిఓ స్వామి,టెక్నికల్ అసిస్టెంట్స్,ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ పాల్గొన్నారు.

## దళితబంధుకు నిధులు విడుదల చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి : కవిత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కాంగ్రెస్ దళితులకు తీవ్రమైన ద్రోహం చేస్తుందని ఎన్నికల ముందు ఎలక్షన్ కోడ్‌తో ఆగిపోయిన దళిత బంధు లబ్ధిదారులందరికీ నిధులు విడుదల చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని శాసనమండలి సభ్యులు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వాని డిమాండ్ చేసింది.హైదరాబాదులోని కవిత నివాసంలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో లబ్ధిదారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు దళిత బంధు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లు ఇచ్చామని, లబ్ధిదారులందరూ బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేశారని, ఇందుకు సంబంధించి నిధులు కూడా కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేశారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారులపై కక్ష కట్టి నిధుల విడుదలకు ఆటంకం కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ దళిత బంధు సాధన కమిటీ కన్వీనర్ కందుల లక్ష్మయ్య కో కన్వీనర్ బడుపుల శంకర్, నాయకులు ఆది మల్ల లింగయ్య, మరి రేణుక, రూపని రవి, దర్శనం రాంబాబు,పోతిపాక యాదయ్య,బాకీ నాగయ్య లబ్ధిదారులు హాజరయ్యారు.

## సాయంత్రం లోపు... సమస్యలు మాయం..!

గిరిజన తండాలో ఇంటింటికీ కలెక్టర్ పర్యటన..!



**ప్రజాపక్షం/బొమ్మల రామారం :** జిల్లాలోని గిరిజన తండాల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేరుగా మండలంలోని యావపూర్ తండాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ఇతర అధికారులతో కలిసి తండా బాట పట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి నేను మీ జిల్లా కలెక్టర్ హనుమంతరావును మీ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, గ్రామంలో ఎక్కువగా ఏం పని చేస్తారు. ఏ పంట ఎక్కువగా పండిస్తారు అని గ్రామాల్లో ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖాముఖి తెలుసుకున్నారు యావపురం తండాలో ఎక్కువగా ఆకుకూరలు పండించడం జరుగుతుందని ఈ సందర్భంగా అక్కడి ప్రజలు కలెక్టర్‌కు వివరించారు. రైతులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆర్గానిక్ శాస్త్రవేత్త సలహాలు తీసుకోవాలని వెంటనే ఆర్గానిక్ శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి కి ఫోన్ చేసి రైతులకు పలు సూచనలు ఇవ్వాలని కోరారు. తండాలో సింగిల్ ఫేస్ కరెంటు రావడం వల్ల చాలా ఇబ్బంది ఎదురవుతుందని ప్రజలు చెప్పగానే తక్షణమే విద్యుత్ శాఖ ఎస్ఈ తో ఫోన్లో మాట్లాడి సత్వరమే 25 కెవి ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయాలని దాంతో పాటు సాయంత్రం వరకే ట్రాన్స్‌ఫారం గద్దె నిర్మించాలని కాంట్రాక్టర్ ను ఫోన్లో ఆదేశించారు.

# ప్రైవేటు ట్రావెల్ బస్సులో చోరీలు... ధార్ గ్యాంగ్ అరెస్టు

నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ వెల్లడి

**ప్రజాపక్షం /నల్లగొండ :** అంతర్ రాష్ట్ర దొంగల ముఠాధార్ గ్యాంగ్ చెందిన ప్రధాన నిందితుడు, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అస్రఫ్‌ఖాన్ అరెస్ట్ అయ్యారు. నల్ల గొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు నుంచి రూ. 25 లక్షలు దొంగ లించి పరారైన ధార్ గ్యాంగ్ చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మ ద్ అస్రఫ్ ఖాన్ ను ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అరెస్టు చేశారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ గురువారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెల 9వ తేదీన చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని మౌరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డి కు సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన రూ. 25 లక్షలు హైదరాబాద్ తీసుకెళ్తున ఈ క్రమంలో బస్ నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోనీ పూజిత హోటల్ వద్ద ఉద యం 9 గంటలకి టిఫిన్ కోసం ఆపగా కిందికి దిగి మూత్ర విసర్జన చేసి వచ్చేవరకు తన బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని గమనించి స్థానిక నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నాలుగు బృందాలు, సిసియస్ నల్లగొండ రెండు బృందాలు కార్యాచరణలోకి దిగి పూజిత హోటల్ నందు సిసి కెమెరాలు పరిశీలించగా ఒక మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసు కొని కిందికి వచ్చి కారులో హైదరాబాదు వైపు వెళ్లినట్లుగా గుర్తిం చారు. ఈ సిసి కెమెరాల ఆధారంగా నలుగురు వ్యక్తుల ఫోటోలని గుర్తించి అన్ని క్రైమ్ టీంలకు పంపగా పాత నేరస్థుల ఫొటోలతో సరి పోల్చగా వీరు మద్యేప్రదేశ్ చెందిన థార్ గ్యాంగ్ గా సిసిఎస్‌పోలీస్ లు గుర్తించడం, సిసియస్ సిఐ జితేం దర్ రెడ్డి,ఎస్ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, సత్యనారా యణలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ రాష్ట్రా నికి పంపించారు. మధ్యప్రదేశ్ లోని థార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితు ని పట్టుబడి చేసి ఇతని వద్ద నుండి 25 లక్షలు రూపాయలు, ఒక కారు, స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టులో ప్రొడ్యూస్ చేయడం ద్వారా నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్ తీసు కువచ్చి విచారించారు.నిందితులు మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ముల్తాని,లైబ్ ఖాన్, అక్రమ్ ఖాన్,మహబుబ్ ఖాన్ తదితర ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ మేరకు పైన తెల్పిన నిందితులు విలాసాలకు అలవాటు పడి అక్రమ మార్గం లో డబ్బులు సంపాదించా లని దొంగతనాలు చేయడం మొద లుపెట్టి ఇలా స్వంత రాష్ట్రంలో అనేక దొంగతనాల చేసి జైలుకు వెళ్లడం జరిగింది. ఇంకా పరారిలో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుంద న్నారు. నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ నాగరాజు, ఎస్.ఐలు క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి సిసిఎస్‌హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, కానిస్టేబుల్ సత్యనారా యణ లను జిల్లా ఎస్‌పి ఈసందర్భంగా అభినందించి రివార్డ్ ప్రకటించారు.



## సమ్మెపై బూటకపు సర్వేలతో.. ప్రభుత్వం, యజమాన్యం అబద్ధపు ప్రచారం

సమ్మెకు సర్వం సన్నద్ధంగా కార్మిక వర్గం
టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి
చైర్మన్ ఈదరు వెంకన్న

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సమ్మె నోటీసు ఇచ్చినప్పటి నుంచి ప్రభుత్వం, యజమాన్యం కార్మిక వర్గం సమ్మెకు వెళ్ళకుండా ఉండేందుకు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి ఆగ్రహం వ్యక్తం చేసింది. బూటకపు సర్వేలతో కేవలం 10 వేలమంది మాత్రమే సమ్మెకు సిద్ధంగా ఉన్నారని, మిగిలిన వాళ్లు లేరని అబద్ధపు ప్రచారాలతో కార్మికులను తప్పుతోవ పట్టించేందుకు ప్రభుత్వం, యజమాన్యం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. సమ్మెకు కార్మిక వర్గం సర్వం సిద్ధంగా ఉందని జెఎసి నేతలు ప్రకటించారు. సమ్మె సన్నహాల్లో భాగంగా బస్ భవన్ వద్ద సమ్మె కరపత్రాలు ఉద్యోగులకు పంపిణి చేశారు. అనంతరం కూకట్‌పల్లి డిపోలో సమ్మె సన్నహాల్లో భాగంగా గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎన్. కమలాకర్ గౌడ్, కోకన్వీనర్ సుద్దాల సురేష్, వి.బాబు మాట్లాడుతూ యజమాన్యం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, ప్రతి డిపోలో వందకు వంద శాతం సమ్మెలో పాల్గొనడానికి కార్మికవర్గం సిద్ధంగా ఉందని చెప్పారు. ఎప్పుడు సమ్మెకు పిలుపునిచ్చినా సంపూర్ణంగా పాల్గొనేందుకు కార్మికులు సన్నద్ధమయ్యారని తెలిపారు. యజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు, అధిక పని గంటలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న పద్ధతిని నిరసిస్తూ, అధికారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి కోపంతో, కసితో ఎప్పుడెప్పుడు సమ్మె చేద్దామా అని అదను కోసం కార్మికులు ఎదురు చూస్తున్నారని అన్నారు.

**పాత సమస్యలు పరిష్కరించాలని సూచించిన ఎన్నికల సంఘం..**

కార్మిక శాఖ కమిషనర్ ఎన్నికల కోడ్ కారణంతో సమావేశాన్ని వాయిదా వేయడాన్ని ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళగా, ఈనెల 18న లేబర్ కమిషనర్, టిజిఎస్ ఆర్‌టిసి ఎం.డికి రాతపూర్వకంగా ఎన్నికల కోడ్ కిందికు రాని కార్మికుల పాత సమస్యలను పరిష్కరించేందుకు సూచించారని చెప్పారు. సమ్మె ఆలోచనను కార్మికుల నుండి దూరం చేయడానికి ఉద్దేశపూర్వకంగా పవర్ ట్రైనింగ్‌లు పెట్టి వారంలో ఒకరోజు కూడా కార్మికులకు విశ్రాంతి లేకుండా చేయడాన్ని జెఎసి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ పవర్ ట్రైనింగులు వీక్లీ ఆఫ్‌లకు బదులుగా డ్యూటీ ఉన్నరోజే పెట్టాలని, ఆఫ్ మీటింగు హాజరైన ప్రతి ఒక్కరికి రూ. 1,500 ఇవ్వాలని, లేదా ఈ ఆఫ్‌ను మరోరోజు వాడుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే విధంగా ఒక గంట ముందు విధులు ముగించుకుని వెళ్ళడానికి అవకాశం కల్పించాలని కోరారు. డ్రైవర్ కండక్టర్‌లకు, గ్యారేజి సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించాలని, పండుగ అడ్వాన్స్ ఫిబ్రవరి నెల జీతంతో పాటు కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. అశోక్, డి.మురళీకృష్ణ, ఐలయ్య, రామిరెడ్డి, సాయిబాబా, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## మల్టీలెవల్ ఫ్లైఓవర్‌ల నిర్మాణం, రహదారుల విస్తరణ
# అభివృద్ధి పనులకు జిహెచ్‌ఎంసి గ్రీన్ సిగ్నల్

రూ. 700 కోట్లు విడుదల చేయడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన జిహెచ్‌ఎంసి స్థాయి సంఘం సమావేశం




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మల్టీలెవల్ ఫ్లైఓవర్‌ల నిర్మాణం, రహదారుల విస్తరణ అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) స్థాయిసంఘం సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 8వ స్థాయిసంఘం సమావేశం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్‌రూంలో జరిగింది. సమావేశంలో 15 అంశాలు, 6 అంశాలను సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్థాయిసంఘం సమావేశాలు అన్ని కూడా ఆరోగ్యకరమైన స్నేహపూరిత వాతావరణంలో జరిగాయని, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసుకున్నామని, అందుకు పూర్తి స్థాయిలో సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం జిహెచ్‌ఎంసి అభివృద్ధికి ఈ సంవత్సర కాలంలో రూ.700 కోట్ల విడుదల చేసిందన్నారు. రూ. 700 కోట్ల నిధులను విడుదల చేసిన ప్రభుత్వానికి స్థాయిసంఘం సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. క్రీడా ప్రాంగణాలపై సంబంధిత అధికారులు పూర్తి పర్యవేక్షణ చేసి, జిహెచ్‌ఎంసికి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యధికంగా ఆదాయం వస్తున్న క్రీడా ప్రాంగాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో ప్రజల కోసం పనిచేయాలన్నారు. సభ్యులందరితో కలిసి పనిచేయడం తనకు ఒక మంచి అనుభవమన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ, జంక్షన్లు, పార్కులు, క్రీడా ప్రాంగణాలఅభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అభివృద్ధి పనులకుగాను ప్రతి జోన్‌కు రూ. 25 కోట్ల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. జిహెచ్‌ఎంసికి సంబంధించిన ఆస్తుల వివరాలు, వాటిపై వస్తున్న ఆదాయ వివరాలను అందించాలని ఎస్టేట్ అదనపు కమిషనర్ సమరాట్ అశోక్‌కు కమిషనర్ సూచించారు. జిహెచ్‌ఎంసికి సంబంధించిన ఆస్తులన్నింటినీ కాపాడేలా డిజిటలైజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లు కమిషనర్ ఇలంబర్తి వెల్లడించారు. ఈ సమావేశంలో స్థాయిసంఘం సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మహమ్మద్ ముజాఫర్ హుస్సేన్, ఫాహెద్‌బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దత్, మహమ్మద్ ఖాదీర్, పొడవు అర్చన, మహమ్మద్ నజీర్ ఉద్దీన్, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, సబీహా బేగం, ఆవుల రవీందర్ రెడ్డి, కంది శైలజ, అదనపు కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీతా రాధిక, ఎస్.పంకజ, చంద్రకాంత్ రెడ్డి, కె. సత్యనారాయణ, సుభద్రాదేవి, సమరాట్ అశోక్, అలివేలు మంగతాయారు, యాదగిరి రావు, సి.ఎన్. రఘు ప్రసాద్, ఈఎన్‌సి భాస్కర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ కోటేశ్వర రావు, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, అనురాగ్ జయంతి, ఎన్. రవికిరణ్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, చీఫ్ ఎగ్జామినర్ (అకౌంట్స్) వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనపై బిసి కమిషన్ అవగాహన




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కులగణనపై అవగాహన కల్పించడానికి బిసి కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్‌తో పాటు సభ్యులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్ కార్వాన్‌లోని భాన్జావాడి, కుల్సుంపురా, టోలిమజీద్ ప్రాంతాలలో పర్యటించారు. దాదాపు 250 ఇళ్లకు వెళ్లి కుటుంబాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదులలో ప్రథమంగా అంగన్‌వాడి టీచర్స్‌ని పెట్టడంతో వారి పనివేళలు ఉండటంతో కొంత వరకు జరగలేదని తెలుసుకున్నారు. పర్యటిస్తున్న సందర్భంలో తమ ఇంటికి గణనకు వచ్చారని, తమ వివరాలు నమోదు చేశారని ప్రజలు తెలిపారన్నారు. కార్వాన్‌లోని వార్డు కార్యాలయంలో సర్వే సిబ్బందిని నిరంజన్ అభినందించారు. ఇప్పటి వరకు సర్వేలో పాల్గొనని వారి వివరాలు సర్వేలో నమోదు చేయాలని వారికి ఆయన సూచించారు. శతాధిక వృద్ధురాలు పెంటమ్మ(103) కలిసి వివరాలు అడిగినప్పుడు తాను వివరాలు ఎన్యూమరేటర్స్‌కు ఇచ్చానని ఛైర్మన్‌కు ఆమే చెప్పారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ కమ్యూనిటీ గ్రౌండ్ మీడియా సమావేశంలో నిరంజన్ మాట్లాడుతూ కార్వాన్ ప్రాంతంలో ఎవరైనా ప్రజలు నమోదు చేసుకోకపోతే మూడు విధాలుగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చుని తెలిపారు. వార్డు కార్యాలయం, టోల్ ఫ్రీ నెంబర్ 040–21111111 సంప్రదిస్తే ఇంటికి వచ్చి వివరాలను నమోదు చేసుకుంటారని, వెబ్‌సైట్ ద్వారా ఫారం డౌన్‌లోడ్ చేసుకొని, వివరాలు నమోదు చేసుకోవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమం స్థానికులు కృష్ణ,హేమలత, వినోద్, వార్డు ఆఫీసర్ శ్రీనాథ్, తాజుద్దీన్, కమ్యూనిటి ఆర్గనైజర్, లక్ష్మి రిసోర్స్ పర్సన్, బిసి వెల్ఫేర్ అధికారులు నరసింహ, సునీల్, శశాంక్ పాల్గొన్నారు. బిసి కమిషన్ సభ్యులు కూడా తమకు కేటాయించిన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల్లో రాపోలు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి పాల్గొన్నారు.

**కొనసాగుతున్న ఇంటింటి సర్వే**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వే కొనసాగుతోంది. మొదటి దఫాలో మిగిలిపోయిన ఇంటింటి సర్వేకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిన విషయం తెల్సిందే. ఇప్పటి వరకు 4625 కుటుంబాలు సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్నాయి. ఇప్పటి వరకు జరిగిన సర్వే వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

- ఇప్పటి వరకు టోల్ ఫ్రీ నెంబర్ 040 21111111కు 6,415 కాల్స్ వచ్చాయి.
- ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నమోదు చేసుకున్న ఫారాలు 4,227
- వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న సర్వే ఫారాలు 398
- ఎన్యూమరేషన్ పూర్తయిన గృహాలు 2,254
- డేటా ఎంట్రీ పూర్తయిన సర్వే ఫారాలు 1,091

## పెరిగిన పెద్దగట్టు ఆదాయం

గత జాతర కన్నా రూ.5.50 లక్షలు అధికం
హుండీ లెక్కింపు పూర్తి

**ప్రజాపక్షం/ చివ్వెంల :** శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర భక్తులకు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభమై రాత్రి 8 గంటలకు ముగిసింది. 44 మంది దేవాదాయ శాఖ ఉద్యోగులు 25 హుండీలో భక్తులు వేసిన కానుకలను లెక్కించారు. మొత్తం రూ.31,29,696లు వచ్చింది. గత జాతరలో హుండీ ఆదాయం రూ.25,71,294 వచ్చింది. గత జాతర కన్నా ఈ జాతర లో హుండీ ఆదాయం రూ.5,58,392లు అధికంగా రావడం జరిగింది. అలాగే మిశ్రమ వెండి 425 గ్రాములు వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకురాలు బి. సుమతి, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోలే బోయిన నర్సయ్య యాదవ్, ఇఒ కుశలయ్య పాల్గొన్నారు



## ఇపిఎఫ్-95 కనీస పెన్షన్ రూ.10 వేలకు పెంచాలి

ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీలకు నాగేశ్వరరావు వినతి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఇపిఎఫ్) – 95 పెన్షన్ దారుల కనీస పెన్షన్ రూ.1000 లను రూ.10 వేలకు పెంచాలని ఆర్‌టిసి మాజీ బోర్డ్ డైరెక్టర్, ట్రేడ్ యూనియన్ సీనియర్ నాయకులు ఎం.నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి అధ్యక్షతన ఈ నెల 28న జరగనున్న ప్రావిడెంట్ ఫండ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో పాల్గొనే జాతీయ కార్మిక సంఘాలు ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, సిఐటియు, హెచ్‌ఎంఎస్ ప్రతినిధులు అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు సెంట్రల్ ట్రేడ్ యూనియన్లకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీలకు లేఖలు రాశారు. తద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 80 లక్షల మంది ప్రైవేటు, ఆర్‌టిసి వంటి ప్రభుత్వ రంగ సంస్థల పెన్షన్‌దారులకు ఆర్థిక న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## హత్యా ఘటనపై సిబిఐ విచారణ చేపట్టినా అభ్యంతరం లేదు

బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్:** స్థానిక భూ వివాదం నేపథ్యంలోనే భూపాలపల్లిలో రాజలింగ మూర్తి హత్య జరిగిందని, ఎఫ్‌ఐఆర్‌లో కూడా ఇదే విషయాన్ని పొందుపర్చారని బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. కొంద రి ఒత్తిడి కారణంగానే రాజలింగ మూర్తి భార్య తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ ఘటనపై సిబి సి ఐడి లేదా సిబిఐ విచారణ చేపట్టినా తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజలింగమూర్తి హత్యను బిఆర్‌ఎస్‌కు, కెసిఆర్, హరీశ్ రావుకు ఆపాదించాలని కాంగ్రెస్ శతవిధాల ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. మేడిగడ్డపై రాజలింగ మూర్తి కోర్టులో కేసు దాఖలు చేశారని, దీనిపైన న్యాయపరంగా ఎదుర్కొంటున్నామన్నా రు. మృతుడిపై భూ వివాదాల ఆరోపణలు ఉన్నాయని, రౌడీ షీట్ కూడా ఉందని ఆరోపించారు. బిఆర్‌ఎస్,తనపైన ఆరోపణలు చేయడం ద్వారా విచారణను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డికి మతి భ్రమించిందని, అందుకే బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హత్యారాజకీయాలు కాంగ్రెస్‌కే అలవాటు అని, బిఆర్‌ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహించబోదని చెప్పారు.

# దేశాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న మోదీ చర్యలు దుర్మార్గం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు
కూనంనేని సాంబశివరావు




**ప్రజాపక్షం/దుండిగల్ :** భారతదేశాన్ని లూటీ చేస్తున్న ఆదానీపై అమెరికాలో నమోదైన అవినీతి, లంచం కేసులో తప్పించడానికే మోదీఇటీవల అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి,శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం షాపూర్ నగర్ ఎఐటియుసి పొట్లూరి నాగేశ్వర్ రావు భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోదీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృత రాష్ట్ర కౌగిలిగా మారిందని కేవలం వ్యాపారస్తుల కోసం వెళ్తున్నాడు కానీ అమెరికాను భారతదేశ పౌరులను సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించకుండా ట్రంప్‌ని పొగడడం మోదీకే చెల్లిందని, మోదీ విధానాల వల్ల భారతీయులకు అవమానకరంగా మారిందని, అదే విధంగా దేశంలో మోడీ మత రాజకీయాల వల్ల ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని, అంతేకాకుండా కుటుంబ సభ్యులను కూడా విడదీసి పరిపాలన సాగిస్తున్నాడని ఇలా కేవలం తన పదవి కోసం అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని, దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కెసిఆర్ కమ్యూనిస్టుల గురించి నిన్న మాట్లాడడం చెల్లదని కెసిఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి గాని కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదని ముందుగా తనని ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కెసిఆర్ అవలంబించిన విధానాలనే అవలంబిస్తున్నారని ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సరం చేస్తుందని, వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి ఎన్నికల నిర్వహించి ప్రజాస్వామ్యత వాతావరణాన్ని కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కెసిఆర్ వదిలిన చెక్కులను తొడుక్కొని అనేక నిర్ణయాలు తీసుకుంటుందని కావున వెంటనే అటు వంటి విధానాలను సమీక్షించుకొని కమ్యూనిస్టులు సూచించిన విధంగా ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు ఖచ్చితంగా పోరాడుతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏర్పడి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్రం యొక్క అన్ని జిల్లాలలో, మండలాలలో, గ్రామాలలో పార్టీని పునర్నిర్మాణం కోసం మహాసభ నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితో అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ ప్రాంతంలో కుత్బుల్లాపూర్‌లో జగద్గిరిగుట్ట ప్రాంతంలో 3000 ఎకరాలను 25వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐకి ఉన్నదని, అదే ఉరవడిని కొనసాగిస్తూ నేడు కుత్బుల్లాపూర్‌లో జగద్గిరిగుట్ట ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కొరకు సిపిఐ చేసిన పోరాట ఫలితంగా 25 ఎకరాలను కేటాయించడం జరిగిందని, పరికిచెరువు పరిరక్షణ కొరకు చేసిన ఉద్యమం వల్ల హైడ్రాధికారులు చెరువును పరిరక్షించడానికి చర్యలు మొదలుపెట్టారని ఇవి సిపిఐ సాధించిన ఫలితాలని, రానున్న రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కొరకు, గురుకుల పాఠశాలల కొరకు ఉద్యమిస్తామని, గాజులరామారంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి కూడా సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పతాకాన్ని కార్యాలయం ఎదురుగా ఆవిష్కరించడం జరిగింది. సమావేశానికి ముందు ప్రజా ఉద్యమాలలో అమరులైన వారికి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ విఎస్.బోస్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యూసూఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శులు జీ.దామోదర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు.

## అసెంబ్లీకి కెసిఆర్ హాజరు కోసం పిల్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్‌ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అసెంబ్లీకి హాజరుకాకపోవడంపై హైకోర్టులో దాఖలైంది. ప్రతిపక్ష నేతగా కెసిఆర్ అసెంబ్లీకి హాజరయ్యేలా స్పీకర్, స్పీకర్ ఆఫీసుకు ఉత్తర్వులు ఇవ్వాలని తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.విజయ్‌పాల్‌రెడ్డి పిల్ వేశారు. ఇందులో ప్రతివాదులుగా స్పీకర్, స్పీకర్ కార్యాలయం కెసిఆర్, కెటిఆర్‌లను చేర్చారు. ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. ప్రజలు, ప్రధానంగా రైతుల సమస్యలను అసెంబ్లీలో చర్చించేందుకు విపక్ష నేత హాజరుకాకపోవడం వల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుంది. స్పీకర్‌కు, స్పీకర్ కార్యాలయంతోపాటు కెసిఆర్, కెటిఆర్‌లకు నోటీసులు ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన సంస్థలు బాధ్యతారహితంగా ఉండకూడదు. ఇలా చేయడం సమాజానికే కాకుండా ప్రజాస్వామ్యాకి కూడా ప్రమాదకరం. శాసనవ్యవస్థ, అధికారులు తీసుకునే రాజకీయ, ఆర్థిక నిర్ణయాలను సమీక్షించే అధికారం కోర్టులకు ఉంది. ఎమ్మెల్యేల జీతభత్యాలను కూడా పెంచారు. ప్రజల కోసం విపక్ష నేత సభకు హాజరుకావాల్సిందేనన్న పిల్ ఇదే తొలిసారి కావచ్చు. ఇలాంటి పరిస్థితి తొలిసారి ఎదురుకావచ్చు, గతంలో ఇలాంటి పిల్ దాఖలైన దాఖలాలు లేవు. ప్రతిపక్ష నేతగా కెసిఆర్ విధులు నిర్వహించలేనపుడు ఆ బాధ్యతల నుంచి కెసిఆర్ తప్పుకోవాలి. కొత్త ప్రతిపక్ష నేతను ఎంపికం చేసేలా బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలి.. అని పిల్‌లో పేర్కొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ ప్రకటించడం పట్ల హర్షం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు ఫీజులో 25 శాతం రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ స్వాగతించింది. ప్రభుత్వం ఈ నిర్ణయం పట్ల తెలంగాణ రియాల్ట ర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. నరసయ్య హర్షం వ్యక్తం చేశారు. తా ర్నాకలోని అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ లేఔట్‌లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం చేసుకోవడానికి ఇ ది ఒక సదా అవకాశమన్నారు. ఆనాటి ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయంతో చిన్న, మధ్యతరగతిరియల్టర్లు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఆర్థిక భారాల నుంచి రియల్టర్లు బయటపడటానికి అవకాశం కలిగిందని నరసయ్య చెప్పారు. గ్రామపంచాయతీ లేఔట్‌ల యజమానులతో పాటు సేల్ డీడ్ ఉండి దరఖాస్తు చేసుకున్న ఫ్లాట్లల యజమానులు కూడా ఎల్‌ఆర్‌ఎస్ కోసం ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**నెల రోజుల వరకు గడువును పొడిగించాలి.. :** ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించడానికి తుది గడువును మార్చి 31గా కాకుండా మరొక నెలపాటు పొడిగించాలని నరసయ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వ్యాపారాలు లేకుండా రియాల్టర్లు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, కొంత సమయం ఇవ్వడం ద్వారా ఆర్థిక పరిస్థితులు సర్దుబాటు చేసుకునేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు కాకునూరు సుధాకర్, విక్రం, రాకేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కూల్చివేతలకు తొందర ఎందుకని హైడ్రాను హైకోర్టు ప్రశ్నించింది. హైడ్రా ఏకపక్ష చర్యలను ఆక్షేపించింది. నిబంధనలు పాటించకుండా ప్రజలను భయభ్రాంతులకు చేయడానికి వీల్లేదని హెచ్చరించింది. వారాంతరాల్లో కూల్చివేతలు సరికాదని చెప్పింది. ఇలాగైతే హైడ్రా జీవోనే రద్దు చేస్తామని తేల్చి చెప్పింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ముత్తంగి సర్వే నంబర్ 296/ఇ/2 మూడు గుంటల భూమిలోని షెడ్‌ను ఎలాంటి సమాచారం లేకుండా(ఆదివారం) కూల్చివేయడాన్ని సవాల్ ప్రవీణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం హైడ్రా ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్ హాజరుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మ ణ్ గురువారం విచారించారు. పార్కు స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని గాయత్రి మెంబర్స్ అసోసియేషన్ ఇచ్చిన వినతిపత్రంపై హైడ్రా నోటీసులు జారీ చేసిందని పిటిషనర్ లాయర్ చెప్పారు. భూమార్పిడి పత్రాలు, సేల్ డీడ్ పంచాయతీ అనుమతి డ్యాక్యుమెంట్లు అన్ని వివరాలను అందజేసినప్పటికీ ఖాతరు చేయకుండా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సెలవు రోజున కూల్చివేశారన్నారు. దీనిపై హైడ్రా లాయర్ వాదిస్తూ, 'పంచాయతీ కార్యదర్శి బలవంతంగా అనుమతులు మంజూరు చేశారని, తర్వాత వాటిని రద్దు చేశారని చెప్పారు. సెలవు రోజు కూల్చివేతలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై హైకోర్టు.. ప్రతీసారి మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటాం అంటూనే మళ్లీ అదే తప్పు చేస్తున్నారు. గతంలో హైకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను లెక్కచేయకుండా, చట్టాన్ని పాటించకుండా వ్యవహరిస్తే హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 99ను రద్దు చేస్తాం... అని హెచ్చరించింది. ప్రతివాదులకు వ్యక్తిగత నోటీసులతో సహా నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారన మార్చి 5కి వాయిదా వేసింది. విచారణకు హైడ్రా ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ స్వయంగా హాజరయ్యారు.

## మధ్యంతర ఉత్తర్వులు సవరించండి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ చేసిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేస్తున్న దర్యాప్తును నిలిపివేస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని పోలీసులు హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేశారు. దీనిని శుక్రవారం విచారిస్తామని జస్టిస్ కె.లక్ష్మ ణ్ ప్రకటించారు. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితుల కస్టడీ కోరామని, కింది కోర్టు కస్టడీకి ఇస్తే కేసు దర్యాప్తు జరిపినట్లు అవుతుందని పిపి చెప్పారు. కాబట్టి మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు.

## ఇద్దరు బార్ కౌన్సిల్ సభ్యులు రాజీనామా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులైన గండ్ర మోహన్‌రావు, బి.శంకర్‌లు తమ పదవులకు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నరసింహారెడ్డికి అందజేశారు. బార్ కౌన్సిల్ కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించాల్సిన గడువు దాటినా నిర్వహించకపోవడంతో నిరసనగా తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

## నాపై కేసులను కొట్టేయండి

హైకోర్టుకు కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తనపై ముషీరాబాద్, బంజారాహిల్స్ పిఎస్‌ల్లోని కేసులను కొట్టేయాలంటూ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంట్రాక్టర్లు, బిల్డర్ల నుంచి వసూలు చేసిన రూ.2500 కోట్లను ఢిల్లీకి పంపారంటూ 2024 మార్చి 27న కెటిఆర్ విమర్శలు చేయడంపై కాంగ్రెస్‌కు చెందిన బి.శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు 2024 మార్చి 29న బంజారాహిల్స్ పిఎస్‌లోని కేసును కొట్టేయాలని కోరారు. ఈ కేసులో సాక్షులు ఇద్దరూ కాంగ్రెస్ వాళ్లేనని చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ముషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలని కెటిఆర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మరో పిటిషన్ వేశారు. అసెంబ్లీకి 2023లో ఎన్నికలు జరిగిన సందర్భంగా ఆ ఏడాది నవంబరు 27న ఎన్నికల ప్రచార ర్యాలీలో భాగంగా బాణసంచా కాల్చడంపై పోలీసులే ఫిర్యాదు చేసిన కేసును కూడా కొట్టేయాలని కోరారు.



## మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి నేరం

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి శిక్షింపదగిన నేరం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర అన్నారు. గురువారం ఆమె తన ఛాంబర్‌లో మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరిపై యన్ఎఎస్‌సి వారు ముద్రించిన పోస్టర్‌ను విడుదల చేశారు. 1976 లో రూపొందించిన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం ప్రకారం వెట్టిచాకిరీ నిషేధం అని, తెలిపారు. పురుషులు, మహిళలు, పిల్లలు మానవ అక్రమ రవాణా చేస్తే భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 143 (2నుండి6), అనైతిక ట్రాఫిక్ నివారణ చట్టం సెక్షన్ 3,4,5,6,7,9 ప్రకారం శిక్షార్హం అని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరికి ఈ చట్టాలపై అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల డిటి కేసిరెడ్డి, దేవేందర్, స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శ్రీదాసరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలి

మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న

**ప్రజాపక్షం/ఉండవెల్లి :** గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల అభివృద్ధి అధికారి తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని పరిశుభ్రత గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి తీసుకురావాలని వారు తెలిపారు. ప్రతిరోజు వీధిలైట్లు పరిశుభ్రత పైన దృష్టి కేంద్రీకరించాలని వారు కోరారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహిస్తా: నిఖిల్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఊర్కొండ :** క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు వెళ్దామని మాదారం మాజీసర్పంచ్ ధ్యాప నిఖిల్‌రెడ్డి అన్నారు. జిల్లాస్థాయికి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులను గురువారం మండల కేంద్రంలో క్రీడాదుస్తులను ఆయన సొంతనిధులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు చదువులో బాగా రాణించాలని ఈ ప్రాంతానికి మన జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని అన్నారు. యువతీ, యువకులు, చిన్నారులు క్రీడల్లో రాణించి తమ తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకువచ్చి తమ జీవితాలను ఉన్నతస్థాయికి చేరుకునే విధంగా లక్ష్యం ఏర్పర్చుకొని ముందుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో కబడ్డీ ఆసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, కబడ్డి ఆసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి రమేష్‌నాయక్, నాయకులు వహీద్, రవి, వాల్మీకి, రాములు, భాస్కర్, రాజు,దయాకర్, శ్రీశైలం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్షయపై ఎవరూ ఆందోళన చెందొద్దు



**ప్రజాపక్షం / పెద్దమందడి :** క్షయ వ్యాధిపై ఎవరు ఆందోళన చెందొద్దని జిల్లా క్షయ నివారణ అధికారి సాయినాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని, మంగంపల్లి, వెల్టూరు గ్రామాలలో క్షయ వ్యాధి వంద రోజులు కార్యక్రమం భాగంగా శాంపిల్ సేకరించారు. మంగంపల్లి గ్రామంలో అనుమానించబడిన 98, వెల్టూరు గ్రామంలో 115 మందికి చెస్ట్ ఎక్స్‌రేలు తీసి సంబంధిత డాక్టర్లకు పంపించినట్లు వారు తెలిపారు. రెండు రోజులలో వారికి సమాచారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసర్ డా.సాయినాథ్ రెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.పరిమళ, మండల వైద్యాధికారి డా.మంజుల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సద్గుణ వైద్య సిబ్బంది ఓం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/ఎర్రవల్లి :** శ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన భజన పోటీలలో విజేతలైన వారి వివరాలు. మూల పెద్దమ్మ భజన మండలి నారపల, అనంతపూర్ జిల్లా, శ్రీ సాయి వీరాంజనేయ స్వామి భజన మండలి మండవాని పల్లె, నంద్యాల జిల్లా, మల్లికార్జున భజన మండలి పరిధిపురం, జోగులాంబ గద్వాల జిల్లా, మారుతి భజన మండలి పరదాపురం, జోగులాంబ గద్వాల జిల్లా, శ్రీకృష్ణ భజన మండలి కందికాయ పల్లె, కర్నూలు జిల్లా, శ్రీరామలింగేశ్వర స్వామి భజన మండలి, గుడిదొడ్డి జోగులాంబ గద్వాల జిల్లా , ఉత్త హార్మోనిస్టు, అనిల్‌కుమార్, మండల వారి పల్లె, కర్నూలు జిల్లా ఉత్తమ తబలిస్టు ఆనంద్, మారుతి భజన మండలి, అనంతపూర్ జిల్లా ఉత్తమ గాయకుడు, నాగరాజు, మల్లికార్జున భజన మండలి పరదపురం జోగులాంబ గద్వాల్ జిల్లా ఎంపిక కాదా వారికి బహుమతులు అందజేశారు.

# బంజారా సమాజానికి సద్గురువు సంత్‌సేవాలాల్

మంత్రి జూపల్లి కృష్ణారావు






**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి :** బంజారాల ఆరాధ్య దైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికి ఆచరణీయమని, వారి మార్గదర్శకంలో గిరిజన బంజారాలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వజయంతి ఉత్సవాలను గురువారం జిల్లా గిరిజన అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని సేవాలాల్‌భవన్‌లో సాంప్రదాయబద్దంగా ఘనంగా నిర్వహించారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నలుమూలల ఉన్న తండాలనుండి గిరిజనులు హాజరుకాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో మహిళలు నృత్యాలతో అలరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కొల్లాపూర్ పట్టణంలోని మాధవస్వామి గుడి నుండి కొల్లాపూర్ ఈదమ్మరోడ్డు మార్గం గుండా సభస్థలంవరకు బైక్ ర్యాలీతో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో బైకుపై వేలాది మంది గిరిజన మహిళ యువతీ యువకులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధించవచ్చని అందువల్ల ప్రతి బంజారాలు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు పొందాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం విద్య, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గిరిజనులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ అందరికి ఆదర్శప్రాయుడని, జీవహింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, దొంగతనాలు చేయవద్దు, మాంసాహారం తినొద్దని బోధించారని గుర్తు చేశారు. సేవాలాల్ 286జయంతి వేడుకలను రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఇందుకు రాష్ట్రంలో 3.00కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. తన నియోజకవర్గంలో సేవాలాల్ దేవాలయాన్ని నిర్మించేందుకు అదేవిధంగా ఇప్పుడు ఉన్న సేవాలాల్ భవన్ అన్ని వసతులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ సంత్‌సేవాలాల్ తన బోధనలద్వారా మన జాతిఅభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని, హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితవు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవచైతన్య మూర్తి అన్నారు. సంత్‌సేవాలాల్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లాగిరిజన సంక్షేమశాఖ అధికారి ఫిరంగి, కొల్లాపూర్ ఆర్‌డిఓ బన్సిలాల్, లంబాడి గిరిజన నాయకులు పాల్గొన్నారు.

**అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**ప్రజాపక్షం /వీపనగండ్ల :** ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని రాష్ట్ర ఎక్సైజ్ , సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిహెచ్‌సి ఆసుపత్రికి మంజూరైన 108 అంబులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా 25 లక్షల రూపాయలు మంజూరు కాగా సిమెంట్ రోడ్లు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ, కస్తూర్బా పాఠశాలలో మెయింటెనెన్స్ పనులకు 15 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు భూమి పూజ నిర్వహించారు. సిహెచ్‌సి ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి వైద్యం సదుపాయాలు అందుతున్నాయి. ఎంత మంది వైద్యులు, సిబ్బంది ఉన్నారని వైద్యాధికారి డా. ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. డ్రైనింగ్ హాల్ నిర్మాణం కోసం కూడా త్వరలో నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైద్య అధికారులు డా.ప్రియాంక, డా.వంశీకృష్ణ, డా.రాజశేఖర్, ఉమ్మడి జిల్లా 108 అంబులెన్స్ కో ఆర్డీనేటర్ రవికుమార్, వనపర్తి 108 అంబులెన్స్ జిల్లా కో ఆర్డీనేటర్ రత్నం కుమార్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య, వనపర్తి జిల్లా ఎంపిటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, పాన్‌గల్ సింగల్ విండో మాజీ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, చక్ర వెంకటేష్ , గోపాల్ నాయక్, రవీందర్ రెడ్డి, మహేష్ నాయుడు, నరేందర్ రెడ్డి, గోపి, నక్క విష్ణు, బస్వరాజ్ గౌడ్, ఆదయ్య తదితరులు ఉన్నారు.

## 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** అభివృద్ధి అంటే ప్రజలకు ఏమి పనులు కావాలో ఆ పనులు చేయడమే నిజమైన అభివృద్ధి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండలంలోని ఎనిమిది తండాల్లో 2.88 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేవలం రెండు విద్యుత్ ఉప కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నూతనంగా ఆరు సబ్ స్టేషన్లు మంజూరు చేసుకున్నామని అందులో రెండు సబ్ స్టేషన్‌లను హన్వాడ మండలానికి కేటాయించామని ఆయన చెప్పారు. విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, ఓవర్ లోడ్ సమస్యలను అధిగమించి, ఇంటి అవసరాలకు, వ్యవసాయ అవసరాలకు తగినంతగా విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. శాశ్వతంగా విద్యుత్ సమస్య పరిష్కారానికి 132 కెవి సబ్ స్టేషన్ గొండ్యాల గ్రామంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 99% జీరో బిల్లులు గృహజ్యోతి పథకం ద్వారా హన్వాడ మండలంలో వస్తున్నాయన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, 500 రూపాయలకే సిలిండర్ ను అందిస్తుందని ఆయన చెప్పారు. అనంతరం గ్రామంలో కొలువైన మారెమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈపివి రమేష్, గ్రాంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, లింగం నాయక్, టంకర కృష్ణయ్య, విజయ్ నాయక్, విద్యుత్ అధికారులు, ఎంపిడిఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**ప్రజాపక్షం / కొత్తకోట :** పదవ తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో వంట సామాగ్రిని భద్రపర్చిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలలో తప్పకుండా మెస్ కమిటీ ఉండాలని, వంట సామాగ్రి స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మిస్ కమిటీ సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. స్టాక్ దించుకున్నప్పుడు రిజిస్టర్‌లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్‌ను దించుకోవాలని సూచించారు. మెస్ కమిటీ విద్యార్థులను పిలిచి స్టాక్ వచ్చినప్పుడు సంతకాలు చేస్తున్నారా లేదా అని అడిగారు. వంట సామాగ్రికి సంబంధించిన వస్తువులు ఎక్స్‌పైరీ డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం వడ్డించడానికి ముందు సూపర్ వైజర్లు రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్లీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహారం, వసతి ఎలా ఉన్నాయని ప్రశ్నించగా బాగానే ఉన్నాయని విద్యార్థులు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్ , తహసీల్దార్ వెంకటేష్ , పాఠశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## యువత మత్తుకు బానిస అయితే..

# మానడం చాలా కష్టం




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం మహబూబ్‌నగర్ వారి సహకారంతో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో యువతలో డ్రగ్స్ దుర్వినియోగ నివారణకై అక రోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి డిఎస్‌పి రమణారెడ్డి, మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని, ఒకసారి మత్తు పదార్థాలకు బానిస అయితే మానేయడం చాలా కష్టమని ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. తమ పిల్లలకు డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయరాదని క్లబ్బులు, పబ్బులే డ్రగ్స్‌కు అవాసాలని పిల్లల ప్రవర్తనను గమనించాలని సూచించారు. కళాశాలలో డ్రగ్స్‌పై ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా చేయవచ్చని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసినటువంటి ఎక్సైజ్ సిఐ వీరారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల అందాకారమవుతుందని రోజు రోజుకి యువత సమాజ అభివృద్ధి కోసం పయనించాల్సి ఉండగా చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని మత్తుపదార్థాలు, ఇతరత్రా డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలా కాకుండా ప్రతి ఒక్కరు మత్తు పదార్థాల రహిత సమాజానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించే పోస్టర్లను ప్రదర్శిస్తూ కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాసులు, నెహ్రూ యువ కేంద్రం అధికారి కోటానాయక్, వైస్ ప్రిన్సిపాల్స్, పద్మ, అనురాధ, అమీనాముంతాజ్, జహాన్, మాదక ద్రవ్య నిరోధక కమిటీ కోఆర్డినేటర్ మదుసూదన్ శర్మ, కమిటీ సభ్యులు డా.ఎం. ప్రవీణ్‌కుమార్, వెంకట రమణమూర్తి, శ్రీవాణి, శ్రీనివాసులు, మల్లేష్, మైక్రో బయాలజీ విభాగధిపతి, డా.జె. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ సవరణ చేయాలి

డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు



**ప్రజాపక్షం/బిజినేపల్లి :** కేంద్రం పెట్టిన బడ్జెట్ సవరణ చేసి విద్యారంగానికి, ఉపాధి కల్పనకు నిధులు కేటాయించకపోవడాని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఉందని వారు అన్నారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగంపై విద్యారంగంపై బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం సరైనది కాదని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ యువతకు ఉపాధి కల్పన పట్ల, విద్యారంగం పట్ల స్పష్టమైన నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతను పరిష్కారించడానికి బదులు బడ్జెట్ దానిని మరింత తీవ్రతరం చేస్తుంది. యువతలో ఉపాధి సంక్షోభాన్ని పరిష్కారించడానికి నైపుణ్యాభివృద్ధికి సరియైన కేటాయింపులు లేవు. కేంద్ర బడ్జెట్ కార్పోరేట్లకు లాభాలకే ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపిలు ఉన్నా రాష్ట్రానికి సున్నా నిధులు తీసుకొచ్చారని అన్నారు. విద్యార్థులను, యువతకు, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బడ్జెట్ను సవరించి విద్య వైద్యం ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, మల్లేష్, ఆంజనేయులు, పరశురాములు కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# మీకు న్యాయమే.. నాధ్యేయం

ఉదండాపూర్ గ్రామస్తులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ



**ప్రజాపక్షం/ జడ్చర్ల :** 'నాకు పార్టీ కన్నా, నా ఎమ్మెల్యే పదవి కన్నా మీకు న్యాయం చేయడమే ముఖ్యం. మీకు న్యాయం జరగకపోతే మీతోపాటు నేను కూడా ధర్నాలో కూర్చుంటాను' అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఉదండాపూర్ ముంపు బాధిత రైతులకు స్పష్టం చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఇచ్చే మొత్తాలను ఖచ్చితంగా పెంచేలా చూస్తానని, అవార్డు పాసైన ఆరు నెలలలోపు నిర్వాసితులందరికీ పరిహా రం మొత్తాలు అందేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చా రు. ఉదండాపూర్ ముంపు గ్రామస్తలతో గురువారం సమావేశమైన అనిరుధ్ రెడ్డి నిర్వాసితులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తాను ఎమ్మెల్యేగా నెగ్గిన తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో ఉదండాపూర్ గురించే మాట్లాడానని, ఎన్నికలకు ముందు కూడా ఉదండాపూర్ సమస్యలపై పాదయాత్ర చేసానని ఆయన గ్రామస్తులకు గుర్తు చేశారు. ముంపు బాధితులకు వచ్చే పరిహారం మొత్తాన్ని పెంచాలని గ్రామస్తులు ఎవరూ అడగకున్నా వారి పరిస్థితి గురించి తెలిసి తానే పరిహాన్ని రూ.25 లక్షలకు పెంచాలని కోరానని చెప్పారు. అలాగే కుటుంబాలకు పరిహారం ఇవ్వడంలో సింగిల్ ఫ్యామిలీ, జాయింట్ ఫ్యామిలీ అని వేరు చేసి పరిహారాన్ని తక్కువగా ఇవ్వటాన్ని కూడా తాను ప్రశ్నించాన్నారు. ఈ విషయంలో తాను కేవలం నోటి మాటలు మాట్లాడటం లేదని, జిల్లా కలెక్టర్‌తో సహా అధికారులందరికీ లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేస్తానని చెప్పారు. తాను అధికారులకు రాసిన లేఖలను ఈ సందర్భంగా ఉదండాపూర్ గ్రామస్తలకు చూపించారు. ఉదండాపూర్ లో ఇదివరకే సర్వే జరిగిందని, ఇప్పుడు జరగబోయేది రీ సర్వే అని, ఇది మూడు రోజులో పూర్తవుతుందని తెలిపారు. సర్వేకు, రీసర్వేకు తేడా గుర్తించాలన్నారు. ఉదండాపూర్ గ్రామస్తులు అడిగిన కారణంగానే ఈ రీసర్వే జరుగుతోందన్నారు. ఇదివరకు జరిగిన సర్వేలో అన్యాయం జరిగిందని ఎవరు భావిస్తారో వారి ఇళ్లను మళ్లీ కొలుస్తారని, మిగిలిన వాటి జోలికి వెళ్లడం ఉండదని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఒక సారి కొలిచిన చోట మరోసారి కొలిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. తండాలలో సర్వే పూర్తయి వారికి అవార్డు కూడా పాసైయిందని, ఆరు నెలల్లోపు అందరికీ పరిహారం మొత్తా లు వారి ఖాతాల్లోకి వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు.

# నిఖిల్‌రెడ్డికి అండగా ఉంటాం



**ప్రజాపక్షం/ఊర్కొండ :** మండలంలోని ఊర్కొండపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఠాకూర్ తండాలో సొంత నిధులతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేసిన మాదారం మాజీ సర్పంచ్ ధ్యాప నిఖిల్‌రెడ్డికి తండావాసులందరూ అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా ఆయన సొంతనిధులతో మండల పరిధిలోని ఆయా గ్రామాలలో హైమాస్ట్‌లైట్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. నిస్వార్థంగా తన సొంత నిధులతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్న నిఖిల్‌ని చూస్తుంటే ఇలాంటి నాయకుడు నేటి సమాజానికి అవసరమని, భవిష్యత్తులో మాగ్రామానికి మరింత తోడ్పాటును ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు ఆదినారాయణ, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు కైసర్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి మాసుం, నాయకులు మనోహర్‌రెడ్డి, వహీద్, రాజు, రాములు, రఫిఖ్, తండావాసులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/మక్తల్ :** పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్ గ్రౌండ్, అప్పంపల్లి దగ్గర ఉన్న మెడికల్ కాలేజ్, సభ ఏర్పాట్లను పలువురు ఎమ్మెల్యేలు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్‌కుమార్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న, జిల్లా ఓబీసీ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, కాంగ్రె స్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అవగాహనారాహిత్యంతో మాట్లాడొద్దు



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** ఆమన్‌గల్ మండలకేంద్రంలో నిర్వహించిన రైతుదీక్ష సభపై అవగాహన లేకుండా మాట్లాడవద్దని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని టిఆర్ఎస్ కల్వకుర్తి మండలపార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్ అన్నారు. ఆమన్‌గల్ రైతుదీక్ష పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజిసింగ్ కనీస పరిజ్ఞానం లేకుండా కేటిఆర్‌పై మాట్లాడటం సిగ్గుచేటని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు సంతృప్తిగా ఉన్నారని నిరూపించాలన్నారు. రైతులు రుణమాఫీ విషయంలో, పాలబిల్లుల విషయంలో, రైతుభరోసా పలు అంశాలపై అవగాహన లేకుంటే వ్యవసాయ అధికారుల వద్ద చర్చించి వాస్తవాలు తెలుసుకోవాలని అవాస్తవాలు మాట్లాడి అభాసుపాలు కావొద్దన్నారు. ఈ సమావేశంలో అంజియాదవ్, గుండ్యానాయక్, యాదయ్యగౌడ్, శ్రీనునాయక్ ఉన్నారు.

## రైతుల సమస్యలు తీర్చని కాంగ్రెస్

**ప్రజాపక్షం/అచ్చంపేట :** రాష్ట్రప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చడంలో విఫలమైందని సిపిఐ అచ్చంపేట తాలుకా నియోజకవర్గ కార్యదర్శి పెరుముల గోపాల్ అన్నారు. అమ్రాబాద్ మండలకేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ వన్‌టైమ్ సెటిల్మెంట్ చేస్తానని చెప్పి ఇప్పుడు రైతుల పట్ల వివక్షత చూపుతున్నాడన్నారు. ఎన్నికల ముందు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు సగంమందికికూడా రాలేదన్నారు. రైతు కార్మిక వ్యవసాయ కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. ఇకనైనా మేల్కొని రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, రైతుసంఘం నాయకులు పరంధాములు, శివ, తిరుమల పాల్గొన్నారు.



ఫోకస్

# వ్యవసాయం

# వ్యవసాయ రంగంలోనూ నిరుద్యోగం!



నిన్నమొన్నటి వరకూ నిరుద్యోగులను, చిరుద్యోగులను, ఉద్యోగాలు కోల్పోయి అల్లాడుతున్న వారిని వ్యవసాయ రంగమే ఆదుకునేది. కానీ క్రమంగా పరిస్థితులు మారుతున్నాయి. వ్యవసాయ రంగంలోనూ నిరుద్యోగ సమస్య పెరుగుతున్నది. భూకమతాల్లో పని చేస్తున్న కుటుంబాలు ప్రచ్ఛన్న నిరుద్యోగితను ఎదుర్కొంటున్నారు. ఒక నిర్దిష్టమైన లేదా నిర్ణీతమైన వ్యవసాయ భూమిలో అవసరానికి మించి వ్యక్తులు పని చేయడం వ్యవసాయ ప్రచ్ఛన్న నిరుద్యోగిత అనిపించుకుంటుంది. అదనంగా చేరిన వ్యక్తి పనిచేస్తున్నట్టు కనిపించినా, ఉత్పత్తి మాత్రం పెరగదు. ఈ విధంగా ఉత్పత్తికి తోడ్పడని వ్యక్తి, పని చేస్తున్నట్టు కనిపించినా, అది ఉద్యోగం లేదా వృత్తి అనిపించుకోదు. సదరు వ్యక్తిని ప్రచ్ఛన్న నిరుద్యోగి అంటారు. మన ఆర్థిక వ్యవస్థ విషయానికొస్తే, ఒక వ్యక్తి కొంతకాలం పాటు శాశ్వతంగా పూర్తిగా ఉద్యోగం పొందని పరిస్థితిని అల్ప ఉపాధి అని చెప్పవచ్చు. ఒక వ్యక్తి లేదా సమూహం ఉద్యోగం లేనప్పుడు లేదా నిరుద్యోగిగా కనిపించినప్పుడు అల్ప ఉపాధిని కొన్నిసార్లు ప్రచ్ఛన్న నిరుద్యోగం అని కూడా పిలుస్తారు. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పరంగా, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుంది. కొనుగోలు శక్తి సమానత్వం (పిపిపి) పరంగా భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద దేశంగా కొనసాగుతున్నది. తక్కువ తలసరి ఆదాయం, భారీ జనాభా కారణంగా తక్కువ ఆర్థిక ప్రమాణాల ఆధారంగా భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పిలుస్తారు. భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారం వ్యవసాయం.

అంతేకాకుండా, పేలవమైన మౌలిక సదుపాయాలు భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇక దేశం ఎదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్యల్లో నిరుద్యోగం ఒకటి. ఒక వ్యక్తికి ఉద్యోగం దొరకని పరిస్థితిని నిరుద్యోగం అంటారు. ఒకవేళ ఏదైనా పని దొరికినా, అది తాత్కాలికమే. విద్య, సామర్థ్యం, నైపుణ్యం, అనుభవం వంటి అంశాలతో సంబంధం లేకుండా, తక్కువ మొత్తాలను పొందుతున్న వారు కోట్లలో ఉన్నారు. సీజనల్ పనులు చేసే వారి సంఖ్యకు కొదువ లేదు. ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతున్న గిగ్ వర్కర్ల కల్చర్ దేశ లేబర్ మార్కెట్ ముఖచిత్రాన్ని మార్చేస్తున్నది. గత్యంతరం లేని పరిస్థితుల్లో, ఏది దొరికితే ఆ పని చేసి, తాత్కాలిక ప్రయోజనం పొందుతున్న గిగ్ వర్కర్లలో అత్యధికులు యువకులే. చదువుకు తగిన ఉద్యోగం లభించక, స్వస్థలాలకు వెళ్లి వ్యవసాయ పనులు చేయలేక, త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్న గిగ్ వర్కర్ల సమస్యలు అనంతం. ఈ పనిని కూడా వదిలేసి, ఊళ్లకు చేరిన వారి పరిస్థితి కూడా చెప్పుకోదగినంత గొప్పగా ఏమీ లేదు. కుటుంబంతో కలిసి పనులకు వెళుతున్నా, అదనంగా వస్తున్న రాబడి ఏమీ లేదు. మిగతా రంగాల్లో శ్రమ దోపిడీ విపరీతంగా ఉందన్న కారణంగా వ్యవసాయ రంగం వైపు అడుగులు వేస్తే, అక్కడ కూడా నిరుద్యోగం వెక్కిరిస్తున్న పరిస్థితి. దేశంలో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయ కార్యకలాపాలలో పాల్గొంటారు. రైతు కుటుంబంలోని అందరు సభ్యులు కొంత భూమిలో పంటలు పండించడం ద్వారా వ్యవసాయ కార్యకలాపాలలో పాల్గొంటున్నారు. కుటుంబంలోని అందరు సభ్యులకు ఏడాది పొడవునా పని లభించదు; బదులుగా వారు వ్యవసాయ సీజన్‌లో మాత్రమే పని చేస్తారు. మిగిలిన వ్యవసాయ సీజన్‌లో, వారు నిరుద్యోగులుగా ఇంట్లోనే ఉంటారు. ఈ నిరుద్యోగ పరిస్థితిని క్షీణ ఉపాధి పేర్కొంటారు. పురాతన కాలం లో, ప్రజలు తమ మనుగడకు అవసరమైన ఆహార పదార్థాలను సేకరించడానికి వేట, సేకరణ కార్యకలాపాలలో నిమగ్నమై ఉండేవారు. ఇప్పటివరకు భారతీయ జనాభాలో ఎక్కువ మంది ఆహారం, ఇతర పంటలను ఉత్పత్తి చేయడానికి వ్యవసాయ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. గుర్తించబడిన ఏకైక తేడా ఏమిటంటే, పెద్ద రైతుల కింద ఉపాధి పొందడం ద్వారా ప్రజలు వ్యవసాయం చేస్తున్నారు. అంతకు మించి వ్యవసాయ రంగంలో అద్భుత భవిష్యత్తు ఏమీ కనిపించడం లేదన్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఈ సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. పరిష్కారానికి వ్యూహాత్మక ప్రణాళికలు సిద్ధం చేసి, అమలు చేయాలి. లేకపోతే, వ్యవసాయ రంగం కూడా ఇతర రంకాల మాదిరిగానే శ్రమ దోపిడీకి కేంద్రంగా మారుతుంది.

## రైతులకు ఇ–కామర్స్ శిక్షణ..



వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే, రైతులకు ఇ–కామర్స్ శిక్షణ అత్యవసరం. వివిధ రకాల ఆన్‌లైట్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా విక్రయించడానికి రైతులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రయత్నాలు జరగాలి. చైనా, జపాన్ వంటి దేశాల్లో కొన్ని టెక్ కంపెనీలు చాలాకాలంగా గ్రామాల్లో ఇలాంటి కార్యకలాపాలను ప్రారంభించాయి. రైతులకు శిక్షణనిస్తున్నాయి. రైతులు సులభంగా అభివృద్ధి చెందడానికి ఇంటర్నెట్, ఇతర మౌలిక సదుపాయాలను వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసి, అమలు చేస్తున్నాయి. అక్కడి ప్రభుత్వాలు కూడా సహకారం అందించడంతో, టెక్ కంపెనీల ప్రయత్నాలు విజయవంతమవుతున్నాయి. మన దేశంలోనూ ఇలాంటి ప్రణాళికలు అమలు కావాలి. అంబానీ, అదానీ వంటి దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు ఈ దిశగా దృష్టి పెట్టాలి. పెరుగుతున్న ఆహార డిమాండ్ తీరాలంటే, ఇప్పటి నుంచే చర్యలు వేగవంతం కావాలి. లేకపోతే, భవిష్యత్తులో దేశం మొత్తం ఆకలి కేకలతో మారుమోగడం ఖాయం.

## ఎఐతో 196 శాతం అధిక దిగుబడి!



వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఎఐ) వినియోగం పెరుగుతున్నది దీని ఆధారంగా దిగుబడిని భారీగా పెంచవచ్చని చైనా నిరూపించింది. స్ట్రాబెర్రీ ఉత్పత్తిని 196 శాతం పెంచ డం ద్వారా, ఎఐ ఎంత ఉపయోగకరంగా ఉంటుందో ప్రత్యక్షంగా చేసి చూపించింది. 2017 మెకిన్సే నివేదికను అనుసరించి స్మార్ట్ టెక్నాలజీలో అత్యంత వెనుకబడిన పరిశ్రమల్లో వ్యవసాయం ఒకటి. కానీ, ఇప్పుడు ఈ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళుతున్నారు చైనా వ్యవసాయదారులు. వారికి శాస్త్రవేత్తల నుంచి అన్ని రకాలుగా సహాయసహకారాలు అందుతున్నాయి. ఫలితంగా అధిక ఉత్పత్తులు సాధ్యమవుతున్నాయి. దేశంలోని వివిధ వ్యవసాయ క్షేత్రా ల్లో అనేక ప్రయోగాలు జరుగుతున్నాయి. చైనాలోని అతిపెద్ద ఇ–కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో ఒకటైన 'పిన్డువోద్యుయో' ఎఐ వినియోగంతో స్ట్రాబెర్రీ ఉత్పత్తిని పెంచడం సాధ్యమవుతుందా? లేదా? అనే విషయంపై ప్రయోగాన్ని నిర్వహించింది. ఇమేజ్ గుర్తింపు, మెషిన్ లెర్నిం గ్ అల్గారిథమ్‌లను ఉపయోగించిన శాస్త్రవేత్తలతో కూడిన నాలుగు బృందాలు ఈ ప్రయోగాల్లో పోటీపడ్డాయి. మూడున్నర నెలలపాటు కొనసాగిన ఈ కార్యక్రమం ద్వారా స్ట్రాబెర్రీ ఉత్పత్తి సుమారు రెండు వందల శాతం పెరిగింది. ఇంతటి లాభసాటి వ్యవసాయాన్ని బహుశా రైతులు ఊహించి ఉండరు. వ్యవసాయ రంగం లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అత్యవసరమని చైనా ప్రయోగాలు నిరూపిస్తున్నాయి.





## నియోథెథిస్ ప్లేట్స్‌లో కదలికలు!

అరేబియా, యురేషియా ఖండాంతర టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఒకప్పుడు ఉన్న పురాతన నియోథెథిస్ సముద్ర ప్లేట్ విడిపోయి, క్రమంగా పశ్చిమాసియాలోని జాగ్రోస్ పర్వతాల సమీపానికి చేరుతున్నదని, భూ పలకల కదలికే ఇందుకు ప్రధాన కారణమని తాజా అధ్యయనం వెల్లడి చేసింది. ఈ మార్పు, ప్రాంతీయ భౌగోళిక శాస్త్రం, భూకంపాలు, వనరుల పంపిణీని ప్రభావితం చేస్తుంది. ఇది భూమి యొక్క లోతైన టెక్టోనిక్ ప్రక్రియలపై బలమైన మార్పులకు కారణమవుతుంది.నియోథెథిస్ ఓషియానిక్ ప్లేట్ అనేది ఒక పురాతన సముద్ర పలక. ఇది ఒకప్పుడు నియోథెథిస్ మహాసముద్రం అడుగుభాగంలో ఉండేది. పాంజియా విచ్ఛిన్నం సమయంలో ఈ టెక్టోనిక్ ప్లేట్ ఉనికిలో ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కాగా, కాలక్రమేణ, అరేబియా, యురేషియన్ ప్లేట్లు దగ్గరగా వెళ్ళడంతో ఇది యురేషియా ఖండం క్రింద ఉన్న భూమి యొక్క మాంటిల్‌లోకి దూసుకుపోయింది. ఉత్తర, తూర్పు అర్ధగోళాలలో ఒక చిన్న టెక్టోనిక్ ప్లేట్‌ని అరేబియా ప్లేట్‌గా పేర్కొంటారు. ఇది ఆఫ్రికన్, భారతీయ ఫలకాలతోపాటు ఉత్తరం వైపు కదులుతున్నదని తాజా అధ్యయన సారాంశం. యురేషియన్ ప్లేట్‌తో దాని ఢీకొనడం పర్వత నిర్మాణంలో ప్రధాన శక్తిగా మారింది. ఇది జాగ్రోస్ పర్వతాలు, అల్బోర్జ్ పర్వతాలు, ఇరానియన్ పీఠ భూమి, హిమాలయాలు, దక్షిణ ఐరోపా–ఆగ్నేయాసియాలోని ఇతర శ్రేణుల పెరుగుదలకు దోహదపడింది. జాగ్రోస్ పర్వతాల భారీ బరువు చుట్టుపక్కల భూమి మునిగిపోయేలా చేసింది. ఫలితంగా మెసొపొటేమియా అవక్షేపణ బేసిన్ ఏర్పడింది. కాగా, యురేషియన్ ప్లేట్ అనేది ఒక ప్రధాన టెక్టోనిక్ ప్లేట్, ఇది యూరప్, రష్యా, ఆసియాలోని కొన్ని ప్రాంతాలను కవర్ చేస్తుంది. దీని సరిహద్దులు ఉత్తర అమెరికా, ఆఫ్రికన్, అరేబియా, ఇండియన్, సుండా ప్లేట్‌లతో ఉన్నాయి. ఇది పశ్చిమాన ఉత్తర అమెరికా ప్లేట్‌తో విభిన్న సరిహద్దును కలిగి ఉంది. సంవత్సరానికి సగటున 0.25 నుండి 0.5 అంగుళాల వేగంతో కదులుతుంది. ఐస్లాండ్‌ను సంవత్సరానికి 2.5 సెం.మీ. దూరం చేస్తున్నది. టెక్టోనిక్ ప్లేట్లు, వాటి కదలిక విషయానికి వస్తే, టెక్టోనిక్ ప్లేట్‌ను లిథోస్పిరిక్ ప్లేట్ అని కూడా పిలుస్తారు. ఇది ఒక భారీ, సక్రమంగా ఆకారంలో ఉన్న ఘన శిలా పలక. ఇది సాధారణంగా ఖండాంతర, సముద్ర పలకలతో కూడి ఉంటుంది. దీని భూభాగాలను కాంటినెంటల్ ప్లేట్లు ఏర్పరుస్తాయి. మహాసముద్ర పలకలు దట్టమైన బసాల్టిక్ శిలలతో కూడి ఉంటాయి. ఇలావుంటే, భూమి యొక్క లిథోస్పియర్ 7 మేజర్ ప్లేట్లు, అనేక మైనర్ ప్లేట్లుగా విభజించబడింది. అంటార్కిటిక్ ప్లేట్, ఉత్తర అమెరికా ప్లేట్, దక్షిణ అమెరికా ప్లేట్, పసిఫిక్ ప్లేట్, ఇండోఆస్ట్రేలియన్ ప్లేట్, ఆఫ్రికన్ ప్లేట్, యురేషియన్ ప్లేట్‌లను మేజర్ ప్లేట్స్‌గా వ్యవహరిస్తారు. అలాగే, కోకోస్ ప్లేట్, నాజ్కా ప్లేట్, అరేబియన్ ప్లేట్, ఫిలిప్పీన్ ప్లేట్, కరోలిన్ ప్లేట్, ఫిజి ప్లేట్, జువాన్ డి ఫుకా ప్లేట్, మొదలైన వాటిని మైనర్ ప్లేట్స్‌గా పేర్కొంటారు. సాధారణంగా టెక్టోనిక్ ప్లేట్లు స్థిరంగా ఉండవు. కానీ, అవి దృఢమైన యూనిట్లుగా అస్తెనోస్పియర్‌పై నిరంతరం అడ్డంగా కదులుతాయి. అవి ఒకదానికొకటి ఢీకొనడం, విడిపోవడం లేదా జారడం వల్ల భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వంటి భౌగోళిక సంఘటనలు సంభవిస్తాయి. భూమి పొరల్లోపల, టెక్టోనిక్ ప్లేట్లు వేర్వేరు ప్రాంతాల్లో వేరువేరు వేగాలతో కదులుతాయి. ఆర్కిటిక్ రిడ్జ్ అత్యంత నెమ్మదిగా, అంటే సంవత్సరానికి సుమారు 2.5 సెంటీమీటర్ల దూరం కదులుతుంది. అయితే దక్షిణ పసిఫిక్‌లోని తూర్పు పసిఫిక్ పెరుగుదల వేగంగా, అంటే సంవత్సరంలో 15 సెంటీమీటర్ల కంటే అధిక వేగంతో చలిస్తుంది. భూమి ఏర్పడటం వలన కలిగే ఆదిమ వేడి, థోరియం, యురేనియం వంటి ఐసోటోపుల రేడియోధార్మిక క్షయం కారణంగా సంభవించే మాంటిల్‌లోని ఉష్ణప్రసరణ ప్రవాహాల ద్వారా కదలికలు సాధ్యమవుతాయి.





## 'ఉపాధి' పనులు ప్రారంభించాలి

బికెఎంయు జిల్లా అధ్యక్షుడు అంజయ్య



ప్రజాపక్షం/షాద్‌నగర్: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనులు సకాలంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బికెఎంయు జిల్లా అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు జె.అంజయ్య, బుద్దుల జంగయ్యలు డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనులు నేటికి ప్రారంభించలేదన్నారు. వేసవి కాలం ప్రారంభ సమయంలోనే ఎండల వేడిమి ఈ స్థాయిలో ఉంటే మున్ముందు మరేవిధంగా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఇప్పటికే వ్యవసాయ పనులు ముగిసిపోయాయని, ఇళ్ళ వద్ద ప్రజలు ఉన్నారని, ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్యూబిక్ మీటర్ ప్రకారం లెక్క చేసిన బిల్లులు నేటికి పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించందన్నారు. కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.700లు చెల్లించడంతోపాటు రెండు వందల రోజులు పనులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులు చేసే కూలీలకు టెంట్లు, తాగునీటి వసతి, వైద్యం కిట్లు అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పానుగంటి శ్రీనుతోపాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాఉద్యమాలకు ప్రాధాన్యం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్



ప్రజాపక్షం/రామకృష్ణాపూర్ : సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రామకృష్ణాపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం జరిగింది. కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ ప్రజా ఉద్యమాల ప్రాధాన్యతను తెలిపారు. సమావేశానికి నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలవేన శంకర్ మాట్లాడుతూ సిపిఐ 1925లో కాన్పూర్‌లో ఆవిర్భవించిందని, అప్పటి నుంచి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడిన తొలిపార్టీగా నిలిచిందన్నారు. పేదల అభ్యున్నతికి, కార్మిక వర్గ హక్కుల కోసం సిపిఐ అనేక ప్రజా ఉద్యమాలు నడిపిందని, అందులో భాగంగా కామ్రేడ్ పి.నర్సయ్య లాంటి నాయకులు కార్మికుల కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. కేంద్రప్రభుత్వం పేదల సంక్షేమం కంటే కార్పొరేట్ కంపెనీల లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ''సబ్ కా సాత్ – సబ్ కా వికాస్'' నినాదం వాస్తవానికి కేవలం కార్పొరేట్ కంపెనీలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మార్పుల కోసం విశ్వప్రయత్నాలు చేస్తూ, దేశ ప్రజలను కులం, మతాల పేరుతో చీలుస్తుందన్నారు. కార్మికులే సంపద సృష్టికర్తలు అని, కానీ కార్మికులకు హక్కులు లేకుండా చేసిన ప్రభుత్వం బిజెపి అని, రైతులకు హక్కులు హరిస్తూ, కార్మికుల వేతనాలను పట్టించుకోకుండా, పెద్ద వ్యాపార వర్గాలకు వేల కోట్ల రుణమాఫీలు చేయడం చూస్తే ఈ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉందా.. కార్పొరేట్ వర్గాల పక్షాన ఉందా.. స్పష్టంగా అర్థమవుతోంది అని కలవేన శంకర్ విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఐ అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధమని ప్రకటించారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగిస్తూ, ప్రజల హక్కుల సాధన కోసం ఎన్నికల ద్వారా బలమైన ప్రతిపక్షంగా ఎదుగుతామని స్పష్టం చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాస్, ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు కామెర దుర్గరాజ్, వనం సత్యనారాయణ, కమలమ్మ, నక్క వెంకటస్వామి, మేరుగు రాజేశం, కాదండీ సాంబయ్య, ఎన్ఐఎఫ్‌డబ్ల్యు మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ, నెన్నేల సమ్మయ్య, బండారి రాజేశం, జెట్టి మల్లయ్య, బోయపోతుల కొమురయ్య, తాళ్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై సిఎం నిర్ణయం హర్షణీయం

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి బిసి రిజర్వేషన్ల విషయంలో కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించేందుకు రాష్ట్రం నుండి రాజకీయ పార్టీల, బిసి సంఘాల ప్రతినిధులతో కూడిన అఖిలపక్షాన్ని మార్చి 10న ఢిల్లీకి తీసుకెళ్లాలని నిర్ణయించడం పట్ల బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మార్చి ఐదులోపు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శాసన సభ సమావేశాలలో జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్ల తోపాటు, బిసిలకు విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి కేంద్రప్రభుత్వానికి పంపించాలన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకై ఒత్తిడి తెచ్చేందుకు అన్ని జాతీయ మరియు ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడి వారందరి మద్దతును సహకారాన్ని తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీల నాయకులు బిసిల డిమాండ్స్‌కు మద్దతు తెలిపి సహకరించాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు. బిసిల రిజర్వేషన్ల, ఇతర న్యాయమైన డిమాండ్ల విషయంలో సానుకూలంగా స్పందించక కుంటి సాకులతో బీసీలకు ద్రోహంచేయ తలపెడితే ఆ పార్టీలు తెలంగాణలో మనుగడ కోల్పోతాయని బతికి బట్ట కట్టలేవని ఆయన హెచ్చరించారు.

## సమసమాజ స్థాపనకు పరితపించిన మహానేత 'ఇంద్రజిత్‌గుప్తా'

సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



ప్రజపక్షం/హనుమకొండ : సమ సమాజ స్థాపన కోసం పరితపించిన మహానేత, భారత పార్లమెంట్ పిత ఇంద్రజిత్ గుప్తా అని హనుమకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. గురువారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి కామ్రేడ్ ఇంద్రజిత్ గుప్తా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కర్రె బిక్షపతి మాట్లాడుతూ భారత రాజకీయాల్లో అందవేసిన చేయి గుప్తా అని, కార్మిక నేతగా అంతరాలేని సమాజం కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా భారత లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడు కోసం భారత పార్లమెంటులో 11 సార్లు ఎంపిగా గెలిచి భారత హోం శాఖ మంత్రిగా కొనసాగి తన జీవితాన్ని త్యాగం చేసిన మహానేత మచ్చలేని మహా నాయకుడు అన్నారు. ఆయన సేవలు ఈ దేశానికి అందించి రాజకీయాలకు అతీతంగా హుందాతనంగా భారత రాజకీయాల్లో ముందుండి పోరాడిన ఇంద్రజిత్ గుప్తా అన్నారు. ఇంద్రజిత్ గుప్తా ఆశయ సాధనకు ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టెపాక రవి, కండె నరసయ్య, బత్తిని సదానందం, దామెర సుదర్శన్, ఏదునూరి వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



ప్రజాపక్షం/చండూరు/ గట్టుప్పల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ,రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించలేదని, నూతన రైల్వే లైన్‌ల ఏర్పాటులో కూడా తెలంగాణను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ,తెలంగాణపై బిజెపి సవతి తల్లి ప్రేమ చూపించిందని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. గురువారం గట్టుప్పలలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం పూర్తిగా కార్పోరేట్ వర్గాలకు రాయితీలు ఇస్తూ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తు దేశంలోని సహజ వనరులను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. దేశంలో పేదరికాన్ని , నిరుద్యోగ సమస్యలను అరికట్టడంలో కేంద్ర ప్రహుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. సంక్షోభంలో కూరుకుపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైకరి అవలంభిస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కోసం రైతు సంఘాలు రోజుల తరబడి ఢిల్లీ నడిబొడ్డున ఆందోళన చేస్తున్న తమకు పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలు చేయుటకు సంఘటితంగా అన్ని రాజకీయ పక్షాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికి సంక్షమ పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ స్థాయిలో సిపిఐ పోరాటాలకు సిద్దం కావాలని పార్టీ శ్రేణులకు సత్యం పిలుపునిచ్చారు. రాపోలు ధనుంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, తీర్పారి వెంకటేశ్వర్లు, గట్టుప్పల సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, మండల పార్టీ సహాయ కార్యదర్శి రాపోలు సత్తయ్య, మండల కమిటీ సభ్యులు ముత్యాలు, యాదయ్య, ధర్మయ్య, లక్ష్మ య్య, కారింగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల అమలుకు ఉద్యమాలు

ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించే విధంగా వాటి అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియాలో అమలు చేస్తున్న హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించడం లేదని, దీని అమలు కోసం సింగరేణిపై ఒత్తిడి పెంచేందుకు ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని, సివిక్ ఇతర విభాగాలలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జిఒ 22 కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఎఐటియుసి కృషి చేస్తుందని, సింగరేణిలో దాదాపు ముప్పై వేల మంది కాంట్రాక్టు కార్మికులు పర్మనెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్నారని, వారికి చట్ట ప్రకారం చెల్లించాల్సిన వేతనాలు సింగరేణి యాజమాన్యం చెల్లించడం లేదని, వారు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆరోపించారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలుకై ఎఐటియుసి పోరాట కార్యక్రమాల్లో పాల్గొని తమ న్యాయమైన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సింగరేణి లో రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం సేవ్ సింగరేణిపేరుతో ఉద్యమం చేపట్టి కార్మికులను చైతన్య పరుస్తామన్నారు. సమావేశంలో ఎఐటియుసి ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్రకార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీవన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎగౌస్, నాయకులు కన్నం లక్ష్మి నారాయణ, సిర్ర మల్లికార్జున్, పడాల కనకరాజు , సిరిసిల్ల మల్లేష్, వీరగోని మల్లయ్య, ఉప్పులేటి తిరుపతి, సూర్య, వినయ్, తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీలు ఎండిపోకుండా జాగ్రత్తలు

**ప్రజాపక్షం/యాచారం :** గ్రామాల్లో నర్సరీలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గడ్డమల్లాయగూడ, గున్‌గల్, చౌదర్‌పల్లి గ్రామాల్లో ఉన్న నర్సరీలను ఎంపిడిఒ సంధర్శించారు. ఈసంధర్బంగా అయన మాట్లాడుతూ వేసవి ప్రారంభం అయిన నేపధ్యంలో నర్సిరీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. నర్సరిలలో పనులు చేసే వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మహానగరి

## జ్ఞానసముపార్జనకు పోటీ పడాలి

**ప్రజాపక్షం/షాబాద్ :** విద్యార్థులు జ్ఞానసముపార్జనకు పోటీ పడాలని మండల విద్య అధికారి లక్ష్మణ్ అన్నారు. గురువారం షాబాద్‌లో నిర్వహించిన యూనైటెడ్ వే ఆఫ్ హైదారాబాద్ ఆధ్వర్యంలో ఆకృతి ప్రాజెక్టులో భాగంగా మినీ మిలాఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడు తూ పోటీ ప్రపంచంలో గ్రామీణ స్థాయి విద్యార్థులు కంప్యూటర్ విద్యలో రాణించాలన్నారు. మండలంలో మొత్తం 43 పాఠశాలలకు టిచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అందజేశామన్నారు. ఆయా పాఠశాలల చైర్మన్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆకృతి ప్రాజెక్టు సిబ్బంది భిక్షపతి, కవిత, పవన్, సంతోష, నవిత, బాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన రీసర్వేకు సహకరించండి

బిసి కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన రీ సర్వేకు ప్రతిఒక్కరూ సహకరించాలని బిసి కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్ కోరారు. గురువారం సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్ కాలనీలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యధర్శి వక్కలంక శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు బోయిన శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ కాలనీ ప్రతినిధులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి కులగణనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ తమ పేర్లను కులాల వారిగా నమోదు చేసుకోని ప్రభుత్వానికి కుల సంఘాల అభివృద్ధికి సంక్షేమానికి దోహదపడాలన్నారు. కార్యక్రమంలో మహేందర్‌యాదవ్, వన్నాడి శ్రీనివాస్, నల్లంకి ధన్‌రాజ్‌గౌడ్, చిక్కుళ్ల శివప్రసాద్, ఇమ్రాన్‌అలీ, షఫీ, యూసుఫ్, జంగారెడ్డి, అరుణ, సుశీల, సంగీత, గంగం కిషోర్, రంజిత్, మధు, నరేందర్, పి.రమేష్, ఆర్.విఠల్, కె.సరిత పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**ప్రజాపక్షం /గండిపేట :** రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, వైకుంఠధామము, కోత్వాల్ గూడ డంప్ యార్డ్ రోడ్డు పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని సాహెబ్ నగర్ (అజ్మీయగూడ బస్తి) క్రాంతి యువజన సంఘం సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కారం కానుందని బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి అన్నారు. గురువారం సాహెబ్ నగర్‌లో త్వరలోనే ప్రారంభం కానున్న డ్రైనేజీ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో గడ్డం మల్లేష్ గౌడ్, గంగం శివశంకర్, యంజాల బిక్షపతి, కొంగరి రమేష్, కొంగరి నరేష్, పరంద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేద ప్రజల సంక్షేమం

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

**ప్రజాపక్షం/షాబాద్:** పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, అనేక పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందని గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని తాళ్ళగూడ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ సమ్మి పెంటయ్యతోపాటు గోస్వాడ రాజు, మారుగల్ల నర్సింలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి హస్తం గుర్తు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్య గౌడ్, మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బార్ల యాదయ్య, కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, దండు రాహుల్, సుభాష్‌రెడ్డి, శేఖర్, గౌరీశ్వర్, వెంకటయ్య, సుభాష్ పాల్గొన్నారు.

## సొంత నిధులతో ట్రాన్స్‌ఫార్మర్

**ప్రజాపక్షం/గండిపేట:** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నంపూర్ వై.ఎస్.ఆర్ కాలనీ ప్రజల అవసరార్థం కుంభగల్ల ధనరాజ్ , ఉపేంద్రనాథ్ రెడ్డిల సొంత నిధులతో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకాలం ప్రజాప్రతినిధులు ఉండి కూడా ప్రజల అవసరల నిమిత్తం ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేయకపోవడం వలన సొంత నిధులతో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆరిఫ్ మహమ్మద్, అష్వాక్ అలీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత



**ప్రజాపక్షం/సరూర్‌నగర్:** అధ్యాతిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కెపురం డివిజన్ రామకృష్ణపురం కాలనీలోని ప్రత్యంగిరా పరమేశ్వరిదేవి దేవాలయ వార్షికోత్సవ బ్రహోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా గురువారం ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యధర్శి మునిపల్లె శ్రీనివాస్, కాలనీ కార్యధర్శి రామారావు, ఆర్యవైశ్య సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటేశంగుప్తా, పెద్దపూర సైదులు, శ్యామ్, వేణుమాదవ్, సతీష్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.05కోట్ల విలువ చేసే గంజాయి పట్టివేత

స్క్రాప్ బ్యాగుల కంటెయినర్‌లో సరఫరా
రాచకొండ సిపి సుధీర్‌బాబు



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** ఎపిలోని విశాఖపట్నం నుంచి పూణేకు గంజాయి తరలిస్తున్న ముఠాను పక్కా సమాచారంతో రాచకొండ ఎస్‌ఒటి పోలీసులు వల పన్ని పట్టుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. గురువారం ఎల్బీనగర్ సిపి కార్యాలయంలో సిపి సుధీర్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. అబ్దుల్లాపూర్‌మెట్, మహేశ్వరం స్టేషన్లకు చెందిన ఎస్‌ఒటి పోలీసులకు అందిన సమాచారంతో స్క్రాప్ బ్యాగులతో నిండిన కంటెయినర్‌లో సుమారు 300 కేజీల గంజాయిని తీసుకుని వస్తుండగా విశ్వాసనీయ వ్యక్తులు ఇచ్చిన సమాచారంతో వల పన్ని పట్టుకున్నట్లు, కంటైనర్ డ్రైవర్‌ను అరెస్టు చేసినట్లు సిపి తెలిపారు. మహారాష్ట్రలోని పూణేకు చెందిన అహ్మద్ గులాబ్ షేక్ కంటైనర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. డ్రైవర్‌గా వస్తున్న ఆదాయం సరిపోకపోవడంతో అక్రమ మార్గాలపై దృష్టి పెట్టాడు. పూణేలో గంజాయి దందా చేస్తున్న దేవా, వైభవ్‌లను సంప్రదించారు. విశాఖపట్నం నుంచి పూణేకు గంజాయిని తీసుకువస్తే ఒక ట్రిప్పుకు 3 లక్ష రూపాయలను ఇస్తామని వారు తెలిపారు. దీంతో గులాబ్ షేక్ కంటైనర్‌ను అద్దెకు తీసుకుని 10 రోజుల కిందట విశాఖపట్నంకు ఇతర లోడ్‌ను తీసుకువచ్చి అక్కడే 8 రోజులపాటు ఉండి వైభవ్ ఆదేశాల మేరకు బుధవారం విశాఖపట్నం నుంచి 300 కేజీ గంజాయిని స్క్రాప్ బ్యాగుల మధ్య వేసుకుని మహారాష్ట్రలోని పూణే కు తెలంగాణ మీదుగా బయలుదేరాడు. ఈ సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్మెట్ ఎస్‌ఒటి, మహేశ్వరం జోన్ ఒటి ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్ వద కంటైనర్‌ను తనిఖీ చేశారు. అందులో గంజాయి దొరకడం తో గులాబ్ షేక్‌ను అరెస్టు చేశారు. రూ.1.05 కోట్ల విలువ చేసే 360 కిలోల గంజాయితో పాటు కంటెయినర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కంటైనర్ డ్రైవర్ తన గంజాయి స్మగ్లింగ్ గుట్టు బయటపడకుండా ఉండేందుకు పూణే నుంచి వైజాగ్, వైజాగ్ నుంచి పూణేకు తాను ఒక్కడి దాదాపు 2400 కిలో మీటర్లు ప్రయాణిస్తానని పోలీసులకు చెప్పాడు. ఒక ట్రిప్పుకు గంజాయి స్మగ్లర్లు రూ.3 లక్షలు ఇస్తున్నారని, ఇప్పటి వరకు రెండు లోడ్ల గంజాయిని మహారాష్ట్రకు తీసుకువెళ్లానని డ్రైవర్ చెప్పినట్లు సిపి సుధీర్‌బాబు తెలిపారు. గంజాయిని విశాఖపట్నంలో బుజ్జిబాబు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు.

### మియాపూర్‌లో అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్ట్

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్‌లో ఎండిఎంఎ డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర డ్రగ్స్ పెడ్లర్‌ను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి వివరాలను మాదాపూర్ డిసిపి వినీత్ మీడియాకు వెల్లడించారు. ఝార్ఖండ్ రాష్ట్రం జంషెడ్‌పూర్‌కు చెందిన శతాబ్దిమన్నా కర్ణాటక రాజధాని బెంగళూరులో నివాసం ఉంటుంది. ఉద్యోగం లేకపోవడంతో చెడు వ్యసనాలకు అలవాటు పడిన ఆమెకు ఆఫ్రికా రాష్ట్రానికి చెందిన వారెన్ కొకరంగాతో పరిచయం ఏర్పడింది. దీంతో ఇద్దరూ కలిసి డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో కొకరంగా నుండి ఎండిఎంఎ డ్రగ్స్ తీసుకున్న శతాబ్దిమన్నా హైదరాబాద్ మియాపూర్‌లో డ్రగ్స్ డెలివరీ చేసేందుకు నగరానికి వచ్చింది. ఈ క్రమంలో సమాచారం అందుకున్న టిఎస్ న్యాబ్ అధికారులు మియాపూర్ పోలీసుల సహాయంతో అక్కడి బస్టాండ్‌లో వేచి ఉన్న శతాబ్దిమన్నాను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్దనుండి రూ.6 లక్షల విలువైన 60 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆఫ్రికాకు చెందిన కొకరంగా పరారీలో ఉన్నాడని డిసిపి వినీత్ తెలిపారు.



## బండలాగుడు పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** అంతరాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎద్దుబల ప్రదర్శన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అంతరాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన, బండలాగుడు పోటీలను ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అంతరాష్ట్ర స్థాయిలో బండలాగుడు పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. స్వామి అశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జగదీశ్ గౌడ్, వెంకట్‌రెడ్డి, తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, యాదయ్య, శేఖర్ పంతులు, మురళి, నక్క రాఘవేందర్, అనిమోని శ్రీశైలం, పోషమోని గణేస్, శేఖర్, మూడవాత్ శంకర్, తలసాని ప్రవీణ్‌రెడ్డి, నక్క చింటు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ పదాన్ని ఉపయోగించుకుని

## కెసిఆర్ కుటుంబం పదేళ్ల దోపిడీ

టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్



**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** ఎంతోమంది అమరుల త్యాగంతో తెలంగాణ ఏర్పడగా.. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అమరవీరుల కుటుంబాలకు అన్యాయం జరిగిందని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. గురువారం కొత్తపేట చౌరస్తాలో తరంగా ఫౌండేషన్ చైర్మన్ సిల్వేరు వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానంతో అమరుడైన సిరిపురం యాదయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మధు యాష్కి హాజరై యాదయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పదాన్ని ఉపయోగించుకొని కెసిఆర్ కుటుంబం పదేళ్ల దోపిడీ చేసిందన్నారు. వారు రాజకీయంగా ఎదిగారే తప్పా, అమరవీరుల కుటుంబాలకు చేసిందేమి లేదన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ కోసం ఉద్యమించిన గద్దర్, పాశం యాదగిరి, జయరాజ్ తదితర ఎంతోమంది ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ స్థలం, ఆర్థిక సాయం అందించిందన్నారు. ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ డైరక్టర్ బబ్బూరి ఆనంద్‌కుమార్‌గౌడ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, దాము మహేందర్‌యాదవ్, వేణుగోపాల్‌యాదవ్, బుడ్డ సత్యనారాయణ, దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అంతటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థిని చితకబాదిన ప్రిన్సిపాల్



**ప్రజాపక్షం/కొందుర్గు:** టిఫిన్ తింటూ వడ కింద పడేశాడని పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని చితకబాదిన సంఘటన మండల కేంద్రం శివారులోని గురుకుల పాఠశాలలో జరిగింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు... మండల కేంద్రం శివారులోని టిజిఎస్‌డబ్ల్యుఆర్ పాఠశాల, కళాశాలలో గురువారం ఉదయం విద్యార్థులకు టిఫిన్‌లో భాగంగా వడ పెట్టారు. 9వ తరగతి చదువుతున్న సందీప్ అనే విద్యార్థి వడను తింటూ ఉండగా, తనకు కడుపు నొప్పి వస్తుందని, ప్లేట్‌లో మిగిలిన వడను కింద పడేయడానికి వెళ్తుండగా, అటుగా వచ్చిన ప్రిన్సిపాల్ ఖుర్షిద్ చూసి వడను తినమని చెప్పాడు. సందీప్ తనకు వడ తినడం ఇష్టం లేదని చెప్పడంతో ఆగ్రహం చెందిన ప్రిన్సిపాల్ విద్యార్థిని జుట్టుపట్టుకొని కట్టెతో కొట్టాడు. దీంతో సందీప్ వీపుపై వాతలు వచ్చాయి. ఈ విషయం విద్యార్థి తన తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలుపడంతో వారు హుటాహుటిన కొందుర్గులోని పాఠశాలకు చేరుకొని ప్రిన్సిపల్‌ను ఈ విషయం గురించి ప్రశ్నించారు. విషయాన్ని తెలుసుకున్న పాత్రికేయులు పాఠశాలకు వెళ్లి ఈ విషయం గురించి, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

**కింద పడేసిన తొక్కలు కూడా తినిపిస్తాడు...** అన్నం తినగా ప్లేట్‌లో మిగిలిన కూరగాయల తొక్కలు, టమాట తొక్కలు కింద పడవేస్తే, వాటిని తినాలని ప్రిన్సిపాల్ అంటారని, తినక పోతే తమను కొడతాడని, తినే సమయంలో వెనుక నుంచి వచ్చి, వీపుపై మోకాలుతో వత్తుతు తినాలని, లేకపోతే కొడతానని బెదిరిస్తాడని విద్యార్థులు ఆరోపించారు.

**విద్యార్థులు అన్ని పోషకాలు తినాలని చెపుతాను...** ఈ విషయం గురించి ప్రిన్సిపాల్ ఖుర్షిద్‌ను వివరణ కోరగా విద్యార్థులకు అన్ని పోషకాలు అందాలని, మొత్తం తినమని చెపుతానన్నారు. గురువారం సందీప్ అనే విద్యార్థిని కొట్టడం తనది పొరపాటని అతడి తల్లి దండ్రులకు చెప్పానన్నాడు.

**పిల్లలను ఇలా కొడితే ఎలా..** తమ పిల్లలు చదువుకొని ప్రయోజకులుగా మారుతారని, ప్రభుత్వపాఠశాలకు పంపితే, ఇలా వాతలు వచ్చేటట్లు కొడితే ఎలా అంటూ సందీప్ తల్లిదండ్రులు యాదయ్య, మహేశ్వరి ప్రశ్నించారు. చదువుకోలేదని కొట్టడంలో అర్థం ఉంటుందని, ఇష్టం లేకున్నా ప్లేట్‌లో ఉన్నదంతా తినాలని కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాఠశాలలో జైలు వాతావరణాన్ని తమ పిల్లలకు చూయిస్తే ఎలా అంటూ వారు ప్రశ్నించారు. ప్రిన్సిపాల్‌పై ఉన్నతాధికారులు విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని లేకపోతే ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

**ఎమ్మెల్యే తనిఖీ చేసిన మరుసటి రోజే..** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురుకుల పాఠశాలను, కళాశాలను బుధవారం ఆతనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఏవైనా సమస్యలుంటే తనకు నేరుగా తెలుపాలని, వెంటనే పరిష్కారం చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చి ఒక్క రోజు కూడా గడువకముందే, ప్రిన్సిపాల్ ఓ విద్యార్థిని ఇష్టానుసారంగా చితకబాదడం చర్చనీయంశంగా మారింది.

## పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ.25లక్షల విరాళం

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** పేద విద్యార్థులకు కార్పొరేట్ తరహాలో విద్యను అంధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి రూ.25లక్షల విరాళం చెక్కును వెంకటేశ్వర హ్యచరీస్ యాజమాన్యం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విరాళం అందజేసిన వెంకటేశ్వర హ్యచరీస్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హ్యాచరీస్ జనరల్ మేనేజర్ కేజీ ఆనంద్, ఫైనాన్షియల్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, అల్వాల్‌రెడ్డి, రవికుమార్, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### పట్టభద్రులు, టీచర్ ఎంఎల్‌సి ఎన్నికల్లో

## బిసి అభ్యర్థుల గెలుపు తథ్యం

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో బిసి అభ్యర్థుల గెలుపు తథ్యం అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ ఎన్నికలు 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సెమీ ఫైనల్ అని, ఇవి రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయని పేర్కొన్నారు. బిసి అభ్యర్థులను చట్ట సభల్లోకి పంపటం ఖాయమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి పట్టభద్రులు, ఉపాధ్యాయులు అగ్రకుల పార్టీలతో విసిగిపోయారన్నారు. బహుజనులంతా ఎంఎల్‌సి బిసి అభ్యర్థులు ప్రసన్న హరికిషన్, పూల రవీందర్, కొమురయ్యలను భారీ మెజార్టీతో గెలిపించి, చరిత్ర సృష్టించబోతున్నారని తెలిపారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి ఉపాధ్యాయ సంఘం (బిసిటియు) డైరీ–2025 ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయనతోపాటు బిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ సోషల్ జస్టిస్ డే నాడే బిసిటియు డైరీని ఆవిష్కరించడం ఆనందంగా ఉన్నదన్నారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల సాధనకు, క్రీమీలేయర్ ఎత్తివేత, ఇడబ్ల్యూఎస్ రిజర్వేషనకు వ్యతిరేకంగా పోరాడామని తెలిపారు. పార్టీ అధ్యక్షుడిగా, సిఎం అభ్యర్థిగా, ఎంఎల్‌సి ఎన్నికల్లో బిసి అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తేనే బిఆర్‌ఎస్‌కు మనుగడ అని, లేకపోతే పూర్తిస్థాయిలో ఆ పార్టీని బిసిలు బొందపెట్టడం ఖాయమని హెచ్చరించారు. బిసిటియు రాష్ట్ర అధ్యక్షుడు సుంకరం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిరంజీవులు, బిసి కులాల సంఘం జెఎసి చైర్మన్ కుందారపు గణేశ్‌చారి, బాల్‌రాజ్‌గౌడ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, బిసి ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి రమ, బిసిటియు నేత చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం యాదయ్యకు నివాళి

**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానంతో అమరుడైన సిరిపురం యాదయ్య అమరుడని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం సిరిపురం యాదయ్య వర్ధంతిని సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి భాస్కర్‌రెడ్డి హాజరై యాదయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువ కిశోరం యాదయ్య త్యాగం మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బోయిన మహేందర్‌యాదవ్, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, నల్లంకి ధన్‌రాజ్‌గౌడ్, చిక్కుళ్ల శివప్రసాద్, బండి మదుసూదన్, గటల రవీంద్ర, తల్లాటి రమేష్‌నేత, శ్రీశైలం, నరసింహ, ఇమ్రాన్‌అలీ, పెద్దపూర సైదులు, నయీం, జంగారెడ్డి, శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

**కొమటిరెడ్డి గోపాల్‌రెడ్డి నివాళి...** తెలంగాణ రాష్ట్రం కోసం సిరిపురం యాదయ్య చేసిన త్యాగం వెలకట్టలేనిదని పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మండలి జాతీయ సలహాదారుడు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, లోటస్‌ల్యాప్ విద్యాసంస్థల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కొత్తపేటలో నిర్వహించిన యాదయ్య వర్ధంతిలో గోపాల్‌రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.





## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/తాండూరు:అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్ప వని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి హెచ్చరించారు. బుధవారం సాయంత్రం యాలాల మండల పరిధి కాగ్నా నది ఇసుక రీచ్ పాయింట్లను స్థానికి డిఎస్పీ బాలకృష్ణారెడ్డితో కలసి పరిశీలించారు. ప్రభుత్వమే నేరుగా అవసర మైన వారికి ఇసుకను తక్కువ ధరకు అందించేందుకు ముందుకు వచ్చిం దని, అందులో భాగంగా యాలాల మండల పరిది కోకట్ వాగు పరిసరాలలో ఇసుక రీచ్ పాయింట్లను ఏర్పాటు చేసేందుకు పరిశీలించినట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో యాలాల ఎస్ఐ గిరి ఉన్నారు.

# మహానగరి

## పాఠశాల రికార్డుల పరిశీలన

ప్రజాపక్షం/దోమ: దోమ మండల పరిధిలోని బొంపల్లి పాఠశాలను గురువారం మండల విద్యాధికారి వెంకట్ సందర్శించిపలు రికార్డులను పరశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మిడ్ లైన్, ఆన్‌లైన్ ఎంట్రీ,అపార్ ఐడి జనరేషన్ వందశాతం పూర్తి చేయాలన్నారు. పెండింగ్ వర్క్ సమాచారం బడి బయటి పల్లిల సమాచారం మీ స్కూల్ లోనెల నుండి బడికి రాని విద్యార్థుల సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అధించాలని పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం భూ స్థలాలు : కలెక్టర్ గౌతం

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి : మేడ్చల్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి పలు మండలాల్లో భూ స్థలాల వివరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలను మ్యాప్‌ల ద్వారా గురువారం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఫ్లాగ్ షిప్ స్కీమ్ కమిషనర్ కమిషనర్ శశాంక్‌కు సమగ్రంగా తెలియచేసారు. కూకట్ పల్లిలోని సర్వే నంబర్ 1009లోని హౌజింగ్ బోర్డు స్థలాలు, కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో సర్వే నంబర్ 220 లోని 20 ఎకరాల ప్రభుత్వ స్థలం,కాప్రా మండలంలోని జవహర్‌నగర్‌లోని సర్వే నంబరు 12లోని 20ఎకరాల స్థలాలను ఇప్పటికే పరిశీలించామంటూ మ్యాప్‌ల ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలియచేసారు. మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాంప్రకాష్, కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, కూకట్‌పల్లి తహసీల్దార్ స్వామి, కాప్రా తహసిల్దార్ సుచరిత, తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో సిసి రోడ్లు

ప్రజాపక్షం/మల్కాజిగిరి : మల్కాజిగిరి డివిజన్‌లోని ఆంధ్ర బ్యాంకు నుండి వెస్ట్ శ్రీకృష్ణనగర్ వరకు రూ.15 లక్షల వ్యయంతో కొనసాగుతున్న సిసి రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అవసరమైన సిసి రోడ్లను 80శాతానికి పైగా పూర్తిచేసామని, డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఎక్కడా మట్టి రోడ్డు అనేది కనపడకుండా సిసి రోడ్లు వేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## వైద్యానికి రూ.లక్ష సిఎం రిలీఫ్ ఫండ్

ప్రజాపక్షం/మల్కాజిగిరి : ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అవసరమైన చికిత్సలకోసం పేద కుటుంబీకులు వినియోగించుకోవచ్చని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి తెలిపారు. గౌతంనగర్ డివిజన్‌లోని యాదవనగర్ ప్రాంతానికి చెందిన రవితేజకు అవసరమైన వైద్యానికి ఆర్థిక సాయం కావాలని చేసుకొన్న ధరఖాస్తు మేరకు మంజూరైన లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కల్సి గురువారం అందచేసారు.

## గురుకుల్ కళాశాలను కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం

ప్రజాపక్షం/ఘట్‌కేసర్ : గురుకుల్ జూనియర్ కళాశాల, హైస్కూల్‌ను కలిసికట్టుగా అభివృద్ధి చేద్దామని మాజీ సర్పంచ్ జన చైతన్య సేవా సమితి వ్యవస్థాపకుడు అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నారు. గురుకుల్ జూనియర్ కళాశాలను, హైస్కూల్ ను పూర్వవైభవము తీసుకొని రావాలని అన్ని రాజకీయ పార్టీల మున్సిపల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి లోట్టి ఈశ్వర్, టీడీపి అధ్యక్షులు వేముల జంజీవ గౌడ్, సిపిఎం అధ్యక్షులు చితల యాదయ్యలతో అభివృద్ధి చేద్దామని ఏకాభిప్రాయంతో ముందుకు వచ్చారు. గురుకుల్ కళాశాలను అభివృద్ధి చేయాలని అబ్బసాని యాదగిరి యాదవ్ గత 21రోజుల నుండి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలుకొని వివిధ శాఖల మంత్రుల వరకు ఉత్తరాలు పోస్టు ద్వారా పంపియడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, బచ్చు నగేష్, సిపిఎం నాయకురాలు సబిత, తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్యలను మెరుగుపరచాలి

### కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/అల్వాల్ : అల్వాల్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆనందరావు నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తక్షణమే డ్రైనేజీ సమస్య మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. అనంత రం చిన్నరాయన చెరువులో అంటమాలజిస్ట్ ఏఈ అనిల్ కుమార్‌తో కలిసి మస్కిటో లావా సైడ్ బాల్స్‌ను వేశా రు. వివిధ కాలనీల పరిసర ప్రాంతాలకు దోమల నుండి విముక్తి చెందడానికి పలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డిఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, జలమండలి మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, రాజు, రామారావు కాలనీ అధ్యక్షులు హరిబాబు, వాసు, శ్రీశైలం, శర్మ, స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యం కోసం క్రీడలు, వ్యాయామం

### స్పీకర్ ప్రసాద్‌కుమార్



ప్రజాపక్షం/వికారాబాద్‌ప్రతినిధి: వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి ప్రసాద్‌కుమార్ గడ్డ మైసమ్మ జాతరలో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద 30లక్షలతో నిర్మించిన నూతన సిసిరోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఆనంద్, గ్రామస్తులు, తదితరులు పాల్గోన్నారు. అనంతరం వికారాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న 34వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాల బాలికల కబడ్డి చాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ యువకులకు, విద్యార్థులకు విద్యతోపాటుగా ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనది అని అన్నారు. ప్రతి ఒక్కరు మంచి ఆరోగ్యం కోసంరోజులో కొంత సమయాన్ని క్రీడలు, వ్యాయామం కోసం కేటాయించాలని అన్నారు. క్రీడలవల్ల శారీరకంగా, మానసికంగా శక్తి సామర్థ్యా లు పెరుగుతాయి, కలిసి ఆడడం వలన క్రీడాకారులలో నాయకత్వ లక్షణాలు వస్తాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడలకు సంబంధించిన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర, దేశ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని, వికారాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆటలో గెలు పు ఓటమిలు సహజం, రెండింటిని సమానంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమహిపాల్‌రెడ్డి, కిషన్‌నాయక్, పరుశురామ్. ఆనంద్, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, రత్నరెడ్డి, మురళి, రమేష్, వెంకట్‌రెడ్డి లు పాల్గోన్నారు.



## కాంగ్రెస్‌లో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకం

### తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్



ప్రజాపక్షం/బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్ అన్నారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ నేతృత్వంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఘట్టుపల్లిలో సోనియమ్మ కుటీరం యువ క్రాంతి భునియాద్ శిక్షణ కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యువజన నాయకులకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ సర్టిఫికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుకుగా ఉంటారో వారికి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పథకాలను చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. యువత, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడయ ఉదయ్ భాను చిబ్, యూత్ కాంగ్రెస్ జాతీయ ఇంచార్జ్ కృష్ణ ఆల వారు, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,యువజన నాయకులు పాల్గొన్నారు.

## ‘నేడు’ పోలేపల్లి జాతరకు సిఎం రేవంత్

### పనులు పర్యవేక్షించిన మల్టీజోన్ ఐజి సత్యనారాయణ, కలెక్టర్ ప్రతీక్ జైన్



ప్రజాపక్షం/కొడంగల్ : ఈ ఆలయం అంటే ముఖ్యమంత్రికి సెంటిమెంట్. తన రాజకీయ చరిత్ర లో అమ్మవారిని దర్శించుకున్న తరువాతనే ఏ కార్యక్రమం అయినా మొదలు పెట్టెవారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తొలిసారిగా అమ్మవారిని దర్శించుకోనున్నారు. దుద్యాల్ మండల పరిధిలోని పోలేపల్లి ఎల్లమ తల్లి జాతర ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. శుక్రవారం అమ్మవారిసిడే కార్యక్రమం ఉండటంతో రేవంత్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకోనున్నారు. అందుకు ఆలయ అధికారులు, జిల్లా కలెక్టర్, పోలీసు యంత్రాంగం ముందస్తుగానే అప్రమత్తం అయ్యారు. గురువారం జాతరకు వచ్చే భక్తులకు తాగునీరు. స్నానాల గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కంట్రోల్ రూమ్‌లతో పాటు నాలుగు స్థలాలలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిలు పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదేశాలు జారీ చేశారు. ఉమ్మడి పాలమూర్ జిల్లాతో పాటు నూతనంగా ఏర్పడిన వికారాబాద్ జిల్లాలో అతిపెద్ద జాతర కావడం లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ సమక్షంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. వారంరోజుల పాటు జరిగే ఉత్సవాలలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ముందుంటారని పేర్కొన్నారు. నిరంతర విద్యుత్‌కోసం నాలు గు ట్రాన్స్‌ఫార్మర్‌లు, హైమా ట్స్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా 6 వైద్య శిబిరాల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైతే 108 వాహనాలు కూడా అందుబాటులో ఉంటాయని వైద్యులు, వైద్య సిబ్బంది 24 గంటల పాటు సేవ లో ఉంటారని తెలిపారు. ఎల్లమ్మ తల్లీ జాతరకు మహారాష్ట్ర, కర్ణాటక, ఏపి, తెలంగాణలోని పలు ప్రాంతాలను నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్నాయని సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి హెలిఫ్యాడ్ ప్రాంగణాన్ని ఐజి సత్యనారాయణ పరిశీలించారు. నేడు మధ్యాహ్నం 2 గంటలకు రేవంత్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకోనున్నారని అందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. లగచర్ల, పోలేపల్లి, హకీంపేట, రోటిబండతాండ, పులిచెర్లతాండలలో ఇటీవల జరిగిన ఘటనల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ కమిటి సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, ట్రైని కలెక్టర్ ఉమాహారతి, కడ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, దేవాలయం ఈవో రాంజేందర్‌రెడ్డి, ఆలయ కమి టి చైర్మెన్ జయరాములు, డిపిఓ జయసుద, ఎలక్ట్రిసిటి ఎస్ ఈ లీలావతి, డిప్యూటి డిఎంహెచ్‌వో రవీంద్రయాదవ్, పరిగి డిఎస్‌పి శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్‌రెడ్డి, కొడంగల్ తహశీల్దార్ విజయ్‌కుమార్, దుద్యాల్ తహశీల్దార్ కిషన్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## కార్యాచరణతో పరీక్షలకు సిద్ధం కావాలి

### జిల్లా విద్యాధికారి రేణుకాదేవి

ప్రజాపక్షం/పరిగి: పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల1 ను జిల్లా విద్యాధికారి రేణుకాదేవి సందర్శించి ,ప్రిఫైనల్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులతో మాట్లడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రణాళికా బద్ధమైన కార్యాచరణతో చదువుకోవాలని మంచి ఫలితాలను తీసుకురావాలని సూచించారు. ఎవ్వరు కూడా చదువులో నిర్లక్ష్యం చేయకుండా అందరూ ఉత్తీర్ణులు అవ్వాలని కోరారు. చదువులో వెనుకంజలో ఉన్న విద్యార్థును పాఠశాల ఉపాధ్యాయులు ఉత్తీర్ణులయ్యే విధంగా చూడాలని అన్నారు. పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి కూడా ఉత్తీర్ణులుయ్యేటట్లు ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

## మూడుచింతలపల్లిలో జాబ్‌మేళా

ప్రజాపక్షం/శామీర్‌పేట: మూడుచింతలపల్లిలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గీతారెడ్డి గురువారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ 24న సోమవారం, ఉదయం 10 గంటలకు మూడుచింతలపల్లి గ్రామపంచాయతిలో జాబ్‌మేళాను నిర్వహిస్తామని మండలంలోని యువ తీ, యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఇజిఎంఎస్ సహకారంతో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాలో ప్రముఖ ప్రైవేట్ కంపెనీలు పాల్గొని వివిధ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని చెప్పారు. పదవ తరగతి ఆపైన ఎదైన డిగ్రీ కల్గి ఉండాలన్నారు. వయస్సు 18 నుంచి 30 వరకు ఉండాలని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలకు ఫోన్‌నెంబర్ 6281739511 సంప్రదించాలన్నారు.





## విజ్ఞాన్ జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో ఉచిత కంటి పరీక్షా శిబిరం

ప్రజాపక్షం/ నిజాంపేట్ : నగరంలోని మధురానగర్‌లోని విజ్ఞాన్ జ్యోతి పబ్లిక్ స్కూల్‌లో ఉచిత కంటి పరీక్షా శిభిరం జరిగింది. సంకర కంటి ఫౌండేషన్ వారు ఫీనిక్స్ ఫౌండేషన్ సహకారంతో సంయుక్తంగా పరిక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో సుమారు రెండు వేల మంది విద్యార్థులు కంటి పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజ్ఞాన్ జ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరికి నేత్రాలు ఎంతో కీలకమని, అన్ని దానాల్లో కెల్ల నేత్ర దానం చాలా గొప్పదని అన్నారు. కళ్లను ఎంత జాగ్రత్తగా ఉంచుకుంటే అంత వెలుగులనిస్తుందని తెలిపారు. ఆరోగ్యంతో పాటు కళ్లను ఆరోగ్యంగా చూసుకోవాలని సూచించారు.

విజ్ఞాన్ జ్యోతి సభ్యుడు తారాచంద్ మాట్లాడుతూ కంటి చూపు, కంటి ఆరోగ్య సంరక్షణ చిన్న వయస్సు నుండే ఎంతో ముఖ్యమని అన్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లో విరివిగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అరుణకుమారి, పాఠశాల చైర్ పర్సన్ కృష్ణప్రసాద్, ఫీనిక్స్ ఫౌండేషన్ ట్రస్టీలు చుక్కపల్లి ఆకాశ్, చుక్కపల్లి అవినాష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులు షురూ..

ప్రజాపక్షం ఎఫెక్ట్

ప్రజాపక్షం/శామీర్‌పేట: ‘తూంకుంట మున్సిపల్ పోతాయిపల్లిలో సిసి రోడ్డు వేసేదెన్నడో.. అలాగే కంకర పరిచారు.. పనులు మరిచారు’ అను వరుస శీర్షికలను ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించగా స్పందించిన మున్సిపల్ అధికారులు సిసి రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. గత రెండు నెలలుగా ప్రధాన రోడ్డుపై కంకర పోసి వదిలేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా ప్రజాపక్షం దినపత్రికలో కథనం ప్రచురించడంతో అధికారులు స్పందించి సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. దీంతో పోతాయిపల్లి మాజీ కౌన్సిలర్ హరిబాబు, గ్రామస్థులు ప్రజాపక్షం దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆరోగ్య భద్రతనిచ్చేది సిఎం సహాయ నిధి

ప్రజాపక్షం/ నిజాంపేట్ : ఆరోగ్య భద్రతనిచ్చేది సిఎం సహాయ నిధి అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని దండమూడి ఎన్‌క్లేవ్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రామారావుకి రెండు లక్షలు, శ్రీనాథ్‌కు రెండు లక్షల చెక్కులను ఎమ్మెల్యే కెపి వివేక్ అందజేశారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నిరుపేదలకు వరంగా సిఎం రిలీఫ్ ఫండ్ పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపేందర్‌కు డాక్టరేట్ పురస్కారం

ప్రజాపక్షం/ఘట్‌కేసర్ : సామాజిక సేవకుగాను దివ్యాంగుడు అయినా ఉన్నత విద్యావంతుడు ఉపేందర్‌కు గౌరవ డాక్టరేట్ పురస్కారం డాక్టర్ ఆలూరి విల్సన్ చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టరేట్ ఇవ్వడం సంతోషంగా ఉందని ప్రముఖ సినీ హీరో చింతకుంట మాణిక్యరావు అన్నారు. నగరంలోని త్యాగరాయ గాన సభ కళావేదికలో జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ గట్టు మీద రామచిలకవే అనే సంగీత అవార్డు అందజేయడం ఆనందంగా ఉన్నదని మాణిక్యరావు అన్నారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత మొక్క ఉపేందర్ మాట్లాడుతూ తనకు ఇంతటి గౌరవ డాక్టరేట్ పురస్కార సత్కారాన్ని షీల్డ్ ప్రశంసాపత్రాన్ని అందించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు నా చుట్టూ ఉన్న సమాజమే నన్ను ముందుకు నడిపిస్తుందని అందుకు నాకు ఇచ్చిన గౌరవ డాక్టరేట్ ఒక గొప్ప నిదర్శనమని ఉపేందర్ తెలిపారు.



## మజీద్‌లు, ఈద్గాలకు మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాపక్షం/మల్కాజిగిరి : రంజాన్ మాసం సందర్భంగా మల్కాజిగిరిలోని మజీద్‌లు, ఈద్గాలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని నియోజకవర్గ మజీద్ కమిటి సభ్యులు కోరారు. ఈ మేరకు జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటి కమిషనర్ రాజును గురువారం కల్సి వినతిపత్రం సమర్పించారు. మల్కాజిగిరిలో 39 మజీద్‌లు, ఈద్గాలు ఉన్నాయని, రంజాన్ మా సం ప్రారంభమవగానే ప్రార్థనల కోసం ప్రతి రోజు పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, ఎలాంటి ఎబ్బందులు తలెత్తకుండా పార్కింగ్, మంచి నీరు లాంటి సౌకర్యాలు కల్పించాలని, వీటితో పాటు ఆయా రహదార్లలో అవసరమున్న ప్రాంతాల్లో మరమ్మత్తు పనులు పూర్తి చేయాలన్నారు. మజీద్ కమిటి ప్రతినిధులు ఇబ్రహీం, ఉస్మాన్, నవాబ్, సజ్జాద్, ఎండి అహ్మద్‌లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎల్‌ఒసి

### తాండూరు ఎంఎల్ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి



ప్రజాపక్షం/తాండూరు:అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి కింద ఎల్‌ఒసిని తాండూరు ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి అందజేశారు. నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాండూరు పట్టణ పరిధి ఇందిరానగర్‌కు చెందిన ఫరానబేగంకు వైద్య సేవలు అందించాడనికి రూ.2లక్షల 50వేల ఎల్‌ఒసి మంజూరు చెయంచిన ఎంఎల్ఏ మనోహర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్‌ఒసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య ఉన్నారు.

## క్రీడ




భారత ఓపెనర్ శుభ్‌మన్ గిల్ కెరీర్‌లో ఇది 8వ శతకం

ఛాంపియన్స్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ సెంచరీ..



# బంగ్లాపై భారత్ విజయం

ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది

231 పరుగులు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్ వేటను టీమిండియా ఘనంగా ఆరంభించింది. గురువారం బంగ్లాదేశ్‌తో ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముందుగా బౌలింగ్‌లో మహమ్మద్ షమీ 5 వికెట్లతో నిప్పులు చెరగగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్ శతక్కొట్టాడు. మిగతా బ్యాటర్లు విఫలమైనా.. ఆఖరివరకు క్రీజులో నిల్చొని విజయాన్నందించాడు.
ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 49.4 ఓవర్లలో 228 పరుగులకు కుప్పకూలింది. టౌహిద్ హృదయ్(118 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులతో 100) సెంచరీతో రాణించగా.. జాకెర్ అలీ(114 బంతుల్లో 4 ఫోర్లతో 68) హాఫ్ సెంచరీతో అతనికి అండగా నిలిచాడు. భారత బౌలర్లలో మహమ్మద్ షమీ(5/53) ఐదు వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించగా.. హర్షిత్ రానా(3/31) మూడు, అక్షర్ పటేల్(2/43) రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 46.3 ఓవర్లలో 4 వికెట్లకు 231 పరుగులు చేసి గెలుపొందింది. శుభ్‌మన్ గిల్(129 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 101 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రోహిత్ శర్మ(36 బంతుల్లో 7 ఫోర్లతో 41), కేఎల్ రాహుల్(47 బంతుల్లో ఫోర్, 2 సిక్సులతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్ రెండు వికెట్లు తీయగా.. టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్ తలో వికెట్ పడగొట్టారు.

### అదిరిపోయే ఆరంభం..

సాధారణ లక్ష్యచేధనకు దిగిన భారత జట్టుకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆరంభంలో కాస్త ఆచితూచి ఆడినా..ఆ తర్వాత వరుస బౌండరీలతో విరుచుకుపడ్డారు. తంజిమ్ హసన్ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ కొట్టిన పుల్ షాట్ సిక్సర్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. దూకుడుగా ఆడే క్రమంలో టస్కిన్ అహ్మద్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ ఔటయ్యాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### శుభ్‌మన్ గిల్ సెంచరీ..

పవర్ ప్లే అనంతరం భారత పరుగుల వేగం తగ్గింది. పిచ్ నెమ్మదిగా మారడంతో విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ పరుగులు చేసేందుకు ఇబ్బంది పడ్డారు. కోహ్లీ అయితే 35వ బంతిని బౌండరీకి తరలించాడు. ఆ వెంటనే లెఫ్టార్మ్ స్పిన్నర్ రిషద్ హొస్సేన్ బౌలింగ్‌లో కోహ్లీ(22) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి అయ్యర్ రాగా.. శుభ్‌మన్ గిల్ 69 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేగంగా పరుగులు చేయాలనే ప్రయత్నంలో శ్రేయస్ అయ్యర్(15), అక్షర్ పటేల్(8) ఔటయ్యారు. కేఎల్ రాహుల్‌తో కలిసి ఆచితూచి ఆడిన శుభ్‌మన్ గిల్ 125 బంతుల్లో సెంచరీ సాధించడంతో పాటు విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. కేఎల్ రాహుల్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను జకెర్ అలీ నేలపాలు చేయడం టీమిండియాకు కలిసొచ్చింది. సిక్సర్‌తో రాహుల్ ఈ మ్యాచ్‌ను ముగించడం విశేషం.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అరంగేట్ర మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్ అవకాశం చేజారడంపై

### రోహిత్ తప్పు లేదు.. అంతా నా దురదృష్టం: అక్షర్ పటేల్

టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ హుందాగా స్పందించాడు. ఇందులో కెప్టెన్ రోహిత్ శర్మ తప్పిదం ఏ మాత్రం లేదని, అంతా తన దురదృష్టమేనని చెప్పాడు.

### జకెర్ భాయ్.. చెల్లుకు చెల్లు!

రాహుల్ క్యాచ్ డ్రాప్‌పై రోహిత్ రియాక్షన్ వైరల్!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు సంబంధించిన ఓ ఫన్నీ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌కు సంబంధించిన ఈ వీడియో నెటిజన్లు ఆకట్టుకుంటుంది. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ సునాయస క్యాచ్‌ను బంగ్లాదేశ్ ప్లేయర్ జకెర్ అలీ నేలపాలు చేయగా.. రోహిత్ శర్మ తనదైన శైలిలో స్పందించాడు. అతని రియాక్షన్ టీవీ కెమెరాల్లో కనిపించింది. 'నేను నీ క్యాచ్ వదిలేసా.. నువ్వు బ్యాటర్ క్యాచ్ వదిలేసావ్.. చెల్లుకు చెల్లు'అని రోహిత్ ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. ఈ రియాక్షన్‌ను చూసి కామెంటేటర్లు నవ్వుకున్నారు. అతని రియాక్షన్‌ను వివరించారు. భారత ఇన్నింగ్స్ టస్కిన్ అహ్మద్ వేసిన 37వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ రెండో బంతిని టస్కిన్ అహ్మద్ ఓవర్ పిచ్డ్‌గా వేయగా.. రాహుల్ స్క్వేర్ లెగ్ సైడ్ వైపు భారీ షాట్ ఆడాడు.

## రీల్



### ఫ్లైట్‌లో వివాహ వార్షికోత్సవం..

ఫోటోలు పంచుకున్న చిరంజీవి

అగ్ర కథానాయకుడు చిరంజీవి, సురేఖ దంపతుల వివాహ వార్షికోత్సవం నేడు. తమకు ఎంతో ప్రత్యేకమైన ఈరోజును ఫ్లైట్‌లో ఆత్మీయులు, స్నేహితుల సమక్షంలో చిరంజీవి దంపతులు సెలబ్రేట్ చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను ఆయన ఎక్స్ వేదికగా షేర్ చేశారు. స్నేహితుల సమక్షంలో పెళ్లి రోజును సెలబ్రేట్ చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. వేడుకల్లో భాగంగా దుబాయ్‌కు వెళ్తున్నట్లు చెప్పారు. 'నా కలల జీవిత భాగస్వామిగా సురేఖ నా జీవితంలోకి అడుగు పెట్టినందుకు నేనెప్పుడూ అదృష్టంగా ఫీలవుతుంటా. ఆమే నా ధైర్యం, నమ్మకం. ప్రపంచంలో తెలియని ఎన్నో గొప్ప విషయాలను కనుగొనేందుకు ఎల్లప్పుడూ సాయం చేస్తుంటుంది. ఆమె ఉనికి అద్భుతమైన ప్రేరణని ఇస్తుంది. ఆమె అంటే నాకెంత ఇష్టమో తెలియజేసేందుకు ఈ క్షణాలను సద్వినియోగం చేసుకుంటున్నా. థాంక్యూ మై సోల్‌మేట్ సురేఖ!!. మాకెంతో ప్రత్యేకమైన ఈ రోజున విషెస్ చెప్పిన కుటుంబసభ్యులు, స్నేహితులు ఆత్మీయులకు ధన్యవాదాలు' అని చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఫ్లైట్ జర్నీలో చిరంజీవి దంపతులతో నాగార్జున, అమల, నమ్రత, తదితరులు ఉన్నారు. చిరంజీవి దంపతులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి విషెస్ చెప్పారు.



### ఒంటరితనం భయంకరంగా ఉంటుంది: సమంత

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత తనకు సంబంధించిన విశేషాలను అభిమానులతో పంచుకుంటుంటారు. విహారయాత్రల గురించి షేర్ చేస్తుంటారు. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం ఉన్న సోషల్ మీడియా యుగంలో మూడు రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు తెలిపారు. ఆ అనుభవాన్ని తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'మూడు రోజులు మౌనంగా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్‌సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి'' అంటూ అభిమానులకు సూచనలిచ్చారు. తన జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది.



### ఆ రెండు భాషల్లో పాటలు పాడటం కష్టం

– శ్రేయాఘోషల్

సినిమాల్లో పాటలతోనే కాకుండా వరుస లైవ్ మ్యూజికల్ కాన్సరట్స్‌తో సంగీత ప్రియులను అలరిస్తున్నారు ప్రముఖ గాయని శ్రేయాఘోషల్. గతేడాది నవంబర్‌లో హైదరాబాద్ వేదికగా తన బృందంతో కలిసి లైవ్ కాన్సర్ట్ నిర్వహించిన ఆమె త్వరలో చెన్నై, కోయంబత్తూర్‌లో జరగనున్న ఈవెంట్స్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా చెన్నైలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆమె పాల్గొన్నారు. మ్యూజిక్ అంటే తనకెంతో ఇష్టమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులు తన పాటలను విశేషంగా ఆదరించడం సంతోషంగా ఉందని చెప్పారు. మిగిలిన అన్ని భాషలతో పోలిస్తే మలయాళం, తమిళంలో పాటలు పాడటమే తనకు ఒకింత కష్టంగా ఉంటుందని తెలిపారు. ఆయా భాషల్లో పాటలు పాడేందుకు కాస్త ఎక్కువగా సమయం తీసుకుంటానని అన్నారు. అనంతరం ఆమె అభిమానుల కోసం 'మున్బే వా ఎన్ అన్బే వా' పాటను ఆలపించారు. చెన్నై వేదికగా మార్చి 1వ తేదీన, కోయంబత్తూర్‌లో మార్చి 15న ఆమె కాన్సర్ట్ జరగనుంది.

### ఇకపై మంచి సినిమాలే చేస్తా : విశ్వక్ సేన్



'మాస్ కా దాస్' విశ్వక్ సేన్ ఇటీవల 'లైలా' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాను దర్శకుడు రామ్ నారాయణ్ డైరెక్ట్ చేయగా ఈ మూవీ కంటెంట్ పరంగా వీక్‌గా ఉండటంతో ప్రేక్షకులు ఈ చిత్రాన్ని రిజెక్ట్ చేశారు. దీంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర కొద్దిరోజులకే ఫేడవుట్ అయిపోయింది. ఇక ఈ సినిమాపై విశ్వక్ మంచి హోప్స్ పెట్టుకున్నాడు. కానీ ఫలితం దారుణంగా రావడంతో ఆయన తాజాగా దీనిపై స్పందించాడు. విశ్వక్ తన అభిమానులను ఉద్దేశించి తాజాగా ఓ ప్రకటన విడుదల చేశాడు. తాను చేసే సినిమాలపై నమ్మకంతో ఇంతకాలం తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. గత కొంతకాలంగా తన నుంచి మంచి సినిమాలు రావడం లేదని అభిమానులు అంటున్నారని.. వారి మాటలను తాను గౌరవిస్తున్నానని.. ఇకపై తాను చాలా జాగ్రత్తగా కథలు ఎంచుకుంటానని.. ఎలాంటి వల్గారిటీ లేని కామెడీ చేస్తానని విశ్వక్ పేర్కొన్నాడు. తన సక్సెస్‌తో పాటు ఫెయిల్యూర్స్‌లోనూ తోడున్న అభిమానులకు తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని విశ్వక్ ఈ సందర్భంగా తెలిపాడు.




## బిజెపి పాలనలో మరింత పెరిగిన అసమానతలు

విప్లవ యోధుడు భగత్‌సింగ్ మేనల్లుడు జగ్మోహన్ సింగ్ ఆందోళన

ప్రజాపక్షం/హైదరాబాద్: నాటి బ్రిటీష్ కాలంలో ఉన్న ఆర్థిక అసమానతల కంటే ప్రస్తుత బిజెపి పాలనలో మరింత అసమానతలు పెరిగాయని విప్లవ యోధుడు భగత్‌సింగ్ మేనల్లుడు, పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్షాల ఐక్యత విషయంలో శ్రీలంక, లాటిన్ అమెరికా నుంచి భారతదేశంలోని వామపక్షాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. సంక్షోభంలోనే వామపక్షాల ఐక్యత అవసరమన్నారు.''యాభై ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం'' రెండు రోజుల సదస్సు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రారంభమైంది. సదస్సు ప్రారంభానికి ముందు 'విప్లవ విద్యార్థుల అమరుల స్థూపం' వద్ద పలువురు నివాళ్లు అర్పించారు. అనంతరం సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య రోజుల్లో రైతులు, విద్యార్థులు ఐక్యంగా ఉండాలని అనుకున్నామని, ప్రస్తుత పరిస్థితుల్లో మరింత ఐక్యత అవసరమన్నారు. స్వాతంత్ర్యం, ఆ తర్వాత జరిగిన పరిణామాలు, పోరాటాలు, ఉద్యమాల అనుభవాలన్నీ క్రోడీకరించి వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సూచించారు. 'బేటీకి బచావో, బేటీకు పాడావో' అనే నినాదాలు చెబుతున్న కేంద్రం ప్రభుత్వం, గ్రామీణ పాఠశాలలను మూసివేస్తోందని, తద్వారా బాలికల విద్యాభ్యాసం మధ్యలోనే ఆగిపోతుందని ఆయన అన్నారు. జెఎన్‌యు విశ్వవిద్యాలయానికి వచ్చిన గ్రామీణ యువత, తమ గ్రామాల్లో జరుగుతున్న వివక్ష, దోపిడీని గుర్తించారని,అందుకే వారు ప్రశ్నిస్తారని వివరించారు. ఏ పీడనకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ పోరాటం చేశారో, అదే పీడన ప్రస్తుతం దేశంలో కొనసాగుతోందని ప్రొఫెసర్ జగ్మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. చరిత్ర అనేది గతానికి, భవిష్యత్‌కు మధ్య జరిగే సంభాషణ లాంటిదని తెలిపారు. ప్రస్తుతం పాలక వర్గాలే ప్రజలపై యుద్ధం చేసే పరిస్థితులు నెలకొన్నయన్నారు. ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే మాట్లాడుతూ.. గతంలో సిలబస్‌తో పాటు విశ్వవిద్యాలయాల్లో ఉన్న సమస్యలు, సమాజంలోని అంశాలపై విద్యార్థులు ప్రశ్నించేవారని, పోరాటం చేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం సిలబస్ గురించి కూడా ప్రస్తావించే పరిస్థితులే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగం వ్యాపారంగ మారడంతో విద్యార్థుల ఆలోచన విధానాలలో కూడా లాభాలు, ఉద్యోగాలు, అనే అంశం తప్ప, సమాజం కోసం ఆలోచించే పరిస్థితులు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. బి.ప్రదీప్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం బహుముఖ దాడికి పాల్పడుతున్న నేపథ్యంలో విశాల ప్రాతిపదికన వామపక్షాలు , అన్ని విద్యార్థి సంఘాలు ఉద్యమాలు నిర్మించాలని కోరారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన సాంబమూర్తి మాట్లాడుతూ విద్యార్థి పోరాటలు నియంతృత్వ ప్రభుత్వాలను కదిలించిందన్నారు. గోపీనాథ్,శివారెడ్డి ప్రసంగించారు.



## న్యూస్ పేపర్స్ ఆర్కైవ్స్‌ను కొనసాగించాలి



మీడియా అకాడమీ పాలక మండలి నిర్ణయం

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రభుత్వ సహకారంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ న్యూస్ పేపర్స్ ఆర్కైవ్స్‌ను కొనసాగించాలని తెలంగాణ మీడియా అకాడమీ పాలక మండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది. తెలంగాణ మీడియా అకాడమీ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కె.ధర్మయ్య, సమాచార, పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ యాదగిరి కంభంపాటి, దూరదర్శన్ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ పి.వి. సత్యనారాయణ, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్స్ హెడ్ ఎస్. రమేష్ సుంకసారి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకశ్వరరావు పాల్గొన్నారు. చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి బివి. కృష్ణాజీ రావు ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశానికి హాజరయ్యారు.



ప్రజాపక్షం రామన్నపేట విలేకరి మహమ్మద్ గౌస్ ఈనెల 15న గుండెపోటుతో మరణించారు.. వారి కుటుంబానికి ప్రజాపక్షం దినపత్రిక నుండి రూ.20 వేలను వారి కుమారుడు మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ రిజ్వాన్‌లకు నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షుడు పల్లా వెంకటరెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు అందజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రామన్నపేట మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, సహాయ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేఖా గుప్తా ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

పర్వేశ్ శర్మ, కపిల్ మిశ్రా, మజీందర్ సింగ్ సిర్సా, ఆశీశ్ సూద్, రవీందర్ ఇంద్రజ్ సింగ్, పంకజ్ సింగ్ లతో లెఫ్టినెంట్ గవర్నర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. సిర్సా మినహా మంత్రులందరూ హిందీలో ప్రమాణం చేశారు. సిర్సా మాత్రం పంజాబీలో ప్రమాణం చేశారు. కొత్త ముఖ్యమంత్రికి ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ నగర అభివృద్ధికి రేఖా గుప్తా పూర్తిస్థాయిలో పనిచేస్తారన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఆమె అట్టడుగు స్థాయి నుండి ఎదిగారని, క్యాంపస్ రాజకీయాల్లో, రాష్ట్ర సంస్థల్లో, మునిసిపల్ పరిపాలనలో చురుకుగా ఉన్నారని, ఇప్పుడు ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా ఉన్నారు' అని అన్నారు. ఇదిలా ఉండగా, సుదీర్ఘ చరిత్ర ఉన్న రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమానికి దాదాపు 50 వేల మంది హాజరయ్యారు. కాషాయ జెండా రెపరెపలు, 'జై శ్రీరామ్, మోదీ, మోదీ నినాదాలతో మైదానం హోరెత్తింది. బిజెపి, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గోవా సిఎం ప్రమోద్ సావంత్, హర్యానా సిఎం నాయబ్ సింగ్ సైనీ, మేఘాలయ సిఎం కాన్రాడ్ సంగ్మాలు హాజరయ్యారు. కేంద్రమంత్రులు అమిత్‌షా తో పాటు బిజెపి చీఫ్ జెపి నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, హరదీప్ సింగ్ పూరి కూడా పాల్గొన్నారు. ఇక రానున్న రోజుల్లో ప్రధాన ప్రతిపక్షమైన ఆప్‌తో బిజెపి సర్కార్ రాజకీయం పోరాటం చేయనుంది. బిజెపి వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంది. పమాణ స్వీకారానికి ముందు గుప్తా తన ప్రభుత్వం అర్హతగల మహిళలకు నెలకు రూ.2,500 సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని నెరవేరుస్తుందని చెప్పారు. 10 సంవత్సరాల పాలనలో ఆప్ చేసిన చర్యలకు జవాబుదారీగా ఉంటుందని అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి మొదటి విడతలో అర్హతగల మహిళల ఖాతాల్లో జమ చేయబడుతుందని గుప్తా తన నివాసం వెలుపల విలేకరులతో అన్నారు. ప్రతి పైసాకు ఆప్ ప్రజలకు లెక్క చెప్పాల్సిందేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలను నెరవేర్చడం రాజధానిలోని 48 మంది బిజెపి ఎమ్మెల్యేల బాధ్యత అని గుప్తా పేర్కొన్నారు. ఢిల్లీ కొత్త ప్రభుత్వం మొదటగా ఏర్పాటు చేయాల్సిన పనుల్లో యమునా నది ఒకటి అని బిజెపి నాయకులు అన్నారు.

## సుప్రీంకోర్టు స్టే

(మొదటి పేజీ తరువాయి)

సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ హైకోర్ట్ న్యాయమూర్తి ఎప్పటికీ లోక్‌పాల్, లోకాయుక్త చట్టం,2013 పరిధిలోకి రారు అని అన్నారు. జస్టిస్ సూర్యకాంత్, అభయ్ ఎస్ ఓకా కూడా ప్రాతినిధ్యం వహించిన ఈ ధర్మాసనం జడ్జి పేరును ఫిర్యాదుదారుడు వెల్లడించకుండా నిషేధాజ్ఞను జారీ చేసింది.అతను పూరించిన ఫిర్యాదును గోప్యంగా ఉంచాలని ఆదేశించింది.జనవరి 27న లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సుమోటో ప్రొసీడింగ్స్ కింద విచారణ చేపట్టింది. 'ఫిర్యాదుదారు, లోక్‌పాల్ రిజిస్ట్రార్ కేంద్ర ప్రభుత్వానికి నోటీస్ జారీచేయండి. రిజిస్ట్రార్ (జ్యుడీషియరీ) ఫిర్యాదుదారు ముసుగు తీసి అతడు ఎవరనేది గుర్తించి కోర్ట్ రిజిస్ట్రార్ ద్వారా అతడి నివాసానికి నోటీస్ జారీచేయాలి' అని ధర్మాసనం పేర్కొంది. ఈలోగా 'అభ్యంతరకరమైన ఆర్డర్'పై స్టే విధించబడుతుంది అని ధర్మాసనం తెలిపింది. ప్రత్యేక ధర్మాసనం సమావేశం అయిన వెంటనే జస్టిస్ గవాయ్ మెహతాను ఉద్దేశించి మాట్లాడుతూ 'కేంద్ర ప్రభుత్వానికి నోటీస్ జారీచేయాలని మేం ప్రతిపాదిస్తున్నాం' అని చెప్పారు. ఈ అంశంలో హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ ఈ విషయంలో బెంచ్ దీనిని పరిష్కరించే విషయంలో తాను సహాయపడాలి అనుకుంటున్నట్లు చెప్పారు. 'ఇది చాలా చాలా ఆందోళన కలిగించేది' అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఇది చాలా ప్రమాదపూరితంగా ఉంది. లోక్‌పాల్ ఆదేశంపై స్టే విధించాలని కోరారు. కపిల్ సిబల్ మాట్లాడుతూ చట్టం తేవాలన్నారు. 'భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) మార్గనిర్దేశాలను పరిగణనలోనికి తీసుకుని ఈ కేసు విచారణను మార్చి 18కు వాయిదా వేస్తున్నాం' అని ధర్మాసనం తెలియజేసింది. కోర్టుకు సహాయం చేయడానికి కపిల్‌సిబల్, మరో సీనియర్ న్యాయవాది ముందుకు వచ్చారు ఎందుకంటే ఈ అంశం న్యాయవ్యవస్థ స్వతంత్రతకు సంబంధించినది కాబట్టే నని ధర్మాసనం ప్రస్తావించింది.

## ఉత్తమ పార్లమెంటేరియన్




(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సభ్యత్వం ఇవ్వడంలో ఎన్ని పరీక్షలు పెట్టినా వాటిని అధిగమించి పార్టీలో నిలదొక్కుకుని ఉన్నారని సాంబశివరావు చెప్పారు. ఇంద్రజిత్ గుప్తాకు కుటుంబ పరంగా ఎన్ని ఒత్తిడులు వచ్చినా కమ్యూనిస్టు పార్టీని అధ్యయం చేసి కమ్యూనిస్టు పార్టీలో నిలబడ్డారని, పార్టీలో హోల్ టైమర్‌గా చిత్తశుద్ధితో పనిచేశారని సాంబశివరావు వివరించారు. ఇంద్రజిత్ గుప్తా పార్లమెంట్‌లో మాట్లాడుతుంటే ఆయన ప్రసంగాన్ని ప్రధానమంత్రితో సహా అందరూ జాగ్రత్తగా వినేవారిని, ఆయన సలహాలు, సూచనలు పాటించేవారని, ఆయన ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు కూడా అందుకున్నారని తెలిపారు. సిఆర్ ఫౌండేషన్‌లో చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు, ఉత్తమ పార్లమెంటేరియన్, స్వాతంత్ర సమర యోధులు ఇంద్రజిత్ గుప్త 24వ వర్ధంతి కార్యక్రమం సి ఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమ హాల్లో జరిగింది. ఎఐటియుసి మాజీ కార్యదర్శి బి వి విజయలక్ష్మి ఇంద్ర జిత్ గుప్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇంద్రజిత్ గుప్త ఉత్తమ పార్లమెంటీరియన్, భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శిగా, భారతదేశ కార్మిక వర్గంకొరకు, పీడితజన పక్షపాతిగా పార్లమెంట్ మరియు దేశవ్యాప్తంగా చివరి శ్వాస వరకు కృషి చేసిన త్యాగధనుడు, ధన్య జీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ వి చెన్నకేశవ రావు, సి ఆర్ పాలి క్లినిక్ డైరెక్టర్ డా.కునంనేని రజనీ, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జ్యోసబట్ల కల్పన, కనపర్తి జ్యోస్న, వృద్ధాశ్రమ కమిటీ మెంబర్స్ ఎన్ రాజేంద్ర రావు, టి.తానియా, డాక్టర్ గోపీచంద్, ఆశ్రమ వాసులు మేనేజర్ శ్రీనివాస్ మరియు మహిళా సంక్షేమ కేంద్ర విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com